టిసిపార్డ్

**TSIPARD**




సంపుటి : 8 సంచిక : 6

జూలై 2016



ఎడిటర్

**పౌసమి బసు,** ఐ.ఏ.ఎస్.

సిఇఓ, టిసిపార్డ్

ఎడిటోరియల్ బోర్డు

**కె.యాదయ్య**

**బి. శేషాద్రి**

**కె. మాధురి**

**డా॥ జి. ఆంజనేయులు**

**పి. వెంకటరామిరెడ్డి**

**బి. నరేంద్రనాథ్ రావు**

**ఎ.నాగేశ్వరరావు**

**డా॥కె.అసయ్య**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్

**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్,**
**టిసిపార్డ్. మరియు**
**నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్



ప్రచురణ

**టిసిపార్డ్**

రాజేంద్రనగర్

హైదరాబాద్ - 500 030

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040 - 24018656

ఫ్యాక్స్ : 040 - 24017005

E-mail:editorsthanikapalana@gmail.com

Website: www.tsipard.gov.in



ఈ సంచికలో రచయితలు
వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా
ప్రభుత్వానికిగాని, టిసిపార్డ్‌కిగాని
చెందినవిగా భావించనక్కరలేదు


# విషయ సూచిక


సంపాదకీయం ........ 4

పల్లె పల్లెకు పచ్చల హారం - తెలంగాణకు హరితహారం ........ 5

టిసిపార్డు నూతన ముఖ్యకార్యనిర్వహణ అధికారిగా పౌసమిబసు ........ 8

మొక్కలు నాటుదాం - పచ్చదనాన్ని పెంచుదాం - హరిత తెలంగాణ సాధిద్దాం ........ 9

ఉపాధి హామీ పథకం వివిధ ప్రభుత్వ శాఖలు మరియు సంస్థలతో సమన్వయం ........ 13

ఆదర్శ గ్రామాలు ........ 16

విపత్తుల నిర్వహణ ........ 17

ఉపాధి హామీ ద్వారా మొక్కల పెంపకం ........ 22

పోరాటయోధులు రావి ........ 23

సంఖ్య కాదు బ్రతుకు ........ 25

వృక్షమిత్ర అవార్డులు ........ 27

కృష్ణాపుష్కరాలకు అద్వితీయ ఏర్పాట్లు ........ 28

భోనాల సంబురాలు ........ 30

కరీంనగర్ కంఠానానికి పచ్చల హరితహారం ........ 32

తయారి పదార్థాల వాడుకను అదుపు చేద్దాం ........ 35

మోడల్ స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రణబ్ ........ 37

గ్రామీణ వైద్యం స్థితిగతులు ........ 38

హరితహారం ప్రాముఖ్యత - యువత బాధ్యత ........ 40

తెలంగాణకు హరితహారంలో స్థానిక సంస్థల పాత్ర ........ 42

షెడ్యూల్డ్ తెగలు సంస్కృతి - సాంప్రదాయాలు ........ 43

స్కోచ్ అవార్డుల తుది జాబితాలో స్వచ్ఛ తెలంగాణ ........ 46

తెలంగాణ రాష్ట్రంలో వర్షాధార పండ్ల తోటల పెంపకం ........ 47

పలురంగాల్లో ముందుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రం ........ 51

వయో వృద్ధులకు భరోసా సామాజిక, ప్రభుత్వ బాధ్యత కావాలి ........ 54

తెలంగాణ గర్వించే ఫోటోగ్రాఫర్ బొమ్మల వెంకన్న ........ 59

ఆత్మవిశ్వాసంతో పాటుపడితే గెలుపుతథ్యం ........ 61

చట్టాలు పటిష్ట అమలుతోనే ఆదివాసీల అభివృద్ధి ........ 62

పర్యావరణ మార్పులతో ముంచుకొస్తున్న ముప్పు ........ 64

# తెలంగాణాకు హరితహారం

భూతాపం పెరుగుతూపోయి మానవాళి భవిష్యత్తుకు ముప్పు పెరగడానికి ముఖ్యకారణాలు వాతావరణ కాలుష్యం పెరగటంతో పాటు విచక్షణా రహితంగా అడవుల విధ్వంసమేనని ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రజ్ఞులు ముఖ్యంగా గత ఒకరెండు దశాబ్దాలుగా హెచ్చరిస్తూ వస్తున్నారు. ప్రాణాధారమైన ఆక్సిజన్ వాయువును వెదజల్లే చెట్ల సంఖ్య తగ్గిపోయి దానితో పాటు భూతాపం పెరగటంతో మానవుని ఆరోగ్యం మీద వ్యవసాయ భూసారం మీద వ్యతిరేక ప్రభావాలు కనపడుతున్నాయి. వన్య ప్రాణులపై కూడా దుష్ప్రభావం పడుతోంది.

తెలంగాణా ప్రభుత్వము దీన్ని ఒక అతిముఖ్యమైన అంశముగా మొదటి నుంచి పరగణిస్తూ వస్తోంది. మన రాష్ట్రంలో అడవులు, వృక్ష సముదాయాల విస్తీర్ణశాతాన్ని 25% నుండి 33% పెంచే కృత నిశ్చయంతో తెలంగాణా హరితహారమనే గొప్ప పథాకాన్ని 2015లో ప్రవేశ పెట్టడం జరిగింది.

ఇప్పుడు జూలై 11, 2016 తేదీన ఈ పథకం రెండవ దఫాను మన గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ప్రారంభించినారు. ఒకప్పుడు ఉండిన దట్టమైన అడవులు ఇపుడు కనబడటం లేదని బాధ వ్యక్తం చేసినారు. ఈ రెండవ దఫా క్రింద 27 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటటంతో పాటు ఒక్కో నియోజక వర్గంలో 40 లక్షల మొక్కలు, ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలను నాటడం ధ్యేయంగా పెట్టుకోవడం జరిగింది.

అంతేకాకుండా ఈ అరణ్యేతర ప్రాంతాలలో ప్రధాన రహదార్లు మరియు గ్రామీణ రోడ్లకు ఇరువైపుల చెట్లు నాటటం, సంస్థాగత చెట్ల పెంపకం, నదులు, చెరువులగట్ల మీద చెట్లు నాటటం, కాలనీలలో చెట్ల పెంపకం, మోడుపోయిన గుట్టలు, భూములలో చెట్ల పెంపకం, నాటిన మొక్కల పరిరక్షణ లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది.

ఇదంతా సజావుగా జరగాలంటే వివిధశాఖలలో, వివిధ సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులు ఈ విషయాన్ని కేవలం తమ అధికార బాధ్యతగా కాకుండా సామూహిక క్షేమంతో ముడిపడిన ఒక పవిత్ర కర్తవ్యంగా చూడాలి.

అట్లాగే ఇది కేవలం ప్రభుత్వము, ఉద్యోగుల బాధ్యత అని భావించకుండా అధికారేతరులు అంటే ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల సభ్యులు, ప్రజలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు కూడా తమ శాయశక్తులా ఒక సిసలైన తెలంగాణా హరితహారం నెలకొనడానికి పాటుపడతారని ఆశిద్దాం.

(పొసమి బసు)





# పల్లె పల్లెకు పచ్చల హారం - తెలంగాణకు హరిత హారం

"పర్యావరణ పరిరక్షణ" నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్య. మనిషి మనుగడకు ప్రాణప్రదమైన గాలి, నేల, నీరు మరియు నింగిని కలుషితం చేస్తున్న విష పదార్థాలు, వ్యర్థ పదార్థాలు మన సామాజిక ఆర్థిక ప్రగతిలో నుంచి పుట్టుకు వచ్చి పర్యావరణానికి పెనుముప్పు తెచ్చి పెడుతున్నాయి. అందుకే మానవ జీవితం ఆరోగ్యవంతంగా, ఆనందమయంగా కొనసాగాలంటే సహజ ప్రకృతిని పర్యావరణాన్ని కాలుష్యాల నుండి కాపాడుకోవాలి. అందుకు వృక్షాలే ప్రత్యక్ష దైవాలు.



చెడుగాలిని హరించి, ప్రాణవాయువును పంచే "చెట్టు" పర్యావరణ పరిరక్షణలో అనేక విధాలుగా తోడ్పడుతుంది. 'చెట్టు' అంటే మనకు జీవితం. మానవాళి మనుగడకు అత్యంత ఆవశ్యకమైన ప్రాణవాయువును అందించేవి ఈ చెట్లే. చెట్లు లేకుండా మనిషి జీవితాన్ని ఊహించలేము. మన నిత్య జీవితంలో ఇంత ప్రాముఖ్యాన్ని సంతరించుకున్న చెట్లను ఇష్టం వచ్చినట్లు నరుకుతున్నాం. ఎంత ఆలోచనా రహితంగా, ఈ పని చేస్తున్నామో మనమంతా ఒక్కసారి గమనించుకోవాలి. చెట్లునరికి పరోక్ష్యంగా వాతావరణ కాలుష్యానికి మనం ఎలా కారకులవుతున్నామో అర్థం చేసుకోవాలి. కాలుష్యాలన్నిటిని ప్రత్యక్ష్యంగానో, పరోక్షంగానో హరించే శక్తి ఒక్క చెట్టుకు మాత్రమే ఉంది.

ఒకప్పుడు గ్రామాలు పచ్చని వృక్ష్యాలతో నిండి ఉండేవి. అనాదిగా అనేక రకాల పక్షి జాతులు ఆ వృక్ష్యాలపైన ఆవాసం ఉండేవి. గ్రామాలలో జీవ వైవిధ్యం అనేది విరివిగా కనిపించేది. ప్రస్తుతం ఊరి మధ్యలో ఉన్న చెట్లను నరికి .పచ్చటి గ్రామాలను కాంక్రీటు జంగిల్‌గా మారుస్తున్నారు.

భూతాపం నేడు మానవాళి మనుగడనే ప్రశ్నార్ధకం చేస్తోంది. 1950 సం॥ ముందువరకు వాతావరణంలో ఈ విషపు వాయువు కేవలం తొమ్మిది శాతం మేర పెరిగితే తరవాతి కాలంలో క్రమంగా అది 40 శాతానికి పైగా పెరుగుతూ వచ్చిందని శాస్త్రజ్ఞుల పరిశోధనలు తెలియజేస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ప్రతి నాలుగు మరణాల్లో



ఒకదానికి కారణం పర్యావరణ కాలుష్యం వల్ల ఏర్పడిన ఆరోగ్య సమస్యలే. ఏటా కాలుష్యం కారణంగా ప్రపంచ దేశాల్లో 55 లక్షల మంది మరణిస్తున్నారు. భూ తాపానికి ప్రధానకారణమైన బొగ్గుపులుసు

వాయువులను కట్టడి చేయడానికి ప్రకృతి మనకు ప్రసాదించిన వరమే చెట్లు. నిరంతరం కిరణజన్య సంయోగ ప్రక్రియ ద్వారా చెట్టు వాతావరణంలోని కార్బన ఉద్గారాలను పీల్చుకొని, ప్రాణవాయువును నిరంతరం విడుదల చేస్తుంది. ప్రతి చెట్టు ఏడాదికి మూడు వేల కిలోల ప్రాణవాయువును అందిస్తుంది. సుమారుగా 400 లీటర్ల నీటిని రోజూ ఆవిరి రూపంలో వాతావరణంలోకి విడుదల చేస్తుంది. చల్లని నీడనిస్తుంది. పళ్ళు, ఫలాలనందిస్తుంది. చల్లగాలితో మేఘాల్ని ఆకర్షించి సకాలంలో వర్షాలు పడటానికి దోహదపడుతుంది.

వానలకు నేలసారం కొట్టుకుపోకుండా చెట్లు కాపాడతాయి. ఒక్కో చెట్టు సం॥లో పాతిక కిలోల సారవంతమైన నేలను గాలివానలకు కొట్టుకుపోకుండా కాపాడుతుంది. చెట్లు సరిగా లేకపోతే భూసారం వర్షాలకు కొట్టుకుపోయి పంట దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. ఆహారోత్పత్తి మీదా దాని దుష్ప్రభావం పడుతుంది.

భూసారం సరిగ్గా లేకపోవడం వల్ల అవసరానికి మించి రసాయనిక ఎరువు వాడాల్సి ఉంటుంది. ఆ రసాయనాల వల్ల భూ పర్యావరణానికి తీవ్రస్థాయిలో ముప్పు ఏర్పడుతుంది. దానివల్ల భూగర్భ జలాలు కలుషితమవుతాయి. ఇలాంటి ముప్పులను ఎదుర్కోవడానికి చెట్ల పెంపకం తప్పనిసరి. బహుళ ప్రయోజకత్వంతో మనిషికి ఊపిరినూదే చెట్టు ఊపిరినే తీయాలనుకోవడం అమానుషం. చెట్టును మనం కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది! భూ పర్యావరణ సమతుల్యానికి భూ విస్తీర్ణంలో పచ్చదనం 33.33శాతం ఉండాలి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అది 30 శాతంగా ఉంది. భారత్‌లో ఉండాల్సిన దానికన్నా ఇంచుమించు 10 శాతం తక్కువగా ఉంది.

భూ మండలాన్ని చల్లబరిచి, సకల చరాచర జీవరాశిని కలకాలం సంతోషంగా బతికేలా చేస్తున్న మొక్కలు మనిషి స్వార్థానికి బలవుతున్నాయి. ఫలితంగా ప్రకృతి గతి తప్పింది. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాలంటే మొక్కలు నాటడం అతిముఖ్యమైన పరిష్కారం.

- **ఎడారులుగా మారిపోతున్న పల్లెలను సస్యశ్యామలం చేయడానికి**
- **24%గా ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతం పైగా పెంచడానికి**
- **కష్టపడి సాధించుకున్న తెలంగాణను కరువు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి**
- **తెలంగాణ రాష్ట్రం పచ్చగా చెట్లతో చల్లగా, కాలుష్య రహితంగా ఉండాలనీ**
- **తెలంగాణకు హరితహారం అనే హరితాస్త్రం సంధించింది.**

ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి, వనాలతోనే వానలు వస్తాయని తెలంగాణ ప్రభుత్వం సత్సంకల్పంతో ప్రవేశపెట్టిన కార్యక్రమం "తెలంగాణకు హరితహారం". తెలంగాణ నేలకు పచ్చల హారం తొడిగి సతత హరిత తెలంగాణగా రాష్ట్రాన్ని మార్చేందుకు పకడ్బందీ ప్రణాళిక తయారయ్యింది. ఉద్యమం ద్వారా తెలంగాణను ఎలాగైతే సాధించుకున్నామో మొక్కలు నాటే కార్యక్రమం కూడా ఉద్యమంలానే సాగుతోంది.



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో భాగంగా రానున్న కాలంలో 230 కోట్ల మొక్కలు నాటాలనే ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఈ ఏడు 46 కోట్ల మొక్కలు నాటనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని 4,213 నర్సరీలలో దాదాపు 199 రకాలకు చెందిన 46 కోట్ల మొక్కలను సిద్ధం చేయడం జరిగింది. ఇందులో ఈ వర్షాకాలం 41.85 కోట్ల మొక్కలను నాటాలని నిర్ణయించారు. రాష్ట్రంలో మొక్కలు నాటి తెలంగాణను పచ్చగా మార్చడానికి ముఖ్యమంత్రి శ్రీ కే. చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని ప్రభుత్వం కొలువు దీరిన తొలి ఏడాదే లక్ష్యంగా నిర్దేశించుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా అడవులలో 130 కోట్ల మొక్కలు, అడవుల వెలుపల అన్ని ప్రాంతాలలో 100 కోట్లు, హైదరాబాద్ హెచ్ఎండీఏ పరిధిలో 10 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించారు. హైవేకు ఆకుపచ్చ తోరణంలాగా, రహదారుల ఇరువైపులా లక్షల మంది ప్రజల భాగస్వామ్యంతో చరిత్రలో నిలిచిపోయేలా మొక్కలు నాటుతున్నారు. తెలంగాణలో ఉన్న 15 జాతీయ రహదారుల వెంబడి ఇరువైపులా రంగు రంగుల పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటుతున్నారు.

హరితహారం క్రింద నాటనున్న మొక్కల్లో అనాస, గురువింద, ఆస్ట్రేలియా తుమ్మ, సపోటా, మారేడు, పెద్దమాను, వేప, నిమ్మ, గచ్చకాయ, జుట్టిరేగి, తునికి, మర్రి, రావి, సుబాబుల్, ఇప్ప, సంపంగి, తులసి, పారిజాతం, ఉసిరి, కానుగ, జామ, జమ్మిచెట్టు, మామిడి, తాటి, ఈత, దానిమ్మ, గులాబి, నిద్రగన్నేరు, శ్రీగంధం, నల్లజీడి, నందివర్ధనం, చింత, టేకు, ఎర్రమద్ది, తెల్లమద్ది, అశ్వగంధ, నల్లరేణి, సిల్వర్ ఓక్, ఎర్రచందనం, గోరింటాకు తదితర మొక్కలు ఉన్నాయి. ప్రజలు వారి ఆసక్తికి తగ్గట్టుగా వారి వారి జన్మ నక్షత్రం, రాశులకు అనుగుణంగా వారు కోరిన పూలు, పండ్లు, ఔషద మొక్కలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

**పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలో** పండుగ వాతావరణంలా, వనమహోత్సవాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, స్వయం సహాయక సంఘాలు, ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ఉద్యోగులు, యువజన సంఘాలు,

మహిళా సంఘాలు అందరూ భాగస్వాములయి తెలంగాణ రాష్ట్రంలోని 8 వేల పైచిలుకు గ్రామ పంచాయితీలలో ఒక్కరోజే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించి రికార్డు స్థాయిలో కోటి 19 లక్షల మొక్కలను నాటడం జరిగింది. నాటిన మొక్కలు సంరక్షించడానికి తగిన చర్యలు సైతం తీసుకోవడం జరిగింది.

ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజలు హరితహారంలో భాగస్వాములయి అద్వితీయమయిన ఉత్సాహంతో మొక్కలు నాటడం జరుగుతుంది.

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం**

పేదల జీవనోపాదులను స్థిరీకరించడానికి ఆదాయ వనరులను పెంపొందించడానికి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించింది. ఇందులో భాగంగా పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించే కార్యక్రమాన్ని రూపొందించడమైనది. స్వల్ప ఆదాయ వనరులు కల్గిన పేద రైతులు ముఖ్యంగా ఎస్.సి/ఎస్.టి, సన్న/చిన్నకారు రైతుల భూముల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడమే పథక ముఖ్య ఉద్దేశ్యము. నిరుపేద రైతు కుటుంబాలను ఆదుకోవడానికి "పేదల భూములలో పండ్ల తోటల పెంపకము రైతుల భాగస్వామ్యంతో చేపట్టడం జరుగుతుంది. నీటి ఎద్దడి ఉన్న కరువు పీడిత ప్రాంతాలలో ఈ పథకం ద్వారా పండ్లతోటలు పెంచి శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సుస్థిరత కల్పించి పర్యావరణ పరిరక్షణ సాధించుటకు నిర్దేశించడమైనది.

- దారిద్ర రేఖకు దిగువ ఉన్న చిన్న సన్నకారు రైతులకు ఆదాయ మార్గాలు సమకూర్చడం ద్వారా ఉత్పాదక ఆస్తులను పెంపొందించడం.
- జీవనోపాదులకు భద్రత కల్పించడం.
- పర్యావరణ పరిరక్షణ గావించడం
- భూ అభివృద్ధి, భూసార రక్షణ

ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు.

ఉపాధికి ఊతం హరిత హారం. ఉపాధి హామీ కూలీలకు హరితహారం చక్కని ఆదాయ మార్గం. గ్రామీణ ప్రాంతంలో, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ లబ్దిదారులకు శాశ్వత ప్రాతిపదికపై కలప, నీడనిచ్చే చెట్లు మరియు పండ్లతోటల ద్వారా పర్యావరణ పరిరక్షణకై ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుంది. దారిద్ర్యరేఖకు దిగువనున్న చిన్న, సన్నకారు రైతులకు ఆదాయ మార్గాలు సమకూర్చడం ద్వారా ఉత్పాదక ఆస్తులను పెంపొందించడం, జీవనోపాధులకు భద్రత కల్పించడం. నిర్దేశించిన రైతులకి అనగా ఎ.స్సి, ఎస్.టి మరియు సన్న/చిన్న కారు రైతులకు రెండు హెక్టార్లు లేదా 5 ఎకరాలు మించకుండా పండ్లతోటలు పెంచుకునే అవకాశం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం కల్పించింది.

పండ్ల తోటల లబ్దిదారులకు మొదటి సంవత్సరం మొక్కల నిర్వహణ కింద మట్టి నమూనా పరీక్షకు, గుంతల తవ్వకానికి, మొక్కలు ఖరీదు చేయడానికి, మొక్కల రవాణాకు, మొక్కలు నాటి ఊత కర్ర కట్టడానికి, సేంద్రీయ ఎరువులు మరియు సస్యరక్షణ మందులు కొనడానికి, పండ్ల తోటలలో అంతర కందకాలు తీయడానికి అయ్యే ఖర్చు ఉపాధిహామీ ద్వారా చెల్లించడము జరుగుతుంది.

రెండవ సంవత్సరం మరియు మూడవ సంవత్సరం మొక్కల నిర్వహణ కొరకు, సేంద్రీయ ఎరువులు మరియు సస్యరక్షణ మందుల ఖరీదు, మొక్కల నిర్వహణ ఖర్చులు ఇవ్వడం జరుగుతుంది.

ప్రభుత్వ ఉద్యానవన శాఖ నాణ్యమైన ప్రైవేట్ నర్సరీలను ఎంపిక చేసి నర్సరీల వారీగా అందుబాటులో ఉన్న మొక్కల వివరాలను, నర్సరీ వివరాలను రైతులకు తెలియజేస్తుంది.

- ఉపాధిహామీ లబ్దిదారులు నాటిన తరువాత మొక్కలకు వారం పది రోజుల వరకు రోజు మార్చి రోజు నీరు ఇవ్వాలి.
- పాదుల్లో కలుపు మొక్కలు రాకుండా తరచుగా కలుపు తీయాలి.
- వేసవిలో మొక్కల పాదుల్లో తేమ నిలువ ఉంచటానికి చెరువు మట్టి / వరిపొట్టు / ఎండుగడ్డి / పచ్చి ఆకులు / పల్లీల పొట్టుతో మల్చింగ్ చేయాలి.
- వేరు మూలంపై వచ్చే చిగుర్లను ఎప్పటికప్పుడు త్రుంచి వేయాలి.
- ఉపాధి హామీలో లబ్దిదారులు 1000 మొక్కలు నాటి సంరక్షిస్తే ప్రతినెల రూ. 3000/- వేలకు మించకుండా ఆదాయం పొందే అవకాశం ఉంది.

తెలంగాణ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రపంచమంతా ఆశ్చర్యపోయేలా చేయడం ఆనవాయితీ. ఇప్పుడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని సైతం రికార్డు నెలకొల్పే దిశగా ఓ మహాయజ్ఞంలా చేయడానికి పూనుకుంది. దీనికిగాను జిహెచ్ఎంసి పరిధిలో జూలై 11వ తేదీన ఒక్కరోజే 25 లక్షల మొక్కలు నాటి రికార్డు సృష్టించడం జరిగింది.

వనాలను రక్షించుకోకపోతే రాబోయే రోజుల్లో పర్యావరణానికి పెనుముప్పు తప్పదని హెచ్చరిస్తూ విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యువజన మహిళా సంఘాలు, ప్రకృతి ప్రేమికులు, సచివుల నుండి సామాన్యుల వరకు అందరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలనే పట్టుదలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మమేకం చేసింది.

చెట్టును నరకడం తేలికైన పని. కానీ అలాంటి చెట్టును మళ్ళీ పెంచడం సులువైన పనికాదు. అందుకు మనిషి జీవితకాలం కూడా సరిపోదు.

మొక్కలు నాటడానికి పెద్దపెద్ద త్యాగాలు అవసరం లేదు. వీధులకెక్కి పోరాడాల్సిన పని లేదు. చిన్న సంకల్పం చాలు అదే విత్తయి, మొలకై, మొక్కై, చెట్టై, మహావృక్షం అవుతుంది. జగమంతా సుభిక్షం అవుతుంది. ఇది పుడమి తల్లి పులకరించే ఘట్టం.

తెలంగాణ ప్రభుత్వం మొక్కలు నాటాలనే సంస్కృతిని ప్రజల హృదయాలలో బలంగా నాటింది. ఊరూ వాడా కదిలింది. పిల్లలు, పెద్దలు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడానికి సమాయత్తమయ్యారు.

పచ్చదనంతోనే ప్రగతి విరాజిల్లుతుంది. పచ్చదనం లోపిస్తే పుడమి విలవిలలాడుతుంది. ప్రతి వ్యక్తి తోటమాలియై పుడమిని బృందావనంలా తీర్చిదిద్దాలి.

**"హరిత జాతరలో అందరం పాల్గొందాం**
**బాధ్యతతో మొక్కలను బ్రతికించుకుందాం**
**పుడమితల్లి పులకరించేలా హరితమయం చేద్దాం".**

**కె. యాదయ్యగౌడ్**
**సంయుక్త సంచాలకులు (పరిపాలన), టిసిపార్డ్**

# టిసిపార్డు నూతన ముఖ్యకార్యనిర్వహణ అధికారిగా పౌసమి బసు బాధ్యతలు స్వీకరణ



శ్రీమతి పౌసమి బసు, ఐ.ఎ.ఎస్ టి.సి.పార్డు ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పదవీ బాధ్యతలను 2-7-2016న స్వీకరించారు. శ్రీమతి పౌసమిబసు ఐఎఎస్ 2007 బ్యాచ్‌కు చెందినవారు. గత ఐఎఎస్ అధికారిణి శ్రీమతి అనితా రామచంద్రన్ ఐఎఎస్ నుండి పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. శ్రీమతి పౌసమిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంకు చెందినవారు. పాఠశాల, కాలేజీ చదువులు బెంగాల్ రాష్ట్రంలో పూర్తి చేశారు. ఎం.ఏ జాగ్రఫీ జెఎన్‌యూ, డిల్లీలో చేశారు. అదే సబ్జెక్టులో ఎం.ఫిల్, చేశారు. అనంతరం యుపిఎస్‌సి సివిల్ సర్వీసుకు ఎంపికై 31వ ర్యాంకు సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేడర్‌ను ఎంచుకొన్నారు.

# గ్రామాభివృద్ధి - జనాభాపెరుగుదల

నేడు ఎదుర్కొంటున్న ప్రముఖ సమస్య జనాభావృద్ధి. దేశంలో ప్రతి నిముషానికి ఇద్దరు మన జనాభాకు కలుపబడుతున్నారు. ఇదే కొనసాగితే దేశం మరిన్ని సమస్యలు ఆహారం, ఆర్యోగం, విద్యా, వసతి, లాంటివి ఎదుర్కోనవలసినవస్తుంది కనుక పెరిగే జనాభాను నియంత్రించుకొనవలసిన అవసరం ఉంది. జనాభా పెరిగిన రీతిలోనే వనరులు కూడా పెరగవలసి ఉంది. జనాభా పెరిగి నంత నిష్పత్తిలో వనరుల అవకాశాలు కలుగవలెనంటే కొంతకాలం పడుతుంది. ఉన్న వారికే తగిన వసతులులేవు కనుక అదనంగా చేరేవారి కోసం వనరులు కల్పించేవరకు జనాబాను నియత్రించుకొనవలసిన అవసరం ఎంతో వుంది. జనాభావృద్ధితో పాటు వనరులు కూడా పెంచుకోన్నప్పుడు మన అభివృద్ధి కనిపించుతుంది.

నేడు సంస్కరణల యుగం కనుక మనిషి జీవితం మార్కెట్‌కు లింకు పెట్టి ఉంది. మార్కెటునుట్టా చాలి వెంట పడుతూ వినియోగదారి వస్తువులను విక్రయిస్తుంది కనుక అదే పద్ధతిలో జనాభాను నియంత్రించి భూమిపై వత్తిడి తగ్గించవచ్చును వసతుల దొరుకు స్థితి పెరుగును ఈయూనివర్స్‌లో స్థితి మన దేశంకు అనునయింపు చేసుకోవాలి జనాభాను అదుపులో ఉంచాలి ముఖ్యంగా మన గ్రామాలలో అదనపు జనభాకు కావలసిన సంచల కూడ సమకూర్చుకొనుట ద్వార జనాభాకు తగిన వసతులు ఏర్పాటు చేసుకొనవచ్చును గ్రామ ప్రజలలో ఒక నమ్మకం అదనంగా ఒకర్ని కలిగి ఉండుటవలన ఆ కుటుంబానికి ఒకరు అదాయంను తెచ్చువారు జమ అవుతారని అనుకొంటారు ఆ మైండ్‌సెట్‌ను మార్చి ఉన్న పిల్లలకు తగిన వసతి సౌకర్యాలు మంచి చదువు, వైద్యం కలిగించుట ద్వార కుటుంబం సంతోషంగా ఉంటుంది కనుక గ్రామాలలో జనాభాను అదుపు చేయుటవలన మంచి ఫలితాలను పొందెందుకు అవకాశం ఉంటుంది.

ఇప్పటికే భారతదేశంలో పేదల సంఖ్య 38.9% ఉన్నట్లు జాతీయ గణాంక శాఖ తెలుపుతుంది ఆ పేదరికంలో 29%కు తగ్గించాలని పలు ప్రణాళికలను అమలు చేయుచున్నది అందుకు అనుగుణంగా మనం మన జనాభా పెరుగుదలను అదుపు చేసుకొనవలసిన అవసరం ఉంది. గ్రామాలలో అభివృద్ధి కనిపించేది ఆ గ్రామం నందు గల ప్రజలు యొక్క తలసరి ఆదాయం పెరిగి గృహవసరాలను తీర్చుకొనగలిగి స్వయం సమృద్ధిని సాధించే దిశగా నడిపించునట్లు పని చేయాలి అప్పుడు మన దేశ అవసరాల తీరి ముందుకు సాగినట్లు లెక్కించవచ్చు.

అంతేగాక దేశంలోను, రాష్ట్రంలోను అమలు జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రజలకు అందులాగున చూడాలి అందుకు ప్రభుత్వయంత్రాంగం కృషి చేయవలసి ఉంది. ముఖ్యంగా పని హక్కు అమలుకు ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.ను మారు మూల గ్రామాలకు చేర్చి వారిలో నున్న ఆహార అబద్రతను తొలగించి వారికి చేయూతను అందించవలసి ఉంది.

అదే విధంగా గ్రామీణ ప్రజలకు ఆహార ధాన్యాలు అందులాగున ప్రజా పంపిణి వ్యవస్థ ఉండాలి. తద్వార పెరిగిన జనాభాకు తగిన వసతులు కల్పించినవారమవుతాము ఆ దిశలో మన మందరం పనిచేసి నిరక్షరాస్యులలో అపోహాలను తొలిగించి వారికి అవగాహన కల్పించి జనాభా పెరుగుదలను నియంత్రించెందుకు కృషి జరపాలి. ప్రజల్లోనున్న అపోహలను తొలగించి జనాభా తగ్గించెందుకు అందరు దోహద పడాలి. ముఖ్యంగా ప్రజల్లో అవగాహాన స్థాయిని పెంచి సర్వంతో ముఖాభివృద్ధికి చేయూతనివ్వాలి.

డా.కె.ఆసయ్య, సెంటర్ హెడ్, టిసిపార్డ్

# మొక్కలు నాటుదాం - పచ్చదనాన్ని పెంచుదాం
# హరిత తెలంగాణ సాదిద్దాం

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా పాలమూరు జిల్లాలో పల్లెపల్లెన పచ్చని పండుగ జరుగుతున్నది. హరితహారంలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతున్నది. మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డి గార్లు జోరు పెంచారు. హరితోత్సవం పంచారు. నియోజకవర్గాల్లోను ఎమ్మెల్యేలు, జెడ్పిఛైర్మన్ చొరవ, జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృషితో హరితహారం కార్యక్రమం ఊరూర ఉద్యమంలా సాగుతున్నది.





తేది: 12.7.2016రోజు మంగళవారం నాడు మంత్రులు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పాన్‌గల్, ధన్వాడ, దామరగిద్ద మండలాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు నవాబుపేట మండలంలో మంత్రి లక్ష్మారెడ్డి గారు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ హరితహారం ఓ.ఎస్.డి. ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ శ్రీదేవి హన్వాడ, నవాబ్‌పేట్ మండలాల్లో జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో డిఐజి అకుద్ సబర్వాల్ మొక్కలు నాటారు. ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, గువ్వల బాల్‌రాజ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రాంమోహన్‌రెడ్డి, చిన్నారెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, ఆయా నియోజకవర్గాలలో హరితహారంలో హుషారుగా పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు

ఎక్కడ చూసిన పచ్చని చెట్లతో భూ తల్లికి మణిహారంలా కనిపించేలా మొక్కలను పెంచాలన్నారు. 2 వారాల పాటు ఉద్యోగులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి హరితోత్సాహంతో పాల్గొనాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటామన్నారు. ఈ సందర్భంగా

హరిత ఉద్యమం కావాలి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సమస్త జీవకోటికి ప్రాణాధారం చెట్లేనని గుర్తించిన ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారని దీనిని పండుగలా నిర్వహించి అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు గారు పిలుపునిచ్చారు.

తేది: 12.07.2016 మంగళవారం రోజు పాన్‌గల్ మండలం కేంద్రంలోని జూనియర్ కళాశాల, పోలీస్‌స్టేషన్, కస్తూర్బా పాఠశాల మహిళా సమాఖ్య కార్యాలయాల వద్ద హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్టే భావితరాలకు పచ్చదనం కొరకు హరితహారం చేపట్టి విజయవంతం చేయాలని అన్నారు.

రాష్ట్రంలోనే 46 కోట్ల మొక్కలను నాటడమే కాకుండా, రానున్న 3 సం॥లో 230 కోట్ల మొక్కలను నాటడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.








కార్యక్రమంలో యం.పి.పి. వెంకటేశ్‌నాయుడు, జెడ్పిటిసి మెంబర్ రవికుమార్, సింగిల్ విండో ఛైర్మన్ బుజ్జాల బాల్‌రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి కృష్ణయ్య, ఎంపిడిఓ ఆంజనేయులు, తహశీల్దార్ ప్రభాకర్‌రావు, సి.ఐ.షాకిర్ హుస్సేన్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, సర్పంచ్ సురేఖ, ఎంపిటిసి సంఘం తాలుకా కన్వీనర్ కిరణ్‌గౌడ్, నాయకులు చంద్రూనాయక్, పుల్లారావు, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ధన్‌వాడ, దామరగిద్ద మండలాల్లో మంత్రి జూపల్లి పర్యటన

పంచాయతీరాజ్ శాఖా ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కలిసిన ఒకే రోజు కోటి మొక్కలు నాటి కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు గారు దామరగిద్ద మండలంలోని కంసాన్‌పల్లిలో మొక్కలు నాటి ప్రారంభించారు. అంతకుముందు ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గారితో కలిసి మొక్కలు నాటారు.

అనంతరం దామరగిద్ద మండలంలో బొమ్మన్‌పాడ్, కంసాన్‌పల్లి పర్యటించి కంసాన్‌పల్లి రోడ్డుకి ఇరువైపులా మరియు పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ఆవరణలో సర్పంచ్ గుర్నాథ్‌గౌడ్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి జూపల్లి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో హరిత తెలంగాణ ఉద్యమం మహోన్నతమైనదని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆశయం హరిత తెలంగాణ నిర్మాణమని ఇట్టి మహోన్నతమైన కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములై ఇది ఒక సామాజిక బాధ్యతగా గుర్తించి ఇంటింటికి మరియు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, పొలాల గట్లపైన, గుట్టలపైన మరియు ఇతర ఖాళీ ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందని అన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలని ఇవి మానవాళికి ప్రాణభిక్షాలని, మానవ మనుగడకు దోహదపడతాయని, ప్రాణవాయువునందిస్తూ సమస్త జీవరాశులకు తరువై, బతుకుదెరువై నిలుస్తాయని మరియు కాలుష్యాన్ని కూడా నివారించుకోవచ్చని మన ప్రగతికి చెట్లే మెట్లని సభలో అందరిని ఉత్సాహ పరుస్తూ ప్రసంగించారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కె.దామోదర్‌రెడ్డి పి.డి.డ్వామా, మధుసూదన్‌నాయక్ పి.డి. డి.ఆర్.డి.ఎ., యం.పి.పి. కిష్టప్ప, జెడ్.పి.టి.సి. భారతమ్మ గార్లు, నారాయణ డి.ఎల్.పి.ఓ., టి.ఆర్.ఎస్.నాయకులు శివకుమార్‌రెడ్డి, యం.పి.డి.ఓ., యం.ఆర్.ఓ. మహిళా సంఘాల సభ్యులు, అందరూ సర్పంచ్‌లు, యం.పి.టి.సి.లు అందరు మరియు వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మానవుని మనుగడకు చెట్లే ఆధారం

వైద్య ఆరోగ్య శాఖామంత్రి డా॥ సి.లక్ష్మారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం పుడమితల్లికి పచ్చతోరణం కానున్నదని నేడు నాటుతున్న మొక్కలు రేపటికి మానవ మనుగడకు ఆధారమవుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా॥ సి.లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తేది: 12.7.2016 నాడు నవాబ్‌పేట మండలం లోకిరేవు, నవాబ్‌పేట్, దాయపంతులపల్లి, కొండాపూర్, రుద్రారం, హజిలాపూర్, గురుకుంట గ్రామాల్లో నిర్వహించిన హరితహారంలో మంత్రి లక్ష్మారెడ్డి గారితో పాటు ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్, హరితహారం రాష్ట్ర ప్రత్యేక



అధికారి ప్రియాంక వర్గీస్ మరియు జిల్లా కలెక్టర్ డా॥ టి.కె.శ్రీదేవి గార్లు పాల్గొన్నారు.



ఒకే రోజు 1.51 లక్షల మొక్కలు నాటేందుకు మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా, యువజన సంఘాలు, మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, టిఆర్ఎస్ మండల నాయకుల సహకారంతో మొక్కలు నాటారు. అంతకు ముందు ర్యాలీ చేపట్టి వివిధ పాఠశాలల విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేశారు.

మంత్రి లక్ష్మారెడ్డి, జడ్.పి.టి.సి. సభ్యురాలు ఇందిర యం.పి.పి. శీనయ్య విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 33% ఉండాల్సిన అడవి ప్రస్తుతం 24 శాతం మాత్రమే ఉందన్నారు. దీంతో సరైన వర్షాలు కురవడం లేదని, అందుకే సి.ఎం కెసిఆర్ హరితహారానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలన్నారు.

కార్యక్రమంలో యం.పి.పి.చెన్నయ్య, జెడ్.పి.టి.సి. మెంబర్ ఇందిరాదేవి, తహసీల్దార్ చెన్నకిష్టయ్య, మాజీ జెడ్పిటిసి స్వరూప, మాజీ ఎంపిపి నర్సింహులు, యం.జి.అనంతప్ప, ఎ.పి.ఓ. హరిచంద్రుడు, ఎ.ఓ.గోపీనాథ్, పశువైద్యాధికారి శ్రావణి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు రాంచంద్రయ్య, ఇ.ఓ.పి.ఆర్ & ఆర్.డి. శారదా, నాయకులు, రవీందర్‌రెడ్డి, బాల్‌రాజ్, ప్రతాప్, వెంకటేష్, కృష్ణ, యం.పి.టి.సి.లు, టి.ఆర్.ఎస్. ఇతర నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

మొక్కలు పెంచుదాం... పచ్చదనాన్ని కాపాడుదాం....

జడ్.పి. ఛైర్మన్ బండారి భాస్కర్

హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని జాగ్రత్తగా కాపాడి పచ్చదనాన్ని పెంచుకుందామని ఇందులో అందరు భాగస్వాములు కావాలని జడ్.పి.ఛైర్మన్ బండారి భాస్కర్ పిలుపునిచ్చారు. వడ్డేపల్లి మండలం వైస్ ఎంపిపి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జడ్.పి.టి.సి. వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ నాగమ్మ, తహసీల్దార్ చంద్రమౌళి, యంపిడిఓ నరసింహ, సర్పంచ్‌లు చంద్రశేఖర్‌గౌడ్, సర్పంచ్ సుదర్శన్, ఎసై వెంకటేశ్, ఎ.డి.ఓ. మధుసూదన్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, 500 మంది విద్యార్థులు కలిసి జెడ్పి ఛైర్మన్, మండల కేంద్రంలో పలు చోట్ల మొక్కలు నాటారు. అంతకు ముందు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటాలని నినాదాలు చేశారు.

కస్తూర్బా పాఠశాల ఆవరణలో సామూహికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లా పరిషత్ పాఠశాల, శాంతినగర్ పాఠశాల ఆవరణలో ఛైర్మన్ మొక్కలను నాటారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ చెట్లుంటే క్షేమం లేకుంటే క్షామం అని చెట్ల నుంచే వర్షాలు కురుస్తాయని, చెట్లే ప్రగతికి మెట్లని, వృక్షాలు మానవాళికి ప్రాణభిక్షాలని అందుకే మనమందరం చిన్నా పెద్ద తేడా లేకుండా కులం, మతం బేధాలు లేకుండా కె.సి.ఆర్. చేపట్టిన విప్లవాత్మకమైన, మంచి కార్యక్రమం అయిన హరితహారం అను పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో మనందరం భాగస్వాములై విజయవంతం చేయాలని జడ్.పి.ఛైర్మన్ బండారి భాస్కర్ పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ, తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటుకోవాలని సూచించారు. పొలాల గట్ల వద్ద, ఖాళీ స్థలాలలో మొక్కలు పెంచుకుంటే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. చెట్ల ద్వారానే భూగర్భజలాలు పెరుగుతాయని, ఈ మంచి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు సూచించారు.

ఐ.ఏ.ఎస్. అధికారుల హరితోత్సాహం

తెలంగాణను హరిత వనం చేయాలి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలి. సిఎం ముఖ్య కార్యదర్శి స్మితాసబర్వాల్, జిల్లా కలెక్టర్ శ్రీదేవి హరితహారం స్పెషల్ ఆఫీసర్ ప్రియాంక వర్గీస్

తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చగా మార్చడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ హరితహారానికి శ్రీకారం చుట్టారని పవిత్రమైన ఈ ఆశయం కోసం ప్రజలందరు చేయి చేయి కలిపి మొక్కలు నాటి వాటిని సంరక్షించి హరిత తెలంగాణగా మార్చుకోవడంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని సిఎం కెసిఆర్ కార్యదర్శి స్మితా సబర్వాల్ అన్నారు. తేది:12.7.2016 నాడు మంగళవారం హరితహారంలో భాగంగా నవాబ్‌పేట మండలంలో ఒక లక్షా 51 వేయి మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి డా॥లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ డా॥ శ్రీదేవి రాష్ట్ర హరితహారం ప్రత్యేక అధికారి ప్రియాంక వర్గీస్‌తో కలిసి స్మితా సబర్వాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని గురుకుంట గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని పరిశీలించారు. సాయిబాబా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు.

అనంతరం హన్వాడ మండలంలోని సల్లోనిపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా భావితరాలకు పచ్చదనాన్ని పంచుతూ, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందిస్తాయని, వృక్షసంపద, మానవుని మనుగడకు ఆధారమని ఇందుకోసం మనందరం మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సిఎం కార్యదర్శి స్మితాసబర్వాల్, జిల్లా కలెక్టర్ డా॥ శ్రీదేవిలు అన్నారు.

అనంతరం విద్యార్థులతో హరితహారం ప్రతిజ్ఞ చేయించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, రోడ్డకిరువైపులా, ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, హరిత ఉద్యమంలో సమిధలు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వీరి వెంట ఎ.జె.సి. బాలాజీ రంజిత్ ప్రసాద్, సి.ఇ.ఓ.జడ్.పి. లక్ష్మినారాయణ, డి.పి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఎల్.పి.ఓ. వెంకటేశ్వర్లు, డి.టి.యం. వెంకటయ్య, నియోజకవర్గ హరితహారం ప్రత్యేక అధికారులు పద్మజ, రామారావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, సి.ఐ.బాలన్న, రూరల్ నటరాజ్, సాయిలక్ష్మి, యం.ఆర్.ఓ. చెన్నకిష్టన్న, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్‌రాజ్, ఎ.పి.ఓ. రాజశేఖర్, హరిచంద్రుడు, యం.ఇ.ఓ.లు అనంతప్ప, వెంకట్‌రాంలు, ఆర్.ఐ.లు, పి.ఎస్.లు పాల్గొన్నారు.

మొక్కలు నాటి... పర్యావరణాన్ని పెంచుదాం

హైదరాబాద్ రేంజ్ డి.ఐ.జి.అకున్‌సబర్వాల్

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని అప్పుడే తెలంగాణ రాష్ట్రం హరిత వనంగా తయారవుతుందని హైదరాబాద్ రేంజ్ డి.ఐ.జి.అకున్‌సబర్వాల్ పిలుపునిచ్చారు. మంగళవారం 12.7.2016 నాడు ఆయన మహబూబ్‌నగర్ జిల్లా మఖ్తల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో హరితహారంలో భాగంగా పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఈ సంవత్సరం రెండో విడత హరితహారంలో భాగంగా మొత్తం 46 కోట్ల మొక్కలు నాటేందుకు సి.ఎం.కెసిఆర్ నిర్ణయించారని తెలిపారు. ఈయన వెంట నారాయణపేట్ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, మఖ్తల్ సిఐ శ్రీనివాస్ ఉన్నారు. ఎస్సైలు మురళీగౌడ్, రాంబాబు తదితర సిబ్బంది ఉన్నారు.

**– బి.వెంకటయ్య, జిల్లా శిక్షణ మేనేజర్, మహబూబ్‌నగర్**



# ఉపాధిహామిపథకం, వివిధ ప్రభుత్వశాఖలు మరియు సంస్థలతో సమన్వయం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కల్పించబడిన ఆస్తులలో నాణ్యతను పెంపొందించుటకు మరియు వివిధ శాఖలకు, పథకాలకు MGNRGS మధ్య సాంకేతిక మరియూ నిధుల తోడ్పాటుతో కలిపి, సమిష్టి ప్రతి ఫలాలు, తీసుకొనుటతోపాటు, ఎక్కువ ఫలితాలు సాధించుటకు, అభివృద్ధి ఎక్కువగా సాధించుటకు అవకాశం కలదు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం షెడ్యూలు–1 పేరా–6 ప్రకారం పథకం అమలులో చేసిన పనులు చివరి వరకు తుది దశకు చేరుకునేంత వరకు వివిధ శాఖలతో సమన్వయం అవసరమని తెలియజేయుచున్నది. పేదరికంలోని వివిధ రకాల పరిమాణాలు తీవ్రతలను సుస్థిర పద్ధతిలో తగ్గించటానికి, ఆస్తుల నాణ్యతను మరియూ, దృఢత్వాన్ని పెంచుటకు వివిధ శాఖల సమన్వయం చాలా అవసరము.

ఉత్పాదక ఆస్తులను సృషించడానికి గల ఖాళీలను పూరించటానికి లోటును భర్తీ చేయటానికి ఉపాధి హామి నిధులు మరియు ఇతర సంస్థల నిధులను ఉపయోగించవచ్చును.

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో వివిధ శాఖలలో అనుబంధం మరియూ సమన్వయం**

1. గ్రామీణ ప్రాంతాలలో అవసరమయ్యే అధికభాగం అనేక పనులను ఉపాధి హామి చట్టం ప్రకారం ఆమోదించుట జరుగును
2. ఈ పథకంనందు భౌతిక మరియు ఆర్థిక నియమ నిబంధనలో ఎటువంటి దాపరికం లేదు
3. ఉపాధి హామీ పథకం నందు భౌతిక, సాంకతిక మరియూ ఆర్థిక నిబందనలు ఇతర శాఖలను అనుసరించి ఉంటాయి.
4. బడ్జెట్‌లో ఎటువంటి పరిమితులు లేవు, పనికి డిమాండ్ బడ్జెట్ ఉంటుంది.
5. ఉపాధి హామి పథకం భారతదేశంలోని ప్రతి గ్రామపంచాయితీ నందు అమలులో ఉన్నది.
6. గ్రామిణ ప్రాంతాలలోకి ప్రతి కుటుంబలోని ప్రమోజనులు అందరూ ఉపాధి హామీ చట్టం క్రింద జాబ్ కార్డు పొంది, పనిచేయవచ్చును.

**సమన్యయానికి సంబంధించి రాజీలేని అంశాలు:**

1. పనులు గ్రామీణ ప్రాంతాలలోనే చేపట్టాలి
2. నైపుణ్యం అవసరం లేనిపనులను జాబ్‌కార్డు కలిగియున్న వారితోనే చేయించాలి
3. స్త్రీ, పురుషు లిద్దరికీ సమాన వేతనాలు
4. పనిచేయు ప్రదేశములోనే మస్టర్లును నిర్యహించాలి
5. వేతనాలను కూలీ చెల్లింపులను బ్యాంకు/పోష్టాఫీసు ఖాతాల ద్వారానే చెల్లించాలి



6. మనుషులతో/కూలీలతో చేసే పనులను ఎట్టి పరిస్థితులలోను యంత్రాలతో చేయించరాదు, కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేపట్టరాదు.
7. ఉపాధి హామి చట్టం క్రింద చేపట్టబడే అన్ని పనులకు, గ్రామసభ మండలపరిషత్, జిల్లాపరిషత్‌లో ఆమోదం తప్పనిసరిగా తీసుకోవలయును.
8. మేట్‌లకు, కూలీ చెల్లింపులు, నైపుణ్యం మరియు అర్థనైపుణ్యం కూలీ చెల్లింపులో సహా మెటీరియల్ క్రింద చేయు చెల్లింపులు గ్రామ స్థాయిలో అంశాతానికి మించరాదు.
9. వ్యక్తిగత లబ్ధిదారుల కుటుంబాల వారు తపని సరిగా చట్టంలో నిర్దేశించిన అర్హులైన కుటుంబాల వారై ఉండాలి
10. వివిధ ప్రభుత్వశాఖల అనుబంధంతో కల్పించిన ఉపాధికి ప్రత్యక రిజిష్టర్లు/ రికార్డులు నిర్వహించాలి
11. షెడ్యూల్డ్ కులాల/ తేగల/ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల
12. ఉపాధి హామీ చట్టం క్రింద చేపట్టబడే ప్రతిపని / ప్రాజెక్టు/ క్లస్టర్ క్రింద ఉద్దేశ్యాలు కలిగి ఉండాలి

ఎ) ప్రతిపనికి ప్రత్యేకమైన పని గుర్తింపు సంఖ్య

బి) పనుల మరియు ఆస్తుల రిజిష్టర్ నందు నమోదు

సి) గ్రామసభ ద్వారా సామాజిక తనిఖీ నిర్వహించుట

డి) నిఘా మరియూ పర్యవేక్షణ కమిటీచే మూల్యాంకనం

13. ఉపాధి హామీ చట్టంకు సంబంధించిన అన్ని రికార్డులు నివేదికలను/ గ్రామ పంచాయితీ తప్పని సరిగా నిర్వహించాలి
14. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులను శాఖా పరమైన ప్రణాళిక నిధుల కోసం ప్రత్యామ్నాయంగా వినిమోగించరాదు

**వివిధ శాఖల / అనుసంధానం అమలు**

కార్యచరణ వరంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంతో వివిధ శాఖల అనుసందానంతో వివిధ పథకాల అమలులో ఈ క్రింది సూచించిన సమన్వయం తప్పని సరి

1. ప్రణాళిక
2. పనుల అమలు
3. నిర్వహణ (సంస్థాగత ఏర్పాట్లు)

**ప్రణాళిక:-**

1. మదింపు, సాంకేతిక సాధ్యత, ప్రాజెక్టు నివేదిక తయారీ అనంతరం సంబంధిత శాఖ అనుగుణమైన భూమి/ అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించవలయును
2. గుర్తించిన పనులు గ్రామసభ ఆమోదానికి సమర్పించి మరియు ఆర్థిక ప్రణాళిక, పనుల అరలో (షెల్ఫ్ ఆఫ్ వర్క్స్) చేర్చాలి.
3. పనులు తప్పని సరిగా గ్రామసభ పనుల అరలో చేర్చాలి.
4. పనులకు సంబందించిన స్వరూపము మరియు వివరముల పత్రములు పథకపు నిబందనలకు లోబడి ఉండాలి
5. పరిపాలక మరియు ఆర్థిక ఆమోదాన్ని జిల్లా సమన్వయ అధికారి వారి నుంచి తీసుకోవలయును.
6. ఉపాధి హామీ పథకం ద్వారా నియమింపబడిన సాంకేతిక సిబ్బంది ద్వారా (లేదా) అనుబంధ సంస్థతో ధృవీకరించిన సాంకేతిక అధికారి ద్వారా పనులకు సాంకేతిక అనుమతులు తీసుకోవాలి
7. అనుసంధాన ప్రాజెక్టులు తగినంత సమగ్రంగా వుండి కాల పరిమితితో కూడి అమలు పరిచే విధంగా ఉండాలి
8. గ్రామ స్థాయిలో గ్రామపంచాయితీ అమలు పరచు సంస్థ అయిన పక్షంలో వేతనాలు మరియూ మేటీరియల్ కొరకు చేయు ఖర్చు 60:40 నిష్పత్తిలో తప్పనిసరిగా ఉండాలి
9. జిల్లా స్థాయిలో లైన్ డిపార్టుమెంట్ ద్వారా అమలు పరిస్తే అదే నిష్పత్తిని పాటించాలి
10. జిల్లా సమస్వయకర్త/ కార్యక్రమ అధికారి పనుల యొక్క జాబితాను సంబంధిత శాఖలకు తెలియజేయాలి అప్పుడే ఆ శాఖవారు ఆ పనులకు సంబందించి వివిధ కార్య కలాపాలు/ సాంకేతిక పరిజ్ఞానం మరియూ నిధులు జోడింపును ప్రణాళికలో భాగంగా చేయగలరు
11. రెండు అంతకు మించి శాఖల నిధుల ఆధారంగా అమలు చేయు పనులకు తప్పనిసరిగా ఏ శాఖవారు ఏ కార్యక్రమాన్ని

నిర్వహిస్తారో తెలియజేసే సంయుక్త నివేదికను తయారు చేసుకోవాలి. ఈ విధంగా చేయటం వలన తప్పులు జరుగవు.

12. గ్రామపంచాయితీలకు వివరణాత్మక (DPR) తయారీ పనుల అమలులో లైన్ డిపార్ట్‌మెంట్ తగు సాంకేతిక నైపుణ్యం, సహకారాన్ని గ్రామపంచాయితీకి అందించాలి దీనివలన అనుకున్న కార్యక్రమాలు పరిపూర్ణంగా / అమలు చేయుటకు అవకాశం కలుగుతుంది.

13. వివిధ శాఖల అనుసందానంతో చేసే అన్నిరకాల కార్యక్రమాలకు గ్రామ సభలో తప్పని సరిగా చర్చించాలి

14. వివిధ శాఖల అనుసందానంతో గుర్తించిన అన్ని కార్యక్రమాలు నిర్మాణాలు పనులు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, వార్షిక పనుల అర నందు మరియు లేబర్ బడ్జెట్‌లో అంతర్భాగం కావాలి

15. ప్రణాళికను గ్రామస్థాయిలో చేపట్టాలి, ఇది సంపూర్ణంగా, విశ్లేషణతో కూడి, ఫలితాల ఆధారంగా ఉండాలి.

16. పనుల గుర్తింపు సహభాగస్వామ్య ప్రణాళిక ప్రక్రియ (IPPL5) ద్వారా గుర్తించి వాటిని వాటిని గ్రామసభ ముందుంచాలి గ్రామపంచాయితీ గ్రామ వార్డు సభల ప్రతి పాదనలను పరిగణలోనికి తీసుకోవాలి.

17. వివిధ శాఖల అనుసందాకంతో చేపట్టే పనులకు అంచనాలను అమలుచేసే సంస్థ సిబ్బంది తయారు చేయాలి. సాంకేత సాధ్యతను పరిశీలించిన తర్వాతనే సాంకేతిక అనుమతులను మంజూరు చేసే సంస్థలచే పొందాలి.

18. డిమాండుకు అనుగుణంగా పనులను అమలు పరచాలి

19. సమన్వయం క్రింద ప్రతిపాదించబడిన పని స్థితి పూర్తి అయినదీ కొనసాగుతున్నది. క్రింది విధంగా ఉండాలి, అనుసంధానం అనేది పనిస్థితి ఆధారంగా జరగాలి

**పనుల అమలు / నిర్వహణ**

1. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకు సంబంధించి గ్రామ పంచాయితీ అమలు పరిచే సంస్థ అయితే లైన్ డిపార్టుమెంట్ కూడా అమలు పరిచే సంస్థగా ఉండవచ్చును

2. గ్రామ పంచాయితీ అర్జీమేరకు కార్యక్రమ అధికారి హాజరు పట్టె కలను (మస్టర్) జారీ చేస్తారు

3. మస్టర్ రోల్ (హాజరు పట్టెక) మరియూ కొలతల పుస్తకం వారం వారం నమోదు చేయాలి

4. కొలతల పుస్తకంలో నమోదు చేసిన కొలతల ప్రకారం పే-ఆర్డర్ జనరేట్ చేయాలి

5. కూలీల చెల్లింపులను నేరుగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయాలి

**నిర్వహణ, పర్యవేక్షణ మరియూ నివేదికల సమర్పణ**

1. మహాత్మాగాంధీ జాతీయ గ్రామిణ ఉపాధి హామి చట్టం సాఫ్‌వేర్ నందు అన్ని వివరాలు నమోదు చేయవలయును.

2. అభివృద్ధి పట్టికను/ నివేదికను శాఖవారీగా సంయుక్తంగా తయారు చేసుకొనవలయును

3. జిల్లా స్థాయిలో పథక సమన్వయకర్త (DPC) మరియు నోడల్ అధికారివారు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షా సమావేశం నిర్వహించాలి

4. క్రింది విధముగా వివిధ స్థాయిలలో పర్యవేక్ష వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవాలి.

   ఎ) రాష్ట్ర స్థాయి సాంకేతిక సహాయతా సంఘం (DLTC)

   బి) జిల్లా స్థాయి సాంకేతిక సహాయతా సంఘం (DLTC)

   సి) మండల స్థాయి సాంకేతిక సహాయతా సంఘం (NILTC)

   డి) గ్రామ స్థాయి వనరుల బృందాలు/ గ్రూపులు (VLLC)

5. పైన తెలియజేసిన పర్యవేక్షణా వ్యవస్థలలో ఈ క్రింద తెలియజేసిన నిపుణు సభ్యులుగా ఉండాలి

   ఎ) వివిధ శాఖలనుంచి నిపుణులు

   బి) సాంకేతిక విభాగాల నిపుణులు

   సి) వ్యక్తిగత నిపుణులు

6. MGNRGS నిధులు ఖర్చుల విషయంలో పాటించు అన్ని ప్రక్రియలు అనగా సామాజిక తనికీ, ఖాతాల నిర్వహణ, ....నివేదికలు తప్పనిసరిగా వివిధ శాఖల అనుసందాన కార్యక్రమాలలో పాటించాలి.

1. రాష్ట్ర స్థాయి కన్వర్జెన్స్ ప్రణాళికకు (SCP) జిల్లా వారీగా తయారు చేసుకోవాలి.

2. ఏ శాఖ అయితే MGNRGS లో అనుసంధానం అవుతుందో ఆ సంబందిత శాఖవారి వాటాతో కలిపి ప్రణాళికను జిల్లా వారీగా తయారు చేసుకోవలయును.

3. జిల్లా వారి ప్రణాళికను ఆయా రాష్ట్ర ప్రదాన కార్యదర్శివారిచే అనుమతులను మంజూరు చేయించుకొనవలయును.

MGNRGS మరియు వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు/ ఇతర శాఖలతో అమలు పరుస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన సంక్లిష్ట ప్రణాళికనందు ఆ పాజెక్టు పరిధి, పని అంచనా వ్యయం ప్రతిపాదిత సంవత్సరం మొదలగు అంశాలను పొందుపరచాలి.

**టి.యం.కె. గాంధీ**

జె.ఆర్.పి టిసిపార్డ్

# ఆదర్శ గ్రామాలు

అదో మారుమూల పల్లెటూరు. ఊరు చిన్నదే గ్రామస్తుల ఐక్యత గొప్పది. తమ ఐక్యతను ప్రపంచానికి చాటాలనుకున్నారు. నడుంకట్టారు.. చీపురు పట్టారు. ఊరంతా ఊడ్చిపారేశారు. యువత తలుచుకుంటే సాధ్యంకానిది ఉండదని నిరూపించారు. యువత ఐక్యతతో రూపుమార్చుకున్న ఆ ఊరికి ప్రభుత్వం ఉత్తమ గ్రామం అవార్డును ఇచ్చి గౌరవించింది. ఆ గ్రామమే రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్న మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్.

ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాల్లో లక్ష్యాన్ని చేధించి, సంపూర్ణ అక్ష్య రాస్యత సాధించి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా నిలిచింది కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండంలోని మాదాపూర్ గ్రామం. ప్రజాప్రతినిధులు, అధికారుల కృషికితోడు ప్రజల సహకారంతో తెలంగాణలో నెంబర్ వన్ గ్రామంగా ఎంపికై రాష్ట్రస్థాయి అవార్డు దక్కించుకుంది. అవతరణ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డును అందుకుని జిల్లా ఖ్యాతిని చాటింది.

నిన్న మొన్నటి వరకు అదో మారుమూల గ్రామం. ఇప్పుడు ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆ ఊరును చూసి పోవడానికి క్యూ కడుతున్నారిప్పుడు. ఆ గ్రామ పరిధిలో మల్కాపూర్ తండా, కోనాయపల్లి, మధిర గ్రామాలున్నాయి. వీటి పరిధిలో మొత్తం 350 కుటుంబాలుండగా 2,050 జనాభా ఉన్నది. సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపునకు స్పందించి కలెక్టర్ రోనాల్డ్‌రోస్ మల్కాపూర్‌ను దత్తత తీసుకున్నారు. కలెక్టరే స్వయంగా పలుమార్లు గ్రామస్తులు, యువతతో సమావేశమయ్యారు. తాను దత్తత తీసుకున్న ఉద్దేశాన్ని వివరించారు. మీరు ఐక్యతతో ఉండే ఊరి రూపురేఖలు మారిపోతాయంటూ చైతన్యం నింపారు. కలెక్టర్ పిలుపుతో ఏకమైన గ్రామస్తులు, యువత ముందుగా ఊరంతా ఒకేరోజు 400మొక్కలు నాటారు. ట్రీగార్డులు ఏర్పాటు చేసి వాటి సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. మిషన్‌భగీరథలో భాగంగా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ ఆధ్వర్యంలో ఒకే రోజు 324 నల్లా కనెక్షన్లు ఇచ్చి చరిత్ర సృష్టించారు. కాలువలు తవ్వడం మొదలు పైపులు వేసి, నల్లాలు కోసమే లక్ష్యంగా పని చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. మరుగుదొడ్ల ద్వారా ప్రజలకు అవగాన కల్పించారు. కలెక్టర్ చొరవతో ఓ ప్రైవేట్ సంస్థ గ్రామంలో 100 ఎల్ ఈడీ వీధిలైట్లను ఏర్పాటు చేయడంతో ఊర్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. సంపూర్ణ అక్షరాస్యత కోసం నిరక్ష్యరాస్యులకు రాత్రి చదువు చెబుతున్నారు. సాక్షరభారతి ద్వారా అందరికీ వారి పేర్లు రాయడం నేర్పుతున్నారు. ప్రత్యేకంగా ఒకేసారి 260 మంది నిరక్ష్యరాస్యులకు గ్రామంలో పరీక్షలు కూడా నిర్వహించారు. గ్రామంలోని యువజన సంఘాల చర్యలు తీసుకున్నారు.

గ్రామాభివృద్ధి కమిటీలు వేసుకుని యువజన సంఘాల సభ్యులు అభివృద్ధిలో భాగస్వామ్యమవుతున్నారు. ప్రతి ఇంటికి మరుగు దొడ్డి, ఇంటిముందు ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు. గ్రామంలో మొత్తం 230 ఇంకుడుగుంతలు నిర్మించారు. 25 డ్వాక్రా మహిళల సంఘాల్లోని 200 మందికి పైగా మహిళల శ్రమదానం చేస్తూ గ్రామాభివృద్ధిలో మమేకం అవుతున్నారు. మూడు యువజన సంఘాల్లోని 100మంది యువకులు వేకువజామునే విజల్ వేస్తూ అన్ని వీధులు తిరుగుతున్నారు. ఇంటింటికి పంపిణీ చేసిన బుట్టల ద్వారా చెత్త సేకరిస్తూ ఊరి చివరన డంప్‌యార్డులో వేసి వర్మికంపోస్ట్ ఎరువు తయారు చేస్తున్నారు. కలెక్టర్ రోనాల్డ్‌రోస్, గజ్వేల్ డెవలప్‌మెంట్ ప్రత్యేక అధికారి హన్మంతరావు, తూప్రాన్ ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు గ్రామాన్ని సందర్శిస్తూ ఎప్పటికప్పుడు గ్రామస్తుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు.

మదాపూర్ గ్రామంలో 1256 జనాభా, 295 ఇళ్లు, 900 మంది ఓటర్లు ఉండగా, గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలనే ప్రజా ప్రతినిధులు, అధికారుల పట్టుదల, గ్రామస్తుల సహకారంతో మొదటి నుంచి ఆ గ్రామం అన్నింటా ముందజలో నడుస్తోంది. అయితే మెదక్ జిల్లా ఇబ్రహీంపూర్‌ను ఆదర్శంగా తీసుకొని గ్రామ సర్పంచ్ మాడుగుల రవీందర్‌రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్తులతో అక్కడికి వెళ్లి గ్రామాన్ని సందర్శించారు. తమ గ్రామాన్ని అదే స్థాయిలో నిలుపాలనే సంకల్పంతో రోజు రోజుకు అడుగంటుతున్న భూగర్భజలాల స్థాయి పెంపునకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో 295 ఇండ్లు ఉండగా, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, సర్పంచ్ మాడుగుల రవీందర్ రెడ్డి, గ్రామస్తుల సమిష్టి సహకారంతో ఇంకుడుగుంతల నిర్మాణాన్ని కేవలం 20 రోజుల్లోనే పూర్తిచేసి, జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా నిలిపారు. మురికి నీరు బయట కనిపించకుండా చేసి సంపూర్ణ పారిశుధ్య నివారణకు కృషిచేశారు. అదే స్ఫూర్తితో గ్రామంలో మరుగుదొడ్డి లేని 65 ఇండ్లకు వెంటనే నిర్మించి, సంపూర్ణ మరుగుదొడ్లు గల గ్రామంగా మార్చుకున్నారు. గ్రామంలో సంపూర్ణ అక్ష్యరాస్యత సాధించాలనే సంకల్పంతో 50 నుండి 65 సంవత్సరాలలోపు ఉన్న 148 మంది పురుషులు, మహిళలకు సాక్షరభారత్ ఆధ్వర్యంలో సంతకాలు చేయడం నేర్పించారు. పచ్చని కాపురాల్లో చిచ్చుపెడుతున్న మద్యాన్ని పూర్తిగా నిషేదించాలని మహిళా సంఘాలు, గ్రామస్తుల సహకారంతో 'గాంధీ జయంతి' నుంచి గ్రామంలో మధ్యపాన నిషేదం విధించారు. అతిక్రమిస్తే రూ.10వేల జరిమానా విధించాలని తీర్మానించుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న హరితహారం పథకంలో భాగంగా గ్రామంలో 32 వేల మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. అంతే కాకుండా చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను, నల్లా బిల్లులను వసూలు చేసి 100శాతం వసూలు చేసి శభాష్ అనిపించుకున్నారు. వ్యవసాయ భూముల్లో సైతం 10 ఫామ్‌పాండ్‌లను నిర్మించి నీటి ప్రాముఖ్యతను చాటారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన భూ పంపిణీలో భాగంగా గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదుగా పట్టాలు అందించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బలోపేతం చేయాలన్న సంకల్పంతో గ్రామంలోని 1 నుండి 5వ తరగతి వరకు చదివే పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తీర్మానించారు. ఉపాధి హామీ పనిలో సైతం గ్రామంలో 288 కూలీలు ఉండగా 220 మంది కూలీలు పనులను సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రామస్తులంతా చేయి చేయి కలిపి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుకున్నారు. ఇటీవల మంత్రులు ఈటల రాజేందర్, జూపల్లి కృష్ణారావులు గ్రామంలో పర్యటించి గ్రామాభివృద్ధిపై ప్రత్యేకంగా అభినందించారు. రూ 30లక్షలు మంజూరు చేశారు. ★

# విపత్తులు - నిర్వహణ



సాధారణంగా మన రాష్ట్రంలో కరువు,వరదలు, తుఫాన్లు వస్తూ ఉంటాయి. వీటి వలన సమాజానికి నష్టం సంభవిస్తుంది. విపత్తు అంటే ఏమిటి? విపత్తు వలన కలిగిన నష్టాలను భరించడం, ఇతరుల సహాయం లేనిదే సమాజం తిరిగి యథాస్థితికి కోలుకోవడం జరగని పరిస్థితిని విపత్తు అని అంటారు. ఈ పరిస్థితిలో పూర్తి స్థాయిలో గుర్తించుకోవలసిన విషయాలు ఉన్నాయి.

వాటి వివరాలలోకి వెళితే, మనుష్యులు ప్రాణాలు కోల్పోవడం, గాయాలు పూర్తిగా/ పాక్షికంగా కావడం, పశు సంపద కోల్పోవటం, వ్యక్తిగతమైన ఆస్తులకు నష్టం వాటిల్లటం, పంటలు పాక్షికంగా/ పూర్తిగా పాడుకావటం, ప్రభుత్వ ఆస్తులకు నష్టం సంభవించటం, ప్రజల ఇండ్లు కుప్పకూలటం, లేదా కొట్టుకొనిపోవటం, త్రాగు నీరు కలుషితం కావటం తద్వారా ప్రజలకు జంతువులకు అంటు రోగాలు ప్రబలటం, రోడ్లకు గండి పడటం, చెరువులకు గండి పడటం, కొండ చరియాలు విరిగి పడటం మొదలైన ఎక్కువ స్థాయిలో జరిగినపుడు ఆ సమాజం వారికున్న సొంత వనరులను ఉపయోగించి సాధారణ స్థితికి చేరుకోలేదని చెప్పవచ్చు.విపత్తు ప్రభావం ప్రకృతి వైపరీత్యాలు సంభవించటం వలన అనేక కష్టనష్టాలకు ప్రజలు గురి అవుతారు.ఉదా: ప్రజలు,జంతువులు ప్రాణాలు కోల్పోవటం.ప్రజలకు, పశువులకు అంటురోగాలు ప్రబలటం. వ్యక్తిగత ఆస్తులు, పూర్తిగా/ పాక్షికంగా నష్టానికి గురి వావటం. పంటలు పూర్తిగా / పాక్షికంగా పాడుకావటం. టెలిఫోన్ తీగలు / స్థంబాలు, విద్యుత్ తీగలు / స్థంబాలు / తెగిపోవటం / విరిగిపోవటం.

**విపత్తు రకాలు**

వాతావరణ సంబంధమైన విపత్తులు.

భౌగోళిక సంబంధమైన విపత్తులు.

మానవ తప్పిదాల వలన సంభవించే విపత్తులు.

రసాయనిక, పారిశ్రామిక మరియు అణుశక్తి చర్యల వలన సంభవించే విపత్తులు.

జీవ పరిసరాల సంబంధమైన విపత్తులు.

డిసాస్టర్ మేనేజ్‌మెంట్ (విపత్తు నిర్వహణ వలయం) విపత్తు వలన కలిగే నష్టాలను తగ్గించుకోవడానికి చేపట్టే కార్యక్రమాలను విపత్తుల నిర్వహణ అనవచ్చును. విపత్తు నిర్వహణ వలయం విపత్తుకు ముందు :సంసిద్ధత

సాధారణ దశ, ఉపశమనం, జాతీయ అభివృద్ధి ప్రణాళికతో ఏకీకృతం, పునర్నిర్మాణం, పునరావాసం, రక్షణా సహాయం అత్యవసర సంపద.

**విపత్తుకు తర్వాత**

విపత్తు నిర్వహణా ఉద్దేశ్యాలు

జరగబోయే నష్టాలను తగ్గించటం

బాధితులకు తగిన సమయంలో అవసరానికి అనుగుణంగా సహాయ సహకారాలు అందజేయటం

**మొదటి ఉద్దేశ్యం**

ప్రభుత్వ యంత్రాంగం ప్రయత్నాలతో పాటు గ్రామంలో వున్న పంచాయతీ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎస్‌హెచ్‌జి గ్రూపు లీడర్లు, సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అందరు కలిసి గ్రామాన్ని విపత్తుల నుండి కాపాడుకోవడానికి భద్రతా చర్యలు తీసుకోవడడం, వైపరీత్యాల దాటిని ఎదుర్కోనే శక్తిని సమకూర్చుకోవడం.

**రెండవ ఉద్దేశ్యం**

ఇప్పటి వరకు వైపరీత్యాలను పూర్తి స్థాయిలో ఆపగలిగే స్థాయికి మనం చేరుకోలేదని చెప్పవచ్చు. కావున విపత్తులు సంభవించినపుడు బాధితులకు సత్వర సహాయ సహకారాలు ఏ విధంగా

అందించాలె ముందుగానే ఆలోచించి వైపరీత్యానికి స్పందించి చేపట్టే చర్యలు. ముందస్తు హెచ్చరికలు అందరికి అందించటం.

**మూడవ ఉద్దేశ్యం**

వైపరీత్యాలు సంభవించినపుడు ప్రజల జీవితం చిన్నాభిన్నమవుతుంది. సమాజం సాధారణ స్థితికి చేరుకోవాలి అంటే వైపరీత్యాలకు ముందున్న వాస్తవ పరిస్థితులకు తిరిగి చేరుకోవాలి.

**విపత్తులూ తుఫాన్లు**

తుఫానును సాధారణంగా సైకోన్ అనే పదం గ్రీకు భాష నుండి తీసుకున్నది అంటే 'చుట్టుకున్న పాము అని అర్థం.

**తుఫాన్లు అంటే ఏమిటి**

సముద్రంలో అల్పపీడనం ఏర్పడి ఆ ప్రాంతంలోని మబ్బుల వలన భారీ వర్షంతో పాటు, గాలి అతి వేగంగా వీస్తుందిా ఇదే తుఫాను. తుఫానుల దిశను ముందుగా ఊహించలేము. అవి ఉన్నట్టుండి దిశను మారుస్తాయి, తీవ్రమవుతాయి లేదా తేలిపోతాయి.

**తుఫానుల్లో మూడు విధాలుగా ప్రమాదం జరుగుతుంది.**

**1. తీవ్రంమైన గాలులు, 2. కుండపోత వర్షం, 3. ఉప్పెన.**

**తీవ్రంగా వీచే గాలులు:**

తుఫానులో గంటకు 100 నుండది 300 కిలో బీటర్లు వేగంతో గాలులు వీస్తాయి. ఈ గాలి ధాటికి తట్టుకోలేని కట్టడాలు, టెలిఫోన్ స్థంబాలు, తీగలు, విద్యుత్ స్థంబాలు, వైర్లు, టవర్స్, గుడిసెలు, పెంకుటిళ్ళు, చెట్లు, కోళ్ళషెడ్లు, కొబ్బరి, అరటి తోటలు మొదలైనవి దెబ్బతింటాయి.

**కుండపోత వర్షం:**

తుఫాను ఏర్పడిన సమయంలో రెండు నుండి మూడు రోజులు భారీ వర్షం కురుస్తుంది. సాధారణంగా సంవత్సరం అంతా కురిసే మొత్తం వర్షపాతానికి దాదాపు 5-6 రెట్లు ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. వేగవంతమైన గాలులు వీయటం వర్షం వలన నష్టం చాలా భారీగా ఉంటుంది. దీని ద్వారా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అవుతాయి. వరదనీరు ఎత్తు ప్రదేశం నుండి పల్లానికి పారుతూ దారిలో వచ్చిన కట్టడాలు బలాన్ని బలహీనపరుస్తుంది. పునాదులు దెబ్బతింటాయి. చెట్లు పడిపోతాయి. పంటలకు విపరీతంగా నష్టం సంభవిస్తుంది.

**ఉప్పెన:**

తుఫానులో ప్రత్యేకంగా ఎక్కువ హాని కలిగించేది ఉప్పెన అని చెప్పవచ్చు. పెద్ద అలలు, తుఫాను ప్రయాణిస్తున్న వేగంతో వస్తాయి. వీటి ఎత్తు3 నుంచి 7 మీటర్ల దూరం ఉంటుంది దీని వలన కెరటాలు నేల మీదకు 10 నుంచి 25 కిలో మీటర్ల దూరం వరకు వెళ్తాయి. ఉప్పెనలో చిక్కుకున్న మనుషులు చనిపోతారు లేదా తీవ్రగాయాలకు గురవుతాయి. బలహీనమైన ఇండ్లు కొట్టుకుపోతూ చిన్నభిన్నం అవుతాయి.

**హెచ్చరిక:** తుఫాను గురించిన సమాచారాన్ని తుఫాను హెచ్చరిక కేంద్రం, విశాఖ పట్టణం వారు ఎప్పటికపుడు ప్రజలకు తెలియజేస్తుంటారు. హెచ్చరికలు రెండు రకాలుగా ఉంటాయి.

**అల్టర్:** దీని అర్థం తుఫాను సముద్రంలో ప్రారంభం అవుతుందనీ, అది తీరానికి చాలా దూరంలో ఉందని ముందస్తు హెచ్చరిక చేస్తారు. ఇది దీర ప్రాంతం తాకడానికి కనీసం 48 గంటలు అంటే 2 రోజులు సమయం ఉంటుంది. ఈ హెచ్చరిక తగిన ముందస్తు చర్యల గురించి స్పందింప చేయడానికి, రోజుకు నాలుగు సార్లు హైదరాబాద్‌కు, అన్ని జిల్లాల కలెక్టరు కార్యాలయాలకు సమాచారం పంపుతారు.

**సైక్లోన్ వార్నింగ్:** తుఫాను ఇంకా రెండు రోజుల్లో తీరప్రాంతాన్ని తాకుతుందనగా ప్రతి మూడు గంటలకు ఈ హెచ్చరికలు ఇస్తారు. వీటినే సైకోన్ వార్నింగ్ బులెటిన్లు అంటారు.

**తుఫానుకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

తుఫాను సమాయాల్లో గ్రామ ప్రజలు ముఖ్యంగా కోస్తాతీరం వెంబడి ఉన్న గ్రామాల్లో ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. వాస్తవంగా తుఫాను రాకముందు ఏ ఏ



చర్యలు తీసుకోవాలో, తుఫాను వస్తున్నపుడు ఏ విధంగా తమను తాము రక్షించుకోవడానికి జాగ్రత్తపడాలో ఈ క్రింది విధంగా పొందుపర్చడం జరిగింది.

ఇళ్ళు తనిఖీ చేయడం, అవసరమైన చోట్ల సిమెంట్ చేయడం వలన వదులుగా వున్న పెంకులను గట్టి చేయడం, తలుపులు, కిటికీలను మరమత్తు చేయడం.

ఇంటి చుట్టు ప్రక్కల ప్రాంతాలను పరిశీలించడం. ఎండిపోయిన లేక ఎండిపోతున్న చెట్లను తొలగించడం, పనికిరాని సామానులను, విడి ఇటుకలు, చెత్త డబ్బాలు, సైన్‌బోర్డులను, కదలకుండా చేయడం.

కిరోసిన్‌తో నింపిన అరికెన్ లాంతర్, ఫ్లాష్‌లైట్ తగినన్ని డ్రై సెల్స్ మీ దగ్గర వుంచుకోవడం.

పూర్తిగా శిథిలమైన భవనాలను పడగొట్టడం. మీ రేడియో సెట్లను పూర్తిగా సర్వీసు చేసి ఉంచుకోవడం. ట్రాన్సిస్టర్ల విషయంలో బ్యాటరీలను సిద్ధంగా ఉంచుకోవడం.
చెక్కుబోర్డులను సిద్ధంగా ఉంచుకోవడం.

**తుఫాను వచ్చినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

పై అంతస్తులో ఉండకూడదు. ఒకటవ అంతస్తులో ఉన్నవారు కూడా నేల అంతస్తులో ఉండటం మంచిది. తలుపులు, కిటికీలు, ద్వారబంధాలన్నింటిని గట్టిగా కట్టి వేసి, అడ్డంకులు పెట్టి ఉంచడం.

సక్రమంగా మూతపెట్టి ఉంచిన పాత్రలలో అదనంగా త్రాగే నీటిని నిల్వ చేసి ఉంచుకోండం.

పిల్లలకు, పెద్దలకు కనీసం వారం రోజుల పాటు సరిపోయే తిండి, నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని సిద్ధం చేసుకోవడం.

తుఫాను ఉన్నపుడు బయట తిరగరాదు.

రేడియో ప్రసారాలు, వాతావరణ పరిస్థితి సూచనలు వింటూ వుండాలి. పుకార్లు నమ్మరాదు.

పశువులను తగినంత ముందుగా పల్లపు స్థలాలు నుండి వెంటనే తరలించాలి.

ఇంటిలోని ఫర్నిచర్, పనిముట్లు , కిరోసిన్ డబ్బాలు, తోట పనిముట్లు ఇతర వస్తువులను సురక్షిత ప్రదేశాలలో ఉంచండి.

ఎట్టి పరిస్థితిలోనైనా కలత చెందకుండా ఉండండి. మీరు ఓపిక ధైర్యాన్ని కలిగి వున్నట్లయితే ఇతరులు కూడ నిబ్బరంగా ఉంటారు.

**తుఫాను వెలసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

తెగిపడిపోయిన విద్యుత్ తీగలను తాకకుండా దూరంగా ఉండడం. విద్యుత్‌తీగలు తగిలిన వ్యక్తిని రక్షించేటప్పుడు వీలుగా తీగలు తొలగించడానికి పొడి కర్ర వంటి వస్తువులను వాడడం.

అంటు వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం.

**వరదలు**

వరద అనగా నిత్యజీవితాన్ని ఆటంకపరిచే నీటి మట్టంగా మనం భావించవచ్చును. ఇది భారీ వర్షం మరియు ఉప్పెనల ఫలితంగా సంభవిస్తుంది.

**వరదల రకాలు:**

ఆకస్మికంగా వచ్చే వరదలు(చెరువు కట్టలు, వరదగట్లు, గండిపడటం వలన).

నదుల ద్వారా వచ్చే వరదలు (భారీ వర్షాలు వలన పూర్తి స్థాయిలో ఉప్పొంగటం).

ఉప్పెన వలన వరదలు(తుఫాను సమయంలో).

**వరద ముందు:**

మీరు నివసిస్తున్న ప్రాంతం వరద బాధిత ప్రాంతమా కాదా అని తెలుసుకోవటం, మీ ప్రాంతానికి ఎగువ ప్రదేశంలో (సమస్యలు సంభవించటాన్నిఇరు మూల కారణాలైన)మట్టి, నీటి పారుదల, జల విద్యుత్తు ఆనకట్టలు ఉన్న వాటిని గుర్తించటం.

వరద కావుదల, వరద హెచ్చరిక మరియు చిన్నకాల్వల హెచ్చరికాఈ పదాలను తెలుసుకొనుట.

టార్చ్‌లైట్, త్రాగునీరు, బిస్కెట్స్ మొదలైన అత్యవసర వస్తువులను సిద్ధంగా ఉంచుకొనటం.

తరలింపు ప్రణాళికలు సిద్ధ పరుచుకొనటం.

వరద షెల్టరులో కావలసిన ఏర్పాటులు చేయటం, స్థానిక ప్రకృతి వైపరీత్యాల యాజమాన్య కార్యాలయం నుండి కావల్సిన విషయ సేకరణ చేయటం. భీమా పథకాలను ప్రోత్సహించటం, గృహుపకరణ వస్తువులను రక్షిత ప్రాంతాల్లో ఉండేలా ప్రోత్సహించటం.

**వరద కాలంలో:**

స్థానిక సమాచారం కోసం రేడియో, స్థానిక రేడియో లేదా టెలివిజన్ స్టేషన్‌లో వచ్చే సమాచారం వినాలి.

స్థానిక అధికారులు వరద హెచ్చరిక జారీ చేసిన యెడల తరలింపుకు సిద్ధంగా ఉండాలి.

మీరు ఇంటిని వదలి వెళ్ళవలసివస్తే మీ ఇంటి సభ్యులందరకు విద్యుత్ సరఫరాను, గ్యాస్ సప్లయ్‌ని ఎలా ఆపాలో, మరియు ఆరోగ్యరక్షణ విషయాలను నేర్పించాలి.

సమయం ఉన్నట్లైయితే ఇంటిని, ఇంటి చుట్టు పక్కల ఉన్న వస్తువులను భద్రపరచండి.

వరద నీటి నుండి దూరంగా ఉండండి.

వరద నీరు లోతుగా ఉన్నట్లైతే ఇంటి పునాదిని, కట్టడాన్ని రక్షించడానికి వరద నీటిని స్వతంత్రంగా పారనివ్వాలి.

వరద నీటిలో మునిగి ఉన్న రోడ్లపై వాహనాలను నడప వద్దు. నీటి అడుగున రహదారి కొట్టుకొనిపోయి ఉండవచ్చు. అందులో చిక్కుకొని పోవుటగానీ, కొట్టుకొని పోవుటగానీ జరగవచ్చు.

**వరద తరువాత:**

ప్రవహిస్తున్న వరద నీటి నుండి దూరంగా ఉండటం. ఆరు అంగుళాల లోతున ప్రవహించే వరద నీరు కాళ్ళను లాగి వేయవచ్చును.

తెగిపడిన కరెంటు తీగల నుండి దూరంగా ఉండటం, వాటి గురించి ఫిర్యాదు చేయటం.

సహాయాన్ని ఎక్కడ నుండి పొందవచ్చొ తెలుసుకోనటానికి రేడియో వింటూ ఉండటం.



పరుచుట.

వరద ముంపుకు గురి అయ్యే ప్రాంతలలో వరద నీటి అదుపుకు గట్లు కట్టుట.

వరద నీటి పారుదలను ఒక కాల్వ నుండి మరొక కాల్వకు మళ్ళించడానికి వరదమార్గాల నిర్మాణం.

డ్రైనేజి మురుగు కాల్వల అభివృద్ధి.

వరద ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడం.

వరద మైదాన ప్రాంతాలను విభజించటం.

**విపత్తుల సంసిద్ధత**

తెలంగాణ/ఆంధ్ర రాష్ట్రాల్లో తరచూ తుఫానులు, వరదలు, సంభవిస్తూ ఉంటాయి. సుధీర్ఘమైన సముద్ర తీర ప్రాంతం కల్గియుండటం దక్షిణాదిలో ప్రముఖ నదులైన గోదావరి, కృష్ణా, నాగవళి, పెన్నా తదితర నదులతోపాటు, చెరువులు కూడా అనేక ఉన్నందువలన అతి తరచుగా మన రాష్ట్రం విపత్తులను ఎదుర్కోవలసి వస్తుంది.

విపత్తుకు సంసిద్ధం కావడం అనేది నిరంతరంగా మరియు సంఘటితముగా జరిగే ప్రక్రియ, ఈ ప్రక్రియ ఏదో ఒక శాఖ కార్యక్రమం కాకుండా అన్ని శాఖల కార్యక్రమాల వనరులతో ఏర్పడేది. ప్రకృతి విపత్తులు కలిగించే నష్టాలను తగ్గించడానికి చేపట్టే కార్యక్రమాలు చర్చలనే సంసిద్ధత చర్యలు అని చెప్పవచ్చు.

విపత్తు సంసిద్ధత ముఖ్య ఉద్దేశ్యాలు

హెచ్చరికలు జారీ చేసే విధానాన్ని అభివృద్ధి చేయటం మరియు వాటిని క్రమం వారీగా పని చేస్తున్నదీ లేనిదీ పరీక్షించటం.

విపత్తుల వలన ప్రమాద భయం వున్న ప్రాంతాలలో నివసించే ప్రజలకు, అధికారులకు అవగాహన మరియు శిక్షణ ఇచ్చుట.

విపత్తులపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం.

విపత్తులు జరిగే సమయంలలో వెంటనే స్పందించటానికి వీలుగా స్థానిక సమాచార కేంద్రాన్ని వాటి సిబ్బందిని ఏర్పరచుకొనటం.

ఫలవంతమైన అత్యవసర స్పందన అనేది అన్ని శాఖలు అన్ని వర్గాలు తీసుకునే చర్యలపై ఆధారపడి ఉంటుంది. సమన్వయం అనేది పరస్పర నమ్మకం, అత్యవసర సరిస్థితుల్లో స్పందన బట్టి పాల్గొన్న ప్రజలు, విపత్తు బారిన పడిన ప్రజలు, సముదాయ ఆధారిత వ్యవస్థలు, సైనిక, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల (ఎన్‌జిఓలు) సహకారం మరియు వనరులు సమీకరణ చర్యలపై ఆధారపడి ఉంటుంది.

గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు ఏ విపత్తు ఎంత మేరకు నష్టం కలిగిస్తుంతో మరియు ఏ ఏ ప్రాంతాలలోని ఏ విసత్తులకు గురి కాగలవో అని గ్రామాల వారీగా అంచనా వేయాలి. అంచనాను ఈ క్రింది వాటి ఆధారంగా చేయాలి.

ముందుగా ప్రజలు ఎదుర్కొంటున్న విపత్తుల లక్షణాలు, తీవ్రత ఎంత దూరం మరియు ఎంత కాలం వరకు విస్తరిస్తున్నదీ గుర్తించాలి.

తరచుగా ఏయే ప్రాంతాల్లోని ప్రజలు ఏయే విపత్తులకు

ఆరోగ్య, రక్షణ అవసరాల గురించి ఆలోచించాలి. వరద నీటిని తాకినట్లైతే తరచు చేతులను సబ్బు, శుభ్రమైన నీటితో కడుక్కోవాలి. వరద నీరు తగిలిన ఆహార పదార్ధాలను పారవేయటం.

ఇంటిని వదలి వెళ్ళవల్సివస్తే అన్ని బయటి తలుపులు. కిటికీలు మూసితాళం వేసి వెళ్ళటం

ప్రమాదకరమైన కాలుష్యాన్ని అరికట్టాలి. క్రిమిసంహారకాలు నీటిలో కలపకుండా చూడటం.

వరద సమయంలో ఆ ప్రాంతాన్ని వదిలి మెట్ట ప్రాంతంలోని షెల్టరుకు వీలైన

పశువులను, చరాస్థులను, వస్తువులను, వాహనాలను తీసుకొని వెళ్ళి ఉండటం అనేది శ్రేష్ఠమైన రక్షణ పద్ధతి.

వరద నీటితో జీవనాన్ని అలవాటుగా పాటించటం.

**వరద సమయంలో చేయదగిన పనులు:**

వరదకు సంబంధించిన హెచ్చరికలు, సలహాల కోసం స్థానిక రేడియో వింటూ ఉండాలి.

విద్యుత్ పరికరాలన్నింటిని కనెక్షన్ తీసివేయాలి.

విద్యుత్, గ్యాస్ స్టవ్‌లను ఇంటిని విడిచి వెళ్ళెముందు ఆపివేయాలి.

వాహనాలు, పరికరాలు, చెత్త , రసాయనాలు మొదలైన వాటిని ఎత్తైన ప్రాంతంలో పెట్టాలి.

**చేయకూడని పనులు:**

పిల్లలను వరద నీటిలో గాని, వరద నీటి వద్ద గాని ఆడుకోనివ్వరాదు. వరద ముంపు పరిసర ప్రాంతలలో తిరగనివ్వరాదు, వాహనాలను నడుపరాదు.

వరద నీటికి గురైన ఆహార పదార్ధాలను తినకూడదు.

తెలియని లోతు, ప్రవాహ వేగం గల వరద నీటిలో వాహనాలను నడుపవద్దు.

**వరద యాజమాన్య పద్ధతులు వాటి వివరాలు:**

వరద నీటి నిల్వల కోసం వరద నీటిని అదుపు చేసే రిజర్వాయర్లు.

నది యొక్క వరద నీటి పారుదల కొరకు కాల్వలను అభివృద్ధి

గురవుతున్నారు అన్న విషయాన్ని గుర్తించాలి.

ఏ రకమైన విపత్తుల్లోని మౌలిక సదుపాయాలు, ఇళ్ళు దెబ్బతింటున్నాయో గుర్తించాలి.

విపత్తు ప్రభావానికి గురికాని అంశాలను కూడా గుర్తించాలి.

**వనరుల గురించి అంచనా**

ప్రస్తుతం గ్రామంలో వున్న వనరుల గురించిన అంచనా.

విపత్తు సంసిద్ధతకు కావలసిన వనరుల గురించిన అంచనా.

విపత్తు నిర్వహణ మరియు ఉపశమన చర్యలకు కావలసిన వనరుల గురించి అంచనా వేయటం. ప్రణాళికను తయారు చేయటం.

విపత్తులలో సహాయం, సమన్వయాలు సాధించటానికి కావలసిన యంత్రాంగం.

**సంసిద్ధత ప్రణాళిక రూపకల్పన చేయటం**

విపత్తుల నిర్వహణలో పని చేసే వారికి సంసిద్ధత ప్రణాళిక ఉపయోగకరంగా ఉంటుంది. అసలు ప్రణాళిక లేకపోయినట్లయితే ఏమి చేయాలి అనే విషయంపై స్పష్టత వుండదు. కాబట్టి ఒక ప్రణాళికను తయారు చేసుకోవాలి.

విపత్తు సంసిద్ధత ప్రణాళిక అనేది వ్యవస్థాపకమైన వనరులను గుర్తించటం, చట్టాలను మరియు వివరాలను రూపొందించటం, నిర్ధారించిన విధులు మరియు బాధ్యతలు సకాలంలో కట్టుదిట్టంగా అమలు చేయటం ఫలవంతమైన అత్యవసర స్పందనలతో కూడినది.

సంస్థాగత యంత్రాంగం

రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ కొరకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేయబడినది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు మరియు విపత్తు నిర్వహణలో పాల్గొనే శాఖల, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, కేంద్ర ప్రభుత్వ అధీనంలోని శాఖల అధికారులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. దీనికి సమావేశకర్త (కన్వీనర్)గా కమీషనర్ విపత్తుల యాజమాన్యం / నిర్వహణ ఉంటారు.

జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన సమన్వయ సంఘం ఉంటుంది. జిల్లా రెవెన్యూ అధికారి దీనికి సమావేశ కర్తగా ఉంటారు. జిల్లాలోని ముఖ్యమైన శాఖల అధికారులు దీనిలో సభ్యులుగా ఉంటారు. అదే విధంగా మండల స్థాయిలో సమన్వయ సంఘం ఉంటుంది.

**స్పందన యంత్రాంగం జిల్లా కంట్రోలు రూమ్**

విపత్తు సమయంలో జిల్లా కంట్రోలు కేంద్రం లేక సెల్ ఒక కేంద్ర బిందువుగా పని చేస్తుంది. జిల్లా కార్యాచరణ ప్రణాళికను అమలు పరచటం దీని ప్రధాన బాధ్యత.

విపత్తుల నిర్వహణకు సంబంధించి అన్ని చర్యలను జిల్లాలో ఈ కేంద్రం పర్యవేక్షించటం, సమన్వయం మరియు సహాయ సహకారాలకు కేంద్రంగా ఉంటుంది. వాటి వివరాలు :



మండల విపత్తుల నిర్వహణకు సంబంధించి కార్యచరణ ప్రణాళికను తయారు చేయడం మరియు పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికను మార్చుకొనుటను పర్యవేక్షిస్తుంది.

మండలంలో వచ్చే విపత్తులకు సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికను తయారు చేసుకొనేలా ప్రోత్సహిస్తుంది.

జిల్లా / మండల/ పంచాయతీ స్థాయి అధికారులకు ఇచ్చే శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది.

వాతావరణ శాఖ నుండి సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ శాఖలలోని అధికారులకు, ప్రజలకు హెచ్చరికలను వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా జారీ చేస్తుంది.

**ప్రభుత్వ విపత్తు సంసిద్ధత చర్యలు**

ముందస్తు హెచ్చరిక వ్యవస్థ

తరలింపు విధానాల ప్రణాళిక

వెతుకుట మరియు రక్షణ

శిబిర నిర్వహణ

ప్రథమ చికిత్స

వార్తా రవాణ వ్యవస్థలు

సహాయక చర్యలు

మానవ హిత సహాయం

విపత్తు నష్టం, వాటి అంచనా

తాత్కాలిక మరమ్మతులు మరియు మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, రోడ్లు మొదలుగునవి యదాస్థితికి తెచ్చుట.

ప్రభుత్వా/ప్రభుత్వేతర సంస్థల మధ్య సమన్వయం, బాధ్యతలు

విపత్తు నిర్వహణలో భాగమైన సింసిద్ధత, ఉపశమనం మరియు నివారణ చర్యలను వివిధ శాఖలు వివిధ విపత్తులలో తీసుకోవల్సిన బాధ్యత ఉన్నది. ప్రభుత్వంలోని ఏ శాఖ విపత్తు ఏర్పడినప్పుడు ఎలాంటి చర్య తీసుకోవాలి. అన్న విషయాలను విపత్తుల నిర్వహణ శాఖ (రెవెన్యూ) మాన్యువల్స్‌లో సవివరంగా తెలియర్చబడినది.

– సిఎంఇడి/టిసిపార్డు

# ఉపాధి హామీ ద్వారా మొక్కల పెంపకం



ప్రతి ఇంటికి వారు కోరిన మొక్కల వివరాలు తెప్పించి ఆ మొక్కలను ప్రతి ఇంటికి అందజేయాలని పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో హరితహారంపై డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు అంశాలపై సలహాలు సూచనలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో ఖాళీ స్థలాల వివరాలు, మొక్కల వివరాలు తెప్పించాలన్నారు. సిఈఓ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేసి మొక్కలు ప్రతి గ్రామ పంచాయితీకి రవాణ చేయించాలి గ్రామంలో ప్రధానమైన ప్రదేశంలో ఈ మొక్కలు సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయితీ పరిధిలోని ఉపాధిహామీ కూలి కుటుంబాలకు ఈ మొక్కలను అలాట్ చేసి వాటి నిర్వహణ చేపట్టేలా చూడాలన్నారు

గ్రామ పంచాయాతీ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు ఇతర కార్యాలయాలలో మొక్కలు పెంపకం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు ఇతర కార్యాలయాలలో మొక్కల పెంపక గ్రామపంచాయితీ ఉపాధి హామీ ద్వారా చేపట్టాలన్నారు. గ్రామ పరిధిలో రోడ్లకు ఇరువైపులా రెండు వరుసలలో మొక్కలు నాటాలని, వాటి నిర్వహణ చేపట్టాలన్నారు. గ్రామంలో దొరికే మురికి దుమ్ము, సర్కార్ కంప చెట్ల కొమ్మలతో కంచె ఏర్పాటు చేయాలన్నారు. స్మృతి వనాల ఏర్పాటు ప్రోత్సహించాలన్నారు. గ్రామ పరిధిలో ఉన్న అందరు ఉద్యోగులు దాదాపు 20 మంది ఉంటారని, వీరందరికి బాధ్యతలు ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయాతీ సర్పంచ్, ఎంపిటిసి, వార్డు మెంటర్లు, ఎన్‌హెచ్‌జి మహిళలు, ఉపాధి కూలీలను సైతం భాగస్వామ్యం చేయాలన్నారు. హరితహారం కార్యాక్రమం ఒక పండుగ వాతావారణంలో మొక్కలు నాటించాలన్నారు. గ్రామ పరిధిలో పరిశ్రమ ఉంటే వారి నుంచి సిఎస్ ఆర్ ద్వారా ట్రీ చేయించాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి దుకాణం నిర్వాహకుడు ఒక చెట్టు దత్తత తీసుకోవాన్నారు. గ్రామ చెరువు గట్లపొడవు ఈత చెట్లు, చెరువు లోపల తుమ్మచెట్లు పెంచాలన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి కొన్ని మొక్కలు వివిధ కారణాల వల్ల చనిపోతే అక్కడ తిరిగి మరో మొక్క నాటాలన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటిన చోట వాటికి నీళ్లు పోయడానికి వీలుగా హౌజ్‌లు, సంపులు నిర్మించాలన్నారు. గ్రామపంచాయితీ పరిధిలోని లే అవుట్‌లో 10 శాతం స్థలాలు గ్రామపంచాయితీ ఆధీనంలో ఉన్నవన్నారు. అలాంటి చోట్ల పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. అవసరమైతే లేఅవుట్ డెవలపర్ల సహాయంతో డ్రిప్ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని లే అవుట్ రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించాలన్నారు. గ్రామంలో అధిక సంఖ్యలో మొక్కలు పెంచితే వారికి వృక్ష మిత్ర హరితహారం అవార్డులు అందజేసి ప్రోత్సహించాలి. అన్ని గ్రామ పంచాయితీల ఆస్తులకు సంబంధిత గ్రామ పంచాయితీ రిజిష్టర్లల్లో వివరాలు పొందుపరచాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకునే విధంగా ప్రజలను చైతన్య పరిచి, బహిరంగ మల విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారులు, డివిజనల్ పంచాయితీ అధికారులు గ్రామ పంచాయితీలకు విడుదలైన నిధులను సక్రమంగా వినియోగించే విధంగా చూడాలన్నారు. ఎక్కడైన నిధుల దుర్వినియోగం జరిగితే శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు గ్రామాలను సందర్శించే తేదీలు ముందుగానే సంబంధిత గ్రామ పంచాయితీ ఈ సమీక్ష సమావేశంలో అనితా రామచంద్రన్, కమిషనర్ రామారావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు

# రావి



Raavi Narayana Reddy.

**తె**లంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటానికి సారథ్యం వహించి, నిజాం రాచరికాన్ని తుదముట్టించడానికి రైతాంగ గెరిల్లా సైనికులకు వెలుగు దారి చూపించిన విప్లవీరుడు రావినారాయణరెడ్డి. ఉద్యమమే ఊపిరిగా సాగిన రావి నారాయణరెడ్డి జీవితం ఈనాటి యువతకు స్ఫూర్తిదాయకం. నీతి, నిజాయితీకి నిలువుటద్దంగా నిరాడంబర జీవితాన్ని గడిపిన కర్మవీరుడు రావి నారాయణ రెడ్డి.

నైజాం సంస్థానంలో జాగీర్దార్లు, దొరలు, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటాన్ని నడిపిన నేత నారాయణరెడ్డి. తెలంగాణ కమ్యూనిస్టు పార్టీలో ఆయనే అగ్ర నాయకుడు. ఆర్థిక, సామాజిక దృక్పథంతో విప్లవాత్మక ఆశయాలతో ముందడుగు వేసిన స్వాతంత్ర్య సమర యోధుడు.

తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగులగొలిపి ఉద్యమోన్ముఖులను చేశాడు ఆయన. తెలంగాణ తేజస్సును ప్రపంచానికి చాటిన మొనగాడు, తెలంగాణను మేలుకొల్పిన రాజకీయ వైతాళికుడు రావి నారాయణరెడ్డి. దేశ రాజకీయ చరిత్రలో నారాయణరెడ్డికి ప్రత్యేక స్థానం ఉన్నది.

నల్గొండ జిల్లా భువనగిరి తాలూకా బొల్లేపల్లి గ్రామంలో 1908 జూన్ 4వ తేదీన రావి నారాయణరెడ్డి జన్మించారు. ఆయన తండ్రి రావి గోపాల్ రెడ్డి, తల్లి వెంకట రామమ్మ. వారిది భూస్వామ్య కుటుంబం. మూడవ తరగతి వరకు రావి నారాయణరెడ్డి స్కూల్‌లో నాలుగవ తరగతి పూర్తి చేశారు. ఆ తరువాత ఆయనను హైదరాబాద్‌లోని రెడ్డి విద్యార్థి వసతి గృహంలో చేర్పించారు. రెడ్డి హాస్టల్‌కు అనుబంధంగా ఉన్న మిడిల్ స్కూల్‌లో ఫస్టు ఫారం చదివారు. చాదర్‌ఘాట్ హైస్కూల్‌లో రెండోఫారం నుంచి ఆరోఫారం(10 తరగతి) వరకు చదివాడు. చాదర్‌ఘాట్ హైస్కూల్‌లో హెచ్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణుడై నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరారు. నిజాం కళాశాలలో ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే మహాత్మ గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, జయప్రకాశ్‌నారాయణ రచనలు చదివి జాతీయ భావాల యెడల ప్రభావితులయ్యారు. రెడ్డి హాస్టల్ నిర్వాహకులు, కొత్వాల్ రాజబహద్దూర్ వెంకట్రామారెడ్డి నారాయణరెడ్డిని ప్రియమైన శిష్యుడిగా, ఆత్మీయుడిగా ఆదరించారు. హైదరాబాద్ సంస్థానంలో ప్రజా పోరాటాల యుగం ప్రారంభానికి ముందే ఆయన కాకినాడ వెళ్ళి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆ ఉత్తేజంతో సొంత బొల్లేపల్లిలో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి, నూలు వడకడం, ఖద్దరు నేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

1993లో హైదరాబాద్‌లో హరిజన సేవా సంఘం ఏర్పడింది. ఈ సంఘానికి రావి నారాయణరెడ్డి కార్యదర్శి. అస్పృశ్యత నివారణ గురించి ప్రచారం చేసి, సహపంక్తి భోజనాలతో ప్రజల చైతన్య, విద్యా వికాసానికి ఆయన పాటుపడ్డారు. 1921లో ఆంధ్రజన సంఘం ఏర్పడింది. అదే సమయంలో విజ్ఞానాభివృద్ధి కోసం గ్రంథాలయోద్యమాలు, రైతుల ఇక్కట్లు తొలగివచడం కోసం రైతు సంఘాలు, వర్తక సంఘాలు ఏర్పడ్డాయి. ఈ సంఘాలన్నింటికీ ఒకే కేంద్ర సంఘం ఉండాలనే సంకల్పంతో 1930 లో ఆంధ్ర మహాసభ ఏర్పడింది. యువ కార్యకర్తగా ఆంధ్ర మహాసభలో చేరిన రావి నారాయణ రెడ్డి మూడు సార్లు మహాసభకు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

1930 లో గాంధీజీ పిలుపు మేరకు శాసనోల్లంఘన ఉద్యమంలో రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి పాల్గొన్నారు. 1934 ఏప్రిల్‌లో మహాత్మా గాంధీ హైదరాబాద్‌కు వచ్చి తిరిగి ఢిల్లీకి వెళ్తున్న సందర్భంలో రావి నారాయణరెడ్డి, ఆయన భార్య సీతాదేవీ కాజీపేట వరకు ఆయన పక్కను కూర్చోని మాట్లాడుతూ ప్రయాణించారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు తీసుకుపొమ్మని కోరుతూ 50 తులాలల బంగారం అమ్మగా ఆనాడు వచ్చిన 1900రూపాయాలను సీతాదేవి గాంధీకి ఇవ్వడంతో పాటు తన చేతికి ఉన్న బంగారు ఉంగరం సైతం విరాళంగా అందజేశారు. సీతాదేవి పూర్తి సహకారంతోనే నారాయణరెడ్డి పోరాట జీవితం ముందుకు సాగింది. 1935లో తెలంగాణలో సత్యాగ్రహం చేయడానికి ముందుకు వచ్చి సుల్తాను బజార్లో సత్యా గ్రహం చేసి ఆయన అరెస్టయ్యారు. 1941లో చిలుకూరులో

జరిగిన 8వ ఆంధ్ర మహాసభకు రావి నారాయణరెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 1944లోభువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభలో రావి నారాయణరెడ్డి రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అతివాదుల అధిక్యాన్ని గమనించిన మితవాదులు మహా సభను బహిష్కరించారు. దీనితో ఆంధ్ర మహా సభ రెండుగా చీలిపోయింది. 1945లో ఖమ్మంలో జరిగిన 12వ ఆంధ్ర మహాసభకు రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో జరిగిన ఈ మహాసభలో పలు సంచలనాత్మకమైన నిర్ణయాలను నాయకులు తీసుకున్నారు. నిజాం ప్రభుత్వ రాక్షస పాలనను అంతం చేయడానికి, ప్రజా ఉద్యమానికి ఈ మహాసభ బీజం వేసింది. 1946 జూలై 4న శాంతియుతంగా ప్రదర్శన జరుపుతున్న ఆంధ్ర మహాసభ కార్యకర్తలపై విసునూరు దేశ్‌ముఖ్ గుండాలు, నిజాం పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఆంధ్ర మహాసభ కార్యకర్త దొడ్డి కొమురయ్య మరణించారు. రజాకార్ల, భూస్వాముల ఆగడాలకు అడుకడకట్ట వేయాలంటే పోరాటం తప్ప మార్గం లేదని, గెరిల్లా యుద్ధాలు ప్రారంభించాలని రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లా రెడ్డి ముఖ్దూం మొహినుద్దీన్‌లు నిర్ణయించారు. 1946-51 వరకు ఈ సాయుధ పోరాటం జరిగింది. రైతుల నుంచి అక్రమంగా భూస్వాములు లాక్కున్న భూములను తిరిగి రైతులు స్వాధీనం చేసుకున్నారు. ఉద్యమనేత రావి నారాయణరెడ్డి తనకున్న 700 ఎకరాల భూమి లో 500 ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారు.

1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అతి పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. 1957లో భువనగిరి నుంచి శాసన సభకు ఎన్నికై ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలను నిర్వహించారు. 1967 నుంచి రావినారాయణరెడ్డి స్వచ్ఛంధంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. 1962లో కూడా తిరిగి భువనగిరి నుంచే శాసనసభకు ఎన్నికయ్యారు. తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘానికి అధ్యక్షులుగా ఉండి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న అనేక మందికి స్వాతంత్ర్య సమరయోధులకు పింఛన్ వచ్చే విధంగా కృషి చేశారు. రాజకీయనాయకులలో చిత్తశుద్ధి, త్యాగం, ప్రజల అభ్యుదయాన్ని కోరిన నీతి, నిజాయితీ కలిగిన మహాపురుషుడు రావి నారాయణరెడ్డి 1991 సెప్టెంబర్ 7వ తేదీన అస్తమించారు. ఆయన మరణానంతరం 1992 ఫిబ్రవరి 25వ తేదీన ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదునిచ్చి గౌరవించింది.

**ఎం.మల్లయ్య, సీనియర్ జర్నలిస్ట్**

# కొత్తగా నియమితులైన తెలంగాణ ఆర్‌డబ్లుఎస్ఎస్ ఇంజనీర్లకు శిక్షణ



తెలంగాణ గ్రామీణ త్రాగునీరు పారిశుద్ధ్య శాఖలో కొత్తగా నియమితులైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లకు 10 రోజుల ఉద్యోగ ప్రారంభ శిక్షణా కార్యక్రమాలు సిపార్డులో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమాన్ని జూలై 14, 2016న తెలంగాణా స్వచ్ఛభారత్ మిషన్ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ.రాములునాయక్ ప్రారంభించారు. త్రాగునీరు, పారిశుద్ధ్య వసతులను మెరుగుపరిచేందుకు తగిన నైపుణ్యాన్ని అలవరుచుకొనేందు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని యువ ఇంజనీర్లను శ్రీరాములునాయక్ ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ఎస్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీమతి వినోభాదేవీ పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం సిపార్డు, నీరు& పారిశుద్ధ్య కేంద్రం వారు నిర్వహించారు.

**- సి.ఎం.పి.**



# సంఖ్య కాదు బ్రతుకు

**దే**శంలో జనాభా పెరుగుదల ఇంతలంతలవుతోంది. ప్రపంచ జనాభాలో చైనా తరువాత రెండవస్థానాన్ని ఆక్రమించిన భారత్ రానున్న రోజుల్లో చైనాను అధిగమించి ముందుకు దూసుకెళ్ళనుందని పలు నివేదికలు వెల్లడిచేస్తున్నాయి. అధిక జనాభా భారత్ పాలిట వరంకంటే శాపంగా మారుతోంది. సువిశాలమైన, భిన్న మతాలు, భిన్నజాతులు కలిగిన భారతావనిలో జనాభాపెరుగుదల అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. పేదరిక నిర్మూలనకు చరమగీతం పాడకపోగా అధిక జనాభాకు కావలసినంత ఉద్యోగావకాశాలు కల్పించలేక నిరుద్యోగ సమస్యను జటిలం చేస్తున్నది. దేశంలో గ్రామీణ జనాభా అధికంగా వలస బాటపట్టి నగరాలను ముంచెత్తుతుంటే 2050 నాటికి మూడింట రెండొంతుల జనాభా నగరాలను ఆశ్రయించనున్నారని పలు సర్వేలు వెలిబుచ్చుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 121కోట్ల జనాభా కలిగి ఉండి, ప్రపంచ జనాభాలో 17.5 శాతం వాటాను కలిగి ఉన్నది. పెరుగుతున్న జనాభాకు అడ్డుకట్ట వేయడానికి కుటుంబ నియంత్రణ లాంటి పద్ధతులు అవలంభిస్తున్నా,మరణాల రేటు తక్కువగా ఉండడము కూడా అధిక జనాభాకు దోహదపడుతోంది. పెరుగుతున్న జనాభాకు నిరక్ష్యరాస్యులైన జనాభా అధికంగా ఉండడము కూడా కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు సరిపడా అవకాశాలు కల్పించలేకపోతే అశాంతికి కారకులయ్యే ప్రమాదము పొంచి ఉంటుంది. ప్రపంచంలో ఏ దేశంలో లేనన్ని మానవవనరులు అధికంగా మన దేశంలో కలవు. కానీ మానవ వనరుల సద్వినియోగంపైననే దేశపురోభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

దేశంలో ప్రతి నిమిషానికి 29 మంది,గంటకు 1768 మంది,రోజుకు 42,434 మంది, నెలకు 12,73,033 మంది జన్మిస్తుండగా ఇలా సంవత్సరానికి 1,55,31,000 మంది జన్మించి దేశజనాభా పైపైకి ఎగబాకుతోంది. దేశం లోని కొన్ని రాష్ట్రాల జనాభా ప్రపంచంలోని కొన్ని దేశాల జనాభా కంటే అధికంగా కలదు. బీహార్ జనాభా జర్మనీ దేశజనాభాతో సమంగా ఉండగా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ జనాభా వరుసగా మెక్సికో, బ్రెజిల్ దేశాల జనాభాతో పోటీ పడుతున్నాయి. ఇంతటి జనాభా వృద్ధికి అడ్డుకట్టవేయడానికి 1952 నుండి ప్రభుత్వం కుటుంబనియంత్రణ కార్యక్రమంను ప్రారంభించి అమలు చేస్తుండగా సత్ఫలితాలనిస్తోంది. కానీ సువిశాలమైన దేశంలో విభిన్న మతాల ఆచారాలు, సాంప్రదాయాలు,అక్షరాస్యత లేమి, మూఢనమ్మకాలు ఇవన్నీ కలగలిపి జనాభా పెరుగుదలకు కారకులవుతున్నాయి. ప్రభుత్వం జనాభా నియంత్రణ వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూనే, అక్షరాస్యత పెంపుదలకు చర్యలు చేపట్టడం,ఆధునిక వైద్యసేవలను విస్తరించడము వలన మరణాల రేటు తగ్గి, జననాల రేటు పెరిగి జనాభా పెరుగుదల పోగుపడుతోంది. కానీ ఆధునికంగా అభివృద్ధి చెందుతున్న రోజుల్లో అధిక జనాభా వలన కలిగే అనర్ధాలను గుర్తించిన అక్షరాస్యులైన కుటుంబాలు స్వచ్ఛందగా కుటుంబ నియంత్రణను పాటిస్తూ ఒక్కరులేక ఇద్దరు అనే నినాదంను అమలుపరుస్తున్నారు. మరో వైపు ప్రభుత్వాలు కుటుంబనియంత్రణ పద్ధతులను ప్రోత్సహించడం ముఖ్యంగా గ్రామాలల్లో ఉన్న జనాభాకు కుటుంబనియంత్రణ పట్ల ఉన్న అపోహలను తొలగించి సామూహికంగా

కుటుంబనియంత్రణ ఆపరేషన్ ల చేసి వారికి పలు ప్రోత్సాహకాలను ఇవ్వడం,రవాణా భత్యము చెల్లించడము, ఆపరేషన్ చేసుకున్న కుటుంబాలకు నగదు పంపిణీ లాంటి చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. దేశంలో అక్షరాస్యత పెరిగి విద్యావంతులుగా మారిన కుటుంబాలు చిన్నకుటుంబము వలన కలిగే సత్ఫలితాలను గుర్తించి ఇద్దరికంటే ఎక్కువగా జననాల పట్ల అనాసక్తి కలిగి ఉండి దేశ జనాభా పెరుగుదలకు అడ్డుకట్ట వేస్తున్నారు. చిన్న కుటుంబం,చింత లేని కుటుంబం అన్న నినాదంను అక్షరాల పాటిస్తున్నారు. కానీ నేటికీ కొన్ని మారుమూల గ్రామాల్లో ఆచార,సాంప్రదాయాలు,నిరక్షరాస్యత మూలంగా కొంత అధిక జనాభాకు కారణమవుతున్నా, విస్తరిస్తున్న ఆధునిక ప్రచార, ప్రసార మాధ్యమాల వలన విజ్ఞానవంతులుగా మారి ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నారు. ఇలా శరవేగంగా పెరుగుతున్న జనాభాకు అదుపులోకి వస్తుందని భావించినా ఇంకా పలురకాల దుశ్చర్యలకు అదుపులేని జనాభా కారణమవుతోంది.

భారత్ ప్రపంచంలో అత్యధికంగా మానవవనరులు ఉన్న దేశంగా ఖ్యాతి గడించినా వాటిని సద్వినియోగం చేయడంపైననే దేశ ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంది. దేశంలో దాదాపు 121 కోట్ల పైబడిన జనాభాలో 15–59 ఏళ్ళ మధ్య పనిచేసేవారు 62 శాతం ఉండగా,మొత్తం జనాభాలో 25 ఏళ్ళ లోపు జనాభా 54 శాతం పైగా ఉన్నారని పలు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిచేస్తున్నాయి. సమృద్ధిగా ఉన్న మానవవనరులను ఉపయోగించుకోవడంలో వెనుకంజలో ఉంది. ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఇఎఫ్) ఇటీవలవెల్లడించిన మానవమూలధన సూచీలో మొత్తం 130 దేశాల జాబితాలో ఇండియాకు 105వ స్థానం దక్కింది. అధికంగా ఉన్న మానవవనరులు ఎలా నిష్ప్రయోజనంగా ఉన్నాయో అధ్యయనం చాటుతోంది. అధిక జనాభాతో ఎగబాకుతున్నా, నిరుపయోగ జనాభాతో అట్టడుగు స్థాయిలో ఉంది. విద్యాప్రమాణాలు, నైపుణ్యాలు, అయిదు విభిన్న వయో వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల్ని నిశితంగామదింపు చేసి రూపొందించిన ప్రపంచ ఆర్థిక వేదిక నివేదిక రాశి కాదు వాసిని పెంపొందించేలా మానవవనరులకు సానబెట్టాల్సిన ఆవశ్యకతను బట్టబయలు చేసింది. ఫిన్లాండ్, నార్వే, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు తమ మానవవనరులను 85 శాతానికి పైగా వినియోగించుకొని అగ్రస్థానాన్ని చేజిక్కుంచుకున్నాయి. పొరుగుదేశాలైన శ్రీలంక,భూటాన్ మరియు బంగ్లాదేశ్ కంటే వెనుకంజలో ఉండడము యువశక్తి నైపుణ్యాలను రాటుదేలాల్సిన నిజాన్ని బహిర్గతం చేస్తున్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా పట్టభద్రులుగల భారతావనిగా ఖ్యాతి గడించినా నైపుణ్యలేమితో దుష్కీర్తిని మూటకట్టుకొంటోంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యావిధానం నైపుణ్యలేమిగల యువశక్తిని తయారుచేసే కర్మాగారాలుగా మారకుండా విద్యావిధానంలోసమూల మార్పులు తేవాలి. పట్టభద్రులు పట్టాచేత పట్టుకొని పొట్టకూటికోసం పరితపించే పనికిరాని వారిగా మార్చేలా కాకుండా వందకోట్ల జనాభాతలరాతను మార్చే మేలిమియువశక్తిగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వాలు, విద్యాసంస్థలు, స్వచ్ఛందసంస్థలు, మేధావులు, విద్యామార్పుకు అహర్నిశలు శ్రమించే స్వచ్ఛంద అభిలాషకులు తమ కార్యాచరణను వేగవంతము చేయాలి. కోట్లాది జనాభా, కోట్లాది యువజనాభా కలిగి ప్రపంచ దేశాలకు అవకాశాలగనిగా మారుతున్న భారతావని సగర్వంగా తలెత్తుకుని తిరిగేలా యువశక్తి నైపుణ్యాలను మెరుగుపరిచితేనే అంతర్జాతీయంగా అధమస్థానంలో ఉన్న భారత అభివృద్ధి కీర్తిపతాకము నైపుణ్యభారతావనిగా సాకారమవుతూ రాశిలో కాదు వాసిలోనూ అగ్రభాగానికి ఎగబాకుతుంది.

**జూపల్లి హరిప్రసాద్**

**హన్మకొండ, వరంగల్**



### గ్రామాల్లో మొక్కలను సంరక్షించే వారికి

# వృక్షమిత్ర అవార్డులు

**–మంత్రి జూపల్లి కృష్ణారావు**



హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో సంరక్షించే వారికి 'వృక్షమిత్ర' అవార్డులు అందజేసి ప్రోత్సహించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. 13.07.2016న హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారులు, డివిజనల్ పంచాయతీరాజ్ అధికారుల(డీఎల్‌పీవో)లతో హరితహారం, పంచాయతీరాజ్ శాఖలో చేపడుతున్న కార్యక్రమాలపై మంత్రి జూపల్లి సమీక్షాల సమావేశం నిర్వహించారు. జిల్లా పంచాయతీ పరిధిలోని ఖాళీ స్థలాల వివరాలు, అక్కడ నాటాల్సిన మొక్కల వివరాలు తెప్పించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ సీఈవోలు మండలాభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేసి మొక్కలు ప్రతి గ్రామ పంచాయతీకి రవాణా చేయించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిగ్రామంలో మొక్కలు పంపిణిచేసి, నాటిన ప్రతి మొక్కకు సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధిహామీ కూలీ కుటుంబాలకు మొక్కలను అలాట్ చేసి వాటి నిర్వహణ చేపట్టేల చూడాలని మంత్రి జూపల్లి సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు, ఇతర కార్యాలయాలలో మొక్కల పెంపకం పంచాయతీ, ఉపాధిహామీ ద్వారా చేపట్టాలి.స్మృతి వనాల ఏర్పాటును ప్రొత్సహించేందుకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, ఎస్ హెచ్‌జీ మహిళలు, ఉపాధికూలీలను భాగస్వాములను చేసి పండుగా వాతావరణంలో మొక్కలు నాటించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. గ్రామంలోని ప్రతి దుకాణం నిర్వాహకుడు ఒక చెట్టు దత్తత తీసుకోవాలి. గ్రామ చెరువు గట్లపై ఈత చెట్లు, చెరువులోపల తుమ్మచెట్లను పెంచేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థికి కొన్ని మొక్కలు దత్తత ఇచ్చి, వాటిని సంరక్షించుకొనేలా మొక్కలు నాటిన చోట నీళ్లు పోయడానికి వీలుగా హౌజ్‌లు, సంపులు నిర్మించాలని అధికారులకు మంత్రి జూపల్లి సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని లేఅవుట్‌లో 10 శాతం స్థలాలు గ్రామ పంచాయతీ అధీనంలో ఉన్నవని, అలాంటి చోట్ల పెద్ద ఎత్తున మొక్కలు పెంపకం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా ప్రజలను చైతన్య పరిచి బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. ఎక్కడైనా నిధులు దుర్వినియోగం జరిగితే తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు గ్రామాలను సందర్శించే తేదీలను ముందుగానే సంబంధిత గ్రామ పంచాయతీలకు తెలుపాలని జూపల్లి అధికారులకు చెప్పారు. సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, డిప్యూటీ కమిషనర్ రామారావు, వివిధ జిల్లాల పంచాయతీ రాజ్ అధికారులు(డీపీవోలు), డివిజనల్ పంచాయతీరాజ్ అధికారులు (డీఎల్‌పీవో) పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో కృష్ణా పుష్కరాలకు అద్వితీయ ఏర్పాట్లు

క్రిష్ణా పుష్కరాలు ఆగస్టు 12 నుండి ప్రారంభం కాబోతున్నాయి. పుష్కరాల సందర్భంగా 12 రోజులపాటు క్రిష్ణానది తీరమంతా పుష్కర శోభను సంతరించుకోనుంది. అంతకు ముందు 2004 ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు క్రిష్ణా పుష్కరాలు జరిగాయి. గోదావరి పుష్కరాల తరహాలోనే క్రిష్ణా పుష్కరాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. క్రిష్ణా నది పరీవాహక ప్రాంతంలోని దేవాలయాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం రూ. 825 కోట్లు ఖర్చు చేస్తుంది. దాదాపు రూ.212 కోట్లతో నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో 86 పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో 52, నల్లగొండ జిల్లాలో 34 పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నారు.

తెలంగాణలో తొలిసారిగా వస్తున్న క్రిష్ణా పుష్కరాలను అంగరంగ వైభవంగ నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. పుష్కరాలకు సుమారు నాలుగు కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తెలంగాణలోని 10 జిల్లాల భక్తులతో పాటు పొరుదు రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారని భావించి భక్తులు ఇబ్బంది పడని విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. నల్లగొండ జిల్లా మట్టంపల్లి, నాగార్జున సాగర్, వాడపల్లి, అడవీదేవులపల్లితో పాటుగా మహబూబ్ నగర్ జిల్లాలోని నదీ అగ్రహారం, సోమశిల, క్రిష్ణ దత్తాత్రేయ స్వామి, బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, అలంపూర్ జోగులాంబ ఆలయం లాంటి ప్రముఖ దేవాలయాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని భావించి ప్రభుత్వం తగిన రవాణా, వసతి, కనీస సదేపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది.

క్రిష్ణానది మహారాష్ట్ర పశ్చిమ కనుమల్లోని మహామలేశ్వరం కొండల్లో పుట్టి, కర్ణాటక మీదుగా తెలంగాణలోని మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాలలో ప్రవహిస్తూ, గుంటూరు, క్రిష్ణా జిల్లాల మీదుగా ముందుకు సాగి వేణీనదిలో కలిసి క్రిష్ణవేణి అయింది. ఈ అనంత ప్రాణ కోటికి నీరు ప్రాణాధారం. ఏ నాగరికత వృద్ధ చెందినా, ఏ హరిత విప్లవం కొనసాగినా, ఏ సామ్రాజ్యాలు రూపు దిద్దుకున్నా అవన్నీ నదీ తీరాలలోనే జరిగాయి. సింధు నాగరికత, నైలు నాగరికత నదీ తీరాల్లోనే ప్రభవించింది. వ్యవసాయం, వాణిజ్యం, వ్యాపారం, రాకపోకల వంటి మానవ కార్యక్రమాలకు నదేలే ప్రధాన భూమిక వహించాయి. మానవ జీవితం నదీమతల్లికలతో ముడివైచుకొన్నదనటానికి సందేహమక్కల లేదు.



ప్రాణ సంతతికి తీయని నీరందించి, అన్నపానియములిచ్చి, మానవుల జీవన విధానానికి పాదులు తీసినవి నదులే. జీవనదీ ప్రవాహముల వల్లనే విశ్వసృష్టి నిరంతరాయంగా సాగుతున్నదనుట సత్యదూరం కానే కాదు. భారత దేశంలో గంగా, యమున, బ్రహ్మపుత్ర, మహానది, గోదావరి, క్రిష్ణ, కావేరి వంటి జీవనదులు వేదనాదంగా ప్రణవ రూపంగా ప్రవహిస్తూ భూమిని సస్యశ్యామలం చేస్తున్నాయి. నదీ జలాల స్పర్శతో పుడమితల్లి పులకించి, పరవశించి, పచ్చని పైరు, పంటలతో కళకళలాడుతుంది.

దేశంలో సుప్రసిద్ధమైన నదులు 12 ఉన్నాయి.



ఒకొక్క నదికి ఒక సంవత్సరం చొప్పున 12 సంవత్సరాల పాటు పుష్కరపుణ్య కాలం వస్తుంది. ఒక నదికి పుష్కరాలు రావాలంటే 12 సంవత్సరాల కాలం పడుతుంది. అసలీ పుష్కరుడు ఎవరు, అతని చరిత్ర ఏమిటి, అనే విషయాలు తెలుసుకొనేందుకు పురాణాల్లో అనేక విధాలుగా కథనాలు ఉన్నాయి. స్కంద, పద్మ పురాణాల ప్రకారం...పూర్వం తుందిలుడు అనే మహార్షి ఘోర తమస్సు చేస్తున్నాడు. ఆయనకు నదీ జల స్నానం చాల ప్రీతిపాత్రమైంది. క్రమంగా నదులన్ని కలుషితం కావడాన్ని గ్రహించాడు. ఆ కాలుష్యాన్ని పోగొట్టాలని తహతహ చెందాడు. మానవులే నదీ ప్రవాహాలను పాడు చేస్తున్నారని గుర్తించాడు. నదీ సమీప గ్రామస్తులు గ్రామంలోని కల్మషాన్నంతా నదులతో నింపుతున్నారని తెలుసుకొని ఎంతో బాధపడ్డాడు. నదుల పావిత్ర్యం చెడకుండా నిలపాలని నిశ్చయించుకుంటాడు.

తుందితుడు నిష్టాగరిష్టుడై పరమేశ్వరుని దర్శనం కోసం తపస్సు ప్రారంభించాడు. కొంత కాలానికి శంకరుడు ప్రత్యక్షమై అభీష'వరమును వేడుకొమ్మని ఆనతించాడు. అందులకు తుందిలుడు స్వామీ, శంకరా, మీరు అష్టమూర్తులు కలవారు, అందు మీ జలమూర్తిని నాపరమొనర్పవలసింది అని ప్రార్థించాడు. పుష్కరమంటే జలమనే అర్థం కూడా ఉన్నందున జలత్వాన్ని పొందిన తుందిలునకు పుష్కరుడనే పేరు వచ్చిందని పురాణాల్లో పేర్కొన్నారు. ఆకాశం, వాయువు, అగ్ని, జలము, ప్రుథ్వి, సూర్యుడు, చంద్రుడు, పురుషుడనేవి శివుని అష్టమూర్తులు. పరమేశ్వరానుగ్రహంతో మూడున్నర కోట్ల పుణ్యతీర్థాలకు పుష్కరుడు ప్రభువై జలరూపంలో సాక్షాత్తు ఈశ్వరునిలో లీనమై ఈశర్వరత్వం పొందాడని స్కాంద పురాణం, పద్మ పురాణంలో పేర్కొన్నారు. పుష్కరుడు బ్రహ్మదేవునితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం బ్రుహస్పతి ప్రవేశించిన రాశికి అధిష్టానమైన పుణ్యనదికి, మూడున్నర కోట్ల తీర్థాలకు అధిపతి అయిన పుష్కరుడు బ్రహ్మాదులతో కలిసి వస్తాడు. వారితో పాటు ముక్కోటి దేవతలు, పిత్రుదేవతలు, అదే నదిలో ప్రవేశిస్తారు. ఈ 12 రోజులు వారంతా ఆ నదిలోనే ఉంటారు. దీనినే పుష్కర పుణ్యకాలం అంటారు. అప్పుడానదిలో స్నానం చేసినా, తర్పణ, శ్రాద్దాదులు నిర్వహించినా యా కర్మలకు వంద రెట్లు ఎక్కువ ఫలం వస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. స్త్రీ, పురుషులు తాము జన్మించిన నాటి నుండి పుష్కర కాలం వచ్చే నాటికి ఎలాంటి పాపాలు చేసినప్పటికీ పుష్కర స్నానాలతో పాపాలన్ని నశిస్తాయని స్కాంద పురాణం వివరించింది. బ్రుహస్పతి కన్యారాశిలోకి ప్రవేశించినప్పుడు క్రిష్ణా నదికి పుష్కరం వస్తుంది.

**– పి. శంకర్,**
**సీనియర్ జర్నలిస్టు**





# బోనాల సంబురాలు

ఆషాఢమాసం వచ్చిదంటే జంటనగరాలు బోనాల పండుగ వాతావరణంతో కళకళలాడతాయి. హిందూ సంస్కృతికి, మసారస్యానికి ప్రతీక ఈ బోనాల పండుగ. వేసవి ముగిసి వర్షాకాలం ప్రారంభం అయ్యే ఈ కాలంలో కలరా, ప్లేగు వంటి అంటువ్యాధులు వ్యాపించకుండా అమ్మవారికి పసుపు, కుంకుమ, పూలు, నైవేద్యం సమర్పిస్తే అమ్మవారి చల్లని చూపులతో రోగాలు దరిచేరవని, పంటలు బాగా పండి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తారని అందరి విశ్వాసం. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లోనే కాక మిగతా తెలంగాణ ప్రాంతాల్లో కూడా వందల సంవత్సరాల నుండి బోనాల పండుగను సంప్రదాయబద్దంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

గోల్కొండ జగదంబ అమ్మవారి ఆలయంతో పాటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం, లాల్‌దర్వాజా మహేశ్వరి ఆలయాల్లో ఈ బోనాలు ఘనంగా జరుగుతాయి. నెలరోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల సందడితో తెలంగాణ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంటుంది. దుర్గామాతను కాళిగా మహంకాళిగా ఆరాధిస్తారు. మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ వంటి వివిధ గ్రామదేవతలు ఆయా ప్రాంతాలను చల్లగా కాపాడుతారని భక్తితో ఆషాఢంలో మహంకాళి రూపాలైన ఈ దేవతలను ఆరాధిస్తే అన్ని విధాలా శుభాలు కలుగుతాయని భావిస్తారు. వీరికి సోదరుడుగా భావించే పోతరాజు బోనాల పండుగకు రక్షకుడిగా వ్యవహరిస్తాడు. చేతిలో కొరడాతో, ఒంటినిండా పసుపుతో, పంచ ధరించి కాలికి గజ్జలు కట్టుకుని అమ్మవారి భక్తి గీతాలకు, డప్పులమోతలకు అనుగుణంగా పోతరాజులు ఫలహారాల బండ్ల ముందు నృత్యం చేస్తూ ముందు నడుస్తారు. 'అమ్మా బైలెల్లినాదో' అంటూ సాగే జానపద భక్తి గీతాల నడుమ వైవిధ్యభరితమైన పోతరాజుల నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటాయి. మహిళలు పట్టుచీరలు కట్టుకుని ఆభరణాలు మేనునిండా ధరించి బోనాల ఘటాలను నెత్తిన పెట్టుకుని ఊరేగుతూ వచ్చి అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొంటారు. చేతుల్లో వేపమండలు, మొహం నిండా పసుపు, తలపై అందంగా కుంకుమ, పసుపు, పూలు, నైవేద్యంగా బోనం, పైన దీపం పెట్టుకుని మహిళలు నడుస్తుంటే చేతిలో కొరడా ధరించిన పోతరాజులు వివిధ నృత్యగీతాల మధ్య నృత్యం చేస్తూ పండుగ వాతావరణానికి మరింత శోభను కలిగిస్తారు. ప్రతి సంవత్సరం (జూన్-జూలై) ఆషాఢమాసంలో ఆదివారం నాడు నెలరోజుల పాటు ఈ బోనాలు జరుగుతాయి. ఉజ్జయిని మహంకాళి ఆలయంలో నిర్వహించుతారు.

బోనాలు అనే పదం భోజనాలు అనే పదం నుండి ఏర్పడింది. అమ్మవారికి అన్నం, పెరుగు, బెల్లం, నీళ్లు తదితర ఆహార పదార్థాలతో వండిన నైవేద్యాన్ని బోనాలుగా పిలిచే మట్టి లేదా లోహపాత్రలో ఉంచి దానిని పసుపుకుంకుమ వేపమండలు, పూలతో అలంకరించి, తలపై ధరించి ఆలయానికి తీసుకెళ్లి అమ్మవారికి సమర్పిస్తారు. కాకతీయుల కాలంలో గోల్కొండ కోటపై వెలసిన ఎల్లమ్మ ఆ తరువాత జగదాంబగా ప్రసిద్ది చెందింది. కాకతీయుల తరువాత బహమనీ రాజుల కాలంలో ఈ ఆలయానికి ఆలనాపాలనా కరువైంది. కులీకుతుబ్‌షా అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయం ఎదురుగా దర్బారు హాలును నిర్మించారు. దర్బారుకు వచ్చి వెళ్లే ముందు అప్పటి పాదుషాలు, ఉన్నతోద్యోగులు అమ్మవారి ఆశీర్వాదం పొందిన తరువాత రాజవ్యవహారాలను ప్రారంభించేవారు. అబ్దుల్‌హసన్ తానీషా కాలంలో ప్రధాని, సైనికోద్యోగులుగా బాధ్యతలు నిర్వహించిన అక్కన్న, మాదన్నల కాలంలో జగదాంబ ఆలయాన్ని అభివృద్ధి చేశారు. గోల్కొండ చివరి నవాబు

అబ్దుల్‌హసన్ తానీషా క్రీ.శ.1620 సంవత్సరం నుండి బోనాలను నిర్వహించేవారు.



**ఉజ్జయిని మహంకాళి ఆలయం**

సికింద్రాబాద్‌లో సైనికుడిగా చేసిన సురిటి అప్పయ్య స్థాపించిన ఆలయమే ఉజ్జయిని మహంకాళి ఆలయం. 1813లో అప్పయ్య ఉద్యోగ రీత్యా మధ్యప్రదేశ్‌లో ఉండగా అక్కడ భయంకరమైన కలరా వ్యాపించింది. ఉజ్జయినీ మాతను ప్రార్థించగా కలరా వ్యాధి అంతమైంది. ఆ తరువాత అప్పయ్య సికింద్రాబాద్ చేరుకుని అమ్మవారి శిల్పాన్ని సికింద్రాబాద్‌లో ప్రతిష్ఠించి పూజించేవారు. ఇప్పటికీ అదే ఆచారం కొనసాగుతోంది.

**లాల్‌దర్వాజ మహంకాళి ఆలయం**

1908లో కురిసిన భారీ వర్షాలకు ఉప్పొంగిన మూసీనది వరదల్లో భాగ్యనగరంలో అపారంగా ఆస్తినష్టం జరిగింది. మూసీ నుండి చార్మినార్ దాటి శాలిబండ వరకు వరద ప్రవాహం పెరిగింది. అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ అలీఖాన్ ఆందోళన చెందుతుండగా ప్రధానిగా ఉన్న సర్ దాదా కిషన్ ప్రసాద్ మూసీనది తల్లికి, బంగారు చాటలో పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టువస్త్రాలు సమర్పిస్తే ఉధృత్తి తగ్గుతుందని సూచించారు. అలా మూసీనదిని పూజించగానే వరద ఉధృతి తగ్గింది. లష్కర్ బోనాలుగా ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ఉత్సవాలు జరుగుతాయి. పరిశుభ్రమైన నీటిలో పసుపు కలిపి వేపమండలతో పాటు గర్భగుడి ఎదురుగా ఉన్న మాతంగేశరికి సారెగా సమర్పిస్తారు. పోతరాజుల నృత్యాలతో ఫలహారపు బండ్ల ఊరేగింపు ఉజ్జయినీ మహంకాళి ఆలయం వరకు సాగుతాయి. బండ్లను రంగురంగు విద్యుదీపాలు, పుష్పాలతో ప్రభలతో అలంకరిస్తారు. ఒళ్లంతా పసుపు పూసుకొని పూలహారం చేతిలో తంబుర ధరించిన మహిళ రంగం చెబుతుంది. అమ్మవారి విగ్రహానికి ఎదురుగా ఉన్న మాతంగేశ్వరి ఆలయం వద్ద ఒక పచ్చికుండపై ఆమె నిలబడి అమ్మవారి కళను ఆవహింపజేసుకొని దేశంలో జరిగే, జరగబోయే వివిధ భవిష్యత్ పరిణామాలు, పరిష్కారాలను వివరిస్తుంది. దీనిని అమ్మవారి వాక్కుగా భావిస్తారు. వీటిని వినేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తారు. తరువాత అమ్మవారిని ఏనుగుపై ఊరేగింపుగా మేళతాళాల మధ్య సికింద్రాబాద్ పురవీధుల్లో ఊరేగిస్తారు. కలశస్థాపనతో ప్రారంభమైన బోనాలు పండుగ రంగం, ఊరేగింపు, ఘటాల నిమజ్జనాలతో ముగుస్తుంది. సికింద్రాబాద్ ఉజ్జయిని అమ్మవారితో పాటు, సికింద్రాబాద్‌లోని పలు ఆలయాల్లో ఘటాల ఎదుర్కోలు ప్రారంభమౌతుంది. సోమసుందరం వీధిలోని ముత్యాలమ్మ, రెజిమెంటర్ బజారులోని ఓరుగంటి ఎల్లమ్మ, గండి మైసమ్మ, సెకండ్‌బజారులోని పీనుగలమల్లన, ఆర్‌పి రోడ్‌లోని మాపురాల పెద్దమ్మ, కమ్మరిగూడ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయాల్లో ఘటాల ఎదుర్కోలు జరుగుతుంది. దీంతో లష్కర్‌బోనాల కళ వస్తుంది. పాతబస్తీలో లాల్‌దర్వాజా, గౌలిపురా, ఉప్పుగూడ, సుల్తాన్‌షాహి, చాంద్రాయణగుట్ట, అలియాబాద్, దూద్‌బౌలి, పురానాపూల్‌లో వివిధ ప్రాంతాలు ఆదివారం బోనాల సంబరాలు అంబరాన్నితాకేలా సంబరంగా జరుగుతాయి. ఎల్లమ్మ తల్లికి బోనాల ప్రారంభంలో చివరి రోజున ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. ఆషాఢమాసం నెలరోజులూ జంటనగరాలు ఈ సంబరాలతో కళకళలాడుతాయి. ఎక్కడ చూసినా భక్తిగీతాలు, బోనాలు, ఊరేగింపులు, పోతరాజుల నృత్యాలతో నూతనోత్సాహం, కొత్తకాంతి, వైభవం సంతరించుకుంటుంది.



– మల్లాది రామలక్ష్మి

# కరీంనగర్ కంఠానానికి
# పచ్చల హరితహారం




కరీంనగర్ జిల్లా ప్రజలు, పాలకులు, ఉద్యోగులు, సమన్వయంతో హరితహార వన మహోత్సంనకు పటిష్ఠ ప్రణాళికతో ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ బూని మొక్కలు నాటే ఉద్యమం నకు శ్రీకారం చుట్టారు.

అటవీ విధానం ప్రకారం 3వ వంతు భూభాగంలో చెట్లు/వనములు ఉండాలి. మన తెలంగాణ రాష్ట్ర వైశాల్యం 1.148 చ॥కీ॥మి ఇందులో అడవులశాతం 25.16% మాత్రమే ఉంది. ఇది కనీసం 33.33% ఉండాలి.

కరీంనగర్ జిల్లా వైశాల్యం 11,823 చ॥కీ॥మి ఇందులో 21.39% మాత్రమే ఉంది 9% కటే ఎక్కువ పెంచుటకు కనీసం 277,018 ఎకరాలలో మొక్కలు నాటి వృక్షాలుగా ఎదిగేలా పట్టుదల తో ప్రతి ఒక్కరు శాద్యత తో చేయుత నందించుట....
"హరిత ఉద్యమం" లో జిల్లా అధికారులందరూ భాగస్వాములు అయినారు.

జిల్లావంతు గా 4 కోట్ల 11 లక్షల మొక్కల నాటుటకు పటిష్ఠమైన ఆచరణ సాధ్యమైన అమలు ప్రణాళికలు సంసిద్ధపరచి సమగ్ర వివరాలు-సమాచారం ప్రతి మండలాలలోని ఏజెన్సీల వివరాలు, నర్సరీ పేరు, స్థలం, గ్రామపంచాయితీల అనుసంధానం, నర్సరీ ఇంచార్జీ పేరు, సెల్ నం.ల తో సహ అధికారులకు ప్రజాప్రతినిధులకు అందజేయటం జరిగినది.

13 నియోజక వర్గాలలో మొక్కలు నాటుటకు నర్సరీలలో ఈ దిగువ విధముగా సంసిద్ధముగా కలవు.

కరీంనగర్ జిల్లాలో నర్సరీలలోని మొక్కలు వివరాలు-2016

| క్ర.సంఖ్య | నియోజకవర్గం | మొక్కల సంఖ్య |
|---|---|---|
| 01. | చోప్పదండి | 32,93,004 |
| 02. | ధర్మపురి | 26,67,511 |
| 03. | హుస్నాభాద్ | 35,74,964 |
| 04. | హుజురాబాద్ | 31,02,085 |
| 05. | జగిత్యాల | 30,18,014 |
| 06. | కరీంనగం | 20,35,052 |
| 07 | కోరుట్ల | 23,13,324 |
| 08 | మానకోదూర్ | 30,60,619 |
| 09 | మంథని | 51,43,636 |
| 10 | పెద్దపల్లి | 26,33,532 |
| 11 | రామగుండం | 27,86, 947 |
| 12 | సిరిసిల | 31,16,548 |
| 13 | వేములవాడ | 25,37,782 |

జిల్లాలో సుమారు 410.62 లక్షల మొక్కలు నాటుటకు బాధ్యతలు గల శాఖలు/ఇతర వివరాల ప్రణాళి పట్టిక జిల్లాలో సుమారు 410.62 లక్షల మొక్కలు నాటుటకు బాధ్యతలు గల శాఖలు/ఇతర వివరాల ప్రణాళి పట్టిక

1 అటవీ శాఖ ద్వారా పెంచవలసిన మొక్కలు : 299.05
(ఎ) సామాజిక వన విభాగము 131.00
(బి) అటవీ శాఖ పశ్చిమ॥ 102.98
(సి) అటవీ శాఖ తూర్పు॥ 65.07

**కరీంనగర్ జిల్లా-నర్సరీలలో లభ్యము లయ్యే మొక్కల రకాలు/వివరాల పట్టిక**

| క్ర.సంఖ్య | మొక్కలు/రకం/పేరు | నాటేవాటిసంఖ్య |
|---|---|---|
| 01 | ఉసిరి | 7,36,067 |
| 02 | సిల్వర్ ఓక్ | 1,02 283 |
| 03 | దానిమ్మ | 9,04, 131 |
| 04 | నిమ్మకాయ | 2,00,787 |
| 05 | బొప్పాయి | 1,86, 537 |

| | | |
|---|---|---|
| 06 | మారేడు | 2,93,088 |
| 07 | సీతాఫలం | 6,57,303 |
| 08 | బోగన్ మిల్లియ | 0,48,610 |
| 09 | బొప్పాయి | 1,86, 537 |
| 10 | మారేడు | 2,93,088 |
| 11 | సీతాఫలం | 6,57,303 |
| 12, | బోగస్ మిల్లియ | 0,48,610 |
| 13 | టెకోమా | 3,04,453 |
| 14 | గన్నేరూ | 0,60,453 |
| 15 | నంది వర్ధనము | 09,500 |
| 16 | పంచగన్నేరు | 0,00,850 |
| 17 | మందారం | 0,82,927 |
| 18 | మల్లెమొక్కలు | 0,27,428 |
| 19 | టేకు | 49,18,958 |
| 20 | ఈత | 10,54,250 |
| 21 | కానుగ | 20,54,240 |
| 22 | పెల్టోఫోరం | 13,66,384 |
| 23 | గూల్ మోహర్ | 13,72,580 |
| 24 | రేల | 01,35,581 |
| 25 | నిద్రగన్నేరు | 15,48,746 |
| 26 | వేప | 23,85,202 |
| 27 | జీప మొక్కలు | 01,43,296 |
| 28 | మునగ | 03,33,105 |
| 29 | కరివేపకు మొక్కలు | 00,02,015 |
| 30 | తోడియా | 01,06,401 |

కరీంనగర్ జిల్లాలలోని వివిధ నర్సరీలలో సుమారు 410.62(లక్షల) మొక్కలు నాటుటకు సంసిద్ధ పరిచి హరితాహార వన మహోత్సవమునకు కరీంనగర్ కంతానానికి పచ్చల హరితాహారం వేయుటకు సంసిద్ధపరిచారు.

**మొక్కలు నాటు విధానము – కొన్ని జాగ్రత్తలు**

అడవి శాఖ అధికారులు–ప్రదర్శన పద్ధతిన అవగాహన కల్పించారు.

మొక్కలు నాటేముందు నేలను గుల్లగా త్రవ్వి ప్రదేశము ను బట్టి 30సెం.×30సెం. లేదా 60×60×60 సెం.మీ గుంతలు నాటేందుకు అధికారుల సలహాలతో అనువుగా త్రొవ్వాలి.

నాటునపుడు సారవంతమైన మట్టి/పశువుల ఎరువులు గుంతల వేయాలి (వేపపిండి/ క్రిమి సంహారక సంచులలో శుద్ధి చేయాలి),

నాటే ముందుగానే గుంత లోపల కొంత వరకు నీరు పోయాలి.

నాటేముందు మట్టి ముద్ద కవరును గట్టిగా అదిమి బ్లేడులో సించి/ కవరును కత్తిరించి మొక్క కాండము మరియు వేరు మధ్య భాగము వరకు భూమిలో పూడ్చి సారవంతమైన మట్టితో దట్టించాలి.

వర్షాలు పడినపుడు కలుపు తీసి కంపోస్టు ఎరువు వేసి ట్రిగార్డులతో సంరక్షణ చర్యలు తప్పక తీసుకోవాలి

భూమిలోని తేమ ఆవిరి కాకుండ మల్చింగ్ (ఎండు ఆకులతో వేయాలి) చేయాలి.

మొక్కలు నాటుటకు అనువైన స్థలాలు వివిధ శాఖల వారిగా ముందుస్తుగా గుర్తించాలి.

అటవీ శాఖ ద్వారా ప్రభుత్వ భూములు, పంచాయితీరాజ్ ద్వారా రహదారులు, మున్సిపాలిటిలు, జిపి భూములు, గ్రామ కంతాలు, ఇళ్ళ సముదాయలు,శ్మశాన వాటికలు, నీటిపారుదల శాఖల ద్వారా వాగులు, కుంటలు, చెరువులు, నదులు, ప్రభుత్వ కార్యకలపాలు, పాఠశాల, ఎ.డబ్ల్యూ, జైళ్ళు, పోలీసు స్టేషన్లు, ఎమ్‌పిడిడి, ఎమ్ఆర్వో, అన్ని శాఖల కార్యలయాలు, దేవాదాయశాఖ గుడులు, గురుద్వారాలు, చర్చ్, మసీద్ మొ॥లగు ఖాళీ ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటి వృక్షాలు పెరిగేలా కృషి చేస్తాం.

రోడ్లకు ఇరువైపుల మొక్కల పెంపకం పిఆర్ లేదా ఆర్ అండ్ బి వారు నిర్దేశించిన హద్దుల ఆవల గుంతలు 0.6మీ×0.6మీ×0.మీ త్రవ్వి నందుకు రూ॥లు 40.32 పైసలు, నాటినందుకు 9.11 పైసలు ఇవ్వబడును,

మొక్కలు 1.5 మీ॥ ఎత్తు కలవి లోతుకు నాటాలి. సపోర్ట్ కర్ర రూ॥లు 6.23 పైసలు ఇవ్వబడును రవాణచార్జీలు. 5 కి.మీ లోపు 1.58 పైసలు ఇస్తారు.

యస్/యస్.టి సన్నకారు, చిన్నకారు రైతులకు పండ్లతోటల పెంపకంనకు 5ఎకరాల లోపు వారికి ఎకరానికి 70 మొక్కలు ఇస్తూ 3సం॥రాలు నిర్వహణ ఖర్చులు ఇస్తారు.

కమ్యూనిటి మొక్కల పెంపకం: గుంత త్రవ్వి నందుకు



17.00 పైసలు, నాటినందుకు 3.55 పైసలు

సపోర్టుకు రూ. 1.16లు రవాణా 5 కి.మీ లోపు 1.42 పైసలు ఇస్తారని అల్లి నీలగిరి మొక్కలు, ఈత మొక్కలు, గృహ ఆవరణలో పెంచుటకు 5-10 మొక్కలు ఇస్తారని పేర్కొంటు మరింత సమాచారం నకు గ్రామంలో ఎఫ్ఎ ను లేదా మండలము ఎపిం లను లేదా యవ్‌పివోల ద్వారా పొందవచ్చునని పేర్కొన్నారు.



పై విధముగా తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకొని విరివిగా వనాలను పెంచాలని కోరురు.

పలువురు ప్రజాప్రతినిధులు తమతమ అభిప్రాయలు వెలిబుచ్చారు.

ప్రతి ఒక్కరు గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని- పంచ భూతాల సమతుల్యతకు ప్రకృతి కి భంగం వాటిల్ల కుండా బాధ్యత వహించాలని పోర్కొన్నారు.

మొక్కలు నాటుటతో పాటు సహజసంపద గల గుట్టలను, (గ్రానైట్స్) గుట్టలపై చెట్లల, పక్షులను, అడవి జంతువులను మనం నాశనం చేయటం ఆపాలి అని తెలిపారు. విఎస్ఎస్ లను బలోపేతం చేయాలి అని తెలిపారు.

ఖనిజ త్రవ్వకాల పేరున, రహదార్ల వెడల్పులు, ప్రాజెక్టలకోసం ఇసుక విచ్చలవిడి వినియోగం, అడవుల నరికి వేతను ఆపాలి. శిక్షలు కఠినతరం చేయాలి. ఇతరులకు కనువిప్పు కల్గించాలి అన్నారు.

వానలు వాపసు రావలంటే..... అడవి ప్రాణులు.. (కోతులు) వాపసు పోవాలంటే అడవులలో మళ్ళి మొక్కలు విరివిగా పెంచాలి.

అని అడ్లీ గ్రామపంచాయతీలు వాల్టా చట్టం 2002 ద్వారా (నీరు, భూమి మరియు వృక్షముల చట్ట 2002 రూల్స్) భూగర్భజలాల పరిరక్షణ, నీరు కలుషితం కాకుండా నివారణ చర్యలు, విచక్షణా రహితంగా ఉమయోగిస్తున్న భూగర్భ జలాలను క్రమబద్ధీకరించాలి.

భారత రాజ్యాంగంలోని 48వ, 51వ అధికారణం ద్వారా దేశంలో, రాష్ట్రంలో అడవులు, వన్యప్రాణులకు భద్రత కల్పించడం ప్రతి ఒక్క దేశ పౌరుడు బాధ్యత తీసుకోవాలి. పొంచి యున్న విపత్తుల(కరువు) నుండి మనల్ని మనమే కాపాడుకోవాలి.

ప్రతి ఒక్కరు తమ జీవితాలలో ముఖ్య తేదీలు (పుట్టినరోజు పెళ్లిరోజు)లో గుర్తుగా మొక్కలు నాటాలి. 100 సంIIరాలు బ్రతికేలా ప్రకృతిని మార్చుదాం అన్నారు.

మహిళ తల్లులు తులసి పూజతో పాటు ప్రతి ఇళ్ల నందనవనంల మారేట్లు పూలమొక్కలు (మల్లే, జాజి,గులాబీలు) పెంచాలి

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఇంటి-ఇంటికి ఇంకుడు గుంతలు, వాటర్ షెడ్లు, చెక్‌డ్యాంలు ఎమ్‌జిఎన్ఆర్ఆజిఎస్ (64 రకాలపనులు) వినియోగించారు.



రాబోయే 3 సంIIరాలకు జిల్లాలో 4 కోట్ల మొక్కలు రాష్ట్రంలో 46 కోట్ల మొక్కలలో ''హరిత హారం'' ఏర్పడి చక్కటి వాతావరణం, చెరువులు పరవళ్ళు తొక్కాలని, కరువులు అన్ని పోయి ప్రతి ఒక్కరికి ఆరుగాలం అందరికీ పని దొరకాలని ఆశిస్తూ... దేశంలో మన తెలంగాణ చరిత్ర నిలిచేలా... అందరం కలిసి కృషిచేస్తాం.... సమన్వయంతో సాధిస్తాం

**కోట.సురేందర్**
**జిల్లా శిక్షణ మేనేజర్**
**కరీంనగర్**



# తయారి పదార్థాల వాడుకను అదుపు చేద్దాం

పట్టణీకరణ వలన ప్రాసెస్ చేయబడ్డ తయారీ చేసి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను వాడకం వలన వాటి గిరాకీ పెరిగింది. సంప్రదాయసిద్ధంగా వండిన వాటిమీద ఇటువంటి వాటిని ఇష్టపడుతున్నారు.

ప్రాసెస్ చేయబడ్డ ఆహార పదార్థాలలో ఇతర పదార్థాలను కలుపుతారు. అదనపు పోషకాలు కలిపితే ప్రాసెస్ చేయబడ్డ ఆహార పదార్థాలు పోషకా దృష్యా సమతుల్యమైనవి కావు.

చక్కెర కూడా ప్రాసెస్ చేయబడ్డ ఆహారమే ఇది కేలరీలను మాత్రమే సమకూరుస్తుంది.

**ప్రాసెస్ చేయబడ్డ ఆహారపదార్థాలు:**

తినడానికి సిద్దమైన రూపంతో కష్టతరమైన గృహస్థాయి పద్దతులను సులభపరచడానికి, సాంకేతికపరమైన మార్పులతో రూపొందించిన ఆహార పదార్థాలను ప్రాసెస్ చేయబడ్డ ఆహార పదార్థాలని అంటారు

**ఉదాహరణ:**

తయారుగా ఉండే రెడీమిక్స్‌లు, తేయతీసివేయబడిన పదార్థాలు, ఉబ్బాలలో నిలువచేసినవి, కన్ఫిక్షనరా మిరాయలు బేకరి, పాల ఉత్పత్తులు మరియు బ్రేక్‌ఫాస్ట్ పుడ్స్ ప్రాసెస్డ్ పదార్థాల తయారికి సాంకేతిక పరిజ్ఞానం యంత్రాలు ఇవన్ని అవసరమవుతాయి. అందుకే అలాంటి ఉత్పత్తులు ఎల్లప్పుడు ఆహార ప్రమాణాలకు సరిపోయే విధంగా ఉండకపోవచ్చు.

జీవనసరళిలో వస్తున్న మార్పులు, ఎక్కువమంది స్త్రీలు ఉద్యోగానికి వెళ్ళవలసిరావటం, చిన్న కుటుంబాల సంఖ్య అధికం కావటం, తక్కువ సమయంలో తయారు ఇటువంటి కారణాల వల్ల ప్రాసెస్డ్ పదార్థాల గిరాకీ పెరిగింది.

**ప్రాసెస్డ్ పదార్థాలు పోషక విలువలు**

ప్రాసెస్ చేయబడ్డ పదార్థాల పోషక విలువలు అవి ప్రాసెస్ చేయబడ్డలేదు. అందులో అదనంగా చేర్చబడిన పోషకాలు ఎంతతరచుగా ఎంత మోతాదులో వాడుతున్నారు అన్న వాటి మీద ఆధారపడి ఉంటాయి. సాధారణంగా ప్రాసెస్డ్ పదార్థాలు రిఫైన్డ్ చేయబడి ఎక్కువగా కొవ్వు, ఉప్పు, చక్కెరలను కలిగి శక్తిని అధికంగా ఇచ్చేవిగా ఉంటాయి ఫైబర్ (పీచు పదార్థము) సూక్ష్మ పోషక పదార్థాలు ఉండవు. అందువలన ఆహారంలో వాటిని ప్రధానమైన అంశాలుగా ఉండడం విషయంలో చాలా జాగ్రత్త వహించవలసి వస్తుంది.

పట్టణాలలో ఉదయం ఫలహారం నిమిత్తము ప్రాసెస్డ్ ఆహారం వాడకం అధికమవుతోంది. సాంప్రదాయ ఆహారంతో పోలిస్తే వాటి ఖరీదు ఎక్కువ. సాంప్రదాయంగా వాడే ఇడ్లీ, దోసె, ఉప్మా, రొట్టె రుచికరంగా ఉండడమే కాక ఎక్కువ పోషకాలు కలిగి ఉంటాయి సులభంగా జీర్ణమవుతాయి.

బియ్యం నుండి తయారైన అటుకులు వంటివి రుచికరంగా ఉండడమేకాక త్వరగా జీర్ణమవుతాయి.






పిల్లలు అధికంగా అభిమానించే చిప్స్, కొనండీలు, పెప్పరమెంట్లు చాకిలెట్లు ఆరోగ్యకరమైన ఆహారంకాదు ఖాళీ కేలరీలు అందించే ఆ ఆహార పదార్థాలలో కృతిమ రంగులు ఇతర అదనపు పదార్థాలు ఉంటాయి వాటిని ఎక్కువగా పోత్సహించకూడదు.

ఇన్‌స్టంట్ ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్, స్ట్రీట్‌ఫుడ్స్ మరియు జంక్‌ఫుడ్స్‌లో గల తేడాలు ఇన్‌స్టంట్ ఫుడ్స్ ఇన్‌స్టంట్ నూడుల్స్, సూప్‌పౌడర్లు కార్న్‌ఫేక్సు ఫాస్ట్‌ఫుడ్స్ తయారుగా ఉన్న పదార్థాలు మాడుల్స్ బర్గర్, మిల్క్‌షెకు, చిప్స్, పిజ్జా, సాండ్‌వెజ్ మొదలగునవి. వాటి నిలవపరిచిన తయారు పద్ధతిని పట్టి ఆహారం కలుషితమమేగ ప్రమాదం ఉంది.

**స్ట్రీట్‌ఫుడ్స్ :** తినడానికి తయారుగా వీధిలో అమ్మబడే ఇడ్లీ, దోశ, ఉప్మా మరియు చాట్ మొ॥ శుభ్రమైన పద్ధతిలో తయారు కానట్టయితే కలుషితమేగ ప్రమాదం కలదు

**జంక్‌ఫుడ్స్:** ఉప్పు చక్కెర క్రొవ్వు మరియు శక్తి అధికంగా ఉండి ఆరోగ్యానికి హానికలిగిస్తాయి.

ఉదా: చాక్లెట్లు, చిప్స్, ఐస్‌క్రీము, ఫ్రెంచ్‌ఫ్రైలు మొ॥

**ప్రాసెస్ చేయబడ్డ ఆహార పదార్థాల వాడుకను ఎందుకు పరిమితం చేయాలి**

తరుచుగా ఇవి వాడడం వల్ల ఆకలి మందగిస్తుంది. పౌష్టికంగా ఉండకపోవడమేకాక ఈ ఆహారపదార్థాలలో తరచు ఇతర ఆహార పదార్థాలు చేయబడి ఉండడంతో, పరిమితికి మించి గ్రహిస్తే ఆరోగ్యంపై చెడుప్రభావాన్ని చూపుతుంది.

జాతీయ స్థాయిలో ఆహారనియమాలను పర్యవేక్షించే అధికారులు ఆ పరిమితులు సందర్భాన్ని బట్టి మారుస్తూ ఉంటారు ప్రాసెస్డ్ పదార్థాల వాడుక ఎక్కువైనపుడు వివిధ రసాయనలను శరీరాన్ని గురిచేసే ప్రమాదాన్ని ఎక్కువ చేస్తాయి.

**చెక్కరను పరిమితంగా ఎందుకు వాడాలి?**

చక్కెర పదార్థాలు స్వాభావికంగా మరియు ఇతర ఆహారపదార్థాలలో ఒక భాగంగా కూడ లభిస్తాయి. పళ్ళు, కూరగాయలు, పాలు, తెనె వంటి పదార్థాలలో చక్కెర సహజంగా ఉంటుంది చక్కెర కలపడం వలన పదార్థాలకు రుచివస్తుంది చాక్‌లెట్లు, జామ్, ఐస్‌క్రీమ్ సాఫ్ట్ పానీయాలు వంటి ప్రాసెస్ చేయబడ్డ పదార్థాలలో చక్కెర ఉంటుంది.

సుక్రిజ్ (రిఫైన్డ్ చేయబడ్డ చక్కెర) సాధారణంగా వాడుకలో ఉండే చక్కెర ఖాళీ కేలరీలు మాత్రమే అందిస్తుంది. కేకులు, పేస్ట్రీలు, మిఠాయిలు రిఫైను ధాన్యాలతో చేయడం వలన క్రొవ్వు, చక్కెర ఎక్కువగా కలిగి ఉంటాయి. అందువలన స్థూలకాయం రక్తంలో తీపి స్థాయి ఎక్కువకావటం జరుగవచ్చు. చాక్‌లెట్లు, తీపివస్తువులు ఎక్కువ తిని పిల్లలకు దంతాలకు సంబంధించిన సమస్యలు ఏర్పడవచ్చు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు :**

సంప్రదాయకంగా ఇళ్ళల్లో తయారు చేయబడ్డ ఆహారాన్ని తీసుకొండి.

భోజన సమాయాలలో ప్రాసెస్ చేయబడ్డ ఆహారాన్ని తినకండి.

ప్రాసెస్డ్ పదార్థాల వాడుకను అదుపు చేయండి ప్రాసెడ్డ్ పదార్థాలవాడుకకు ముందు నిలవచేయదగినకాలం అందులోని పదార్థాల గురించి సమాచారాన్ని గమనించండి.

ప్రాసెస్ చేయబడ్డ కూరగాయలు పళ్ళ తయారీలను తాజా కూరగాయలు పండ్లతో సమానంగా భావించకండి.



# మోడల్ స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రణబ్



పట్టణాభివృద్ధి కోసం స్మార్ట్ సిటీల విధానం తరహాలోనే గ్రామాలను కూడా సౌకర్యవంతంగా తీర్చిదిదేందుకు స్వయంగా రాష్ట్రపతి ప్రణమ్‌ముఖర్జీ 'మోడల్ స్మార్ట్ విలేజ్' అనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఇందుకు హర్యానాలోని ఐదు గ్రామాలను ఎంపిక చేశారు. ఈ విధానం ద్వారా జరిగే అభివృద్ధి కేవలం ఐదు గ్రామాలకే పరిమితం కారాదని, దేశంలోని ఆరు లక్షల గ్రామాలకూ చేరాలన్నారు. హర్యానా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి చౌదరి బీరేంద్రసింగ్ తదితరులతోపాటు ఆ ఐదు గ్రామాల సర్పంచ్‌లను రాష్ట్రపతి భవన్‌కు పిలిచి 'స్మార్ట్ సిటీపై ' చర్చించారు. తెలంగాణ నుంచి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ మాజీ డీన్ ప్రొఫెసర్ వీ. వెంకటరమణ పరిశీలకుడుగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ప్రణబ్‌ముఖర్జీ ప్రసంగిస్తూ తాను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించడం చాలా సంతోషముగా ఉందన్నారు. 'మోడల్ స్మార్ట్ విలేజ్ ' విధానం అమలు చేయనున్న హర్యానాలోని గుర్గావ్ జిల్లా సోనా బ్లాక్ పరిధిలో ఉన్న ధౌలా, అలీపుర్, హరిచంద్‌పూర్, ఫారూక్‌నగర్ బ్లాక్‌లోని తాజనగర్,మెవాత్ జిల్లా నౌ బ్లాక్‌లోని రోజ్‌కామేవ్ గ్రామాల సర్పంచ్‌లతో రాష్ట్రపతి సంభాషించారు.

**పిఐబి**

# ఇందిరాగాంధీ మాతృత్వ సహ్యోగ్‌యోజన

ఈ పథకాన్ని 2010 అక్టోబర్ 53 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. మాత,శిశుసంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. గర్భిణులు, పాలిచ్చేతల్లుల్లో రక్తహీనత,పోషకాహార లోపం సమస్యలను అధిగమించడం ఈ పథకం లక్ష్యం.

ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వమే పూర్తిస్థాయిలో నిధులు అందిస్తుంది. దీని కింద గర్భిణులు,పాలిచ్చేతల్లుల్లో ప్రతి ఒక్కరికీ మూడు దశల్లో మొత్తం రూ.4 వేలు ఇస్తారు. పోస్టాఫీసు లేదా బ్యాంకు ఖాతా దాగదును అందజేస్తారు.

19 ఏండ్లు లేదా ఆ పైనా కలిగిన మహిళలు తొలి రెండు కాన్పులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందవచ్చు. 19 ఏండ్లలోపు వయస్సున్న గర్భిణులు, పాలిచ్చే తల్లులు ఈ పథకానికి అనర్హులు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల్లో పని చేసి మహిళలకు కూడా ఈ పథకం వర్తించదు. వారికి ప్రసూతి సెలవు ఇస్తున్నందున ఈ పథకం నుంచి మినహాయించారు. మహిళ, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఈ పథకం అమలు తీరును పర్యవేక్షిస్తుంది.

గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటండి

**పిఐబి**



# గ్రామీణ వైద్యం స్థితిగతులు

ప్రాణం విలువైనది. దీని కోసం మానవుడు దేనినయినా వదులు కోవడానికి సిద్ధపడుతాడు. ఈ బలహీనతను ఆసరా చేసుకొని అనేక మంది ప్రజలను మోసం చేస్తున్నారు. మన దేశంలో డెబ్బై శాతం మంది ప్రజలు పల్లెల్లోనే జీవిస్తున్నారు. సదుపాయలు పూర్తిగా మాత్రం అందడం లేదు. వైద్యులు పట్టణాలకే పరిమితమై ఉండటం దీనికి ప్రధానమైన కారణం. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సుమారు 800పైనే ఉన్నాయి. వైద్యులు వేతనాలు ఆకర్షణీయంగా లేకపోవడం వంటి కారణాల వల్ల నేడు పల్లెల్లోని వైద్యశాలలు వెలవెలబోతున్నాయి. ఈ కారణంతో ప్రజలు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. సరైన శిక్షణ లేని వైద్యుల వైద్యానికి బలై అనేక ప్రాణాంతక రోగాలబారిన పడుతున్నారు.

దేశం మొత్తం మీద వైద్యానికి అయ్యే ఖర్చులో 80శాతం ఖర్చు ప్రజలు ప్రైవేట్ రంగంపై పెడుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలను, ప్రైవేటు వైద్యశాలలను పరిశీలిస్తే ప్రైవేటు వైద్యశాలలు మనుషుల ప్రాణాలకన్నా డబ్బుకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రభుత్వ వైద్యశాలలు కేవలం సేవా దృక్పథంతో పనిచేస్తున్నప్పటికీ వైద్యుల కొరత, వైద్యుడికి, రోగులకు నిష్పత్తి ఎక్కువగా ఉండటంతో వైద్యులు రోగులపట్ల ఎక్కువ శ్రద్ధ చూపలేకపోతున్నారు. దీంతో ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకే మొగ్గు చూపుతున్నారు. దీనికి మరో కారణం కూడా ఉన్నది. గత ప్రభుత్వాలు పీహెచ్‌సిలకు కావలసిన పరికరాలు, ల్యాబోరేటరీలు, మందులు సరిగా సరఫరా చేయకపోవడం వల్ల వైద్యులు కూడా అసహాయులై చూశారే తప్పా ఏమీ చేయలేకపోయారు. ఈ విషయాన్ని రూరల్ హెల్త్ మిషన్, ప్లానింగ్ కమిషన్ కూడా పేర్కొనడం గమనార్హం దేశంలో ప్రఖ్యాతిగాంచిన ఢిల్లీలోని ఎయిమ్స్‌కు రోజుకు దాదాపు 7000మంది రోగులు వస్తున్నారు. వీరేకాక ఎమర్జెన్సీ కేసులు కూడా అధికం. 2008-2009 లెక్కల ప్రకారం మన దేశంలో 388 మెడికల్ కాలేజీలు ఉన్నాయి. (181 ప్రభుత్వ కాలేజీలు, 206 ప్రైవేటు కాలేజీలు) నేడు మన దేశంలో దాదాపు 6,50,000మంది డాక్టర్లు ఉన్నారు. కానీ దురదృష్టకరమేమిటంటే వీరంతా పట్టణాలకే పరిమితం కావడం మూలంగా పల్లెల్లోనూ గిరిజన ప్రాంతాలలోనూ ప్రజలు వైద్య సౌకర్యాలకు నోచుకోవడం లేదు. దీనికి భిన్నంగా కేరళలో మాత్రం అక్కడి పల్లెల్లో పూర్తి వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి. కేరళలో వైద్యులు ప్రజల నిష్పత్తి 1:700 ఇది యూరోపియన్ దేశాలకు సమానమైనది. ఇక్కడ మారుమూల ప్రాంతాలలో గిరజన ప్రాంతాలలో కూడా వైద్యులు పనిచేయడానికి ఇష్టపడుతున్నారు. దీనికి కారణం అక్కడి వైద్యులకు





కావలసిన అన్ని సౌకర్యాలు, మందులు, పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండటమే.

ఇక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ విషయానికి వస్తే కేవలం ఒక గంట మాత్రమే అత్యవసర విభాగంలో ఉంచి రోగి ఏ కండీషన్‌లో ఉన్నా ఐసీయూ, ఎంఐసీయూ లేదా క్రిటికల్ కేర్ యూనిట్‌కు కానీ పంపి అక్కడ ట్రీట్‌మెంట్ పేరుతో రోజుల తరబడి అందులో ఉంచి అందినకాడికి పాడు చేశారు. రోగికి జరుగుతున్న వైద్య వివరాలు పరిక్షల వివరాలు కూడా చెప్పకూండా, వారికి ఇష్టం వచ్చినట్లు ప్రయోగాలు చేస్తున్నారు. ఈ విభాగాలలో ఉంచినందుకు జిల్లా స్థాయి వైద్య శాలల్లో రోజుకు ఐదు వేల నుంచి పది వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున చార్జీలు వసూలు చేస్తున్నప్పటికీ ఈ విభాగాలలో కనీస సంఖ్యలో డాక్టర్లు కానీ నర్సులు కానీ లేకపోడం శోచనీయం యాజమాన్యాల నిర్లక్ష్యాలతో ప్రజలు ఇటు ప్రాణాలతో పాటు డబ్బునూ పోగొట్టుకుంటూన్నారు.

ఇక ఈ హాస్పిటల్స్‌లో జరిపే ఆపరేషన్ల విషయానికి వస్తే అసలు ఫుల్‌టైం సర్జన్‌లు హాస్పిటల్‌లో ఉండరు. ఆపరేషన్ సమయానికి హడావుడిగా వచ్చి ఆపరేషన్లు చేసి తమ స్వంత హాస్పిటల్స్‌కు వెళ్లిపోతారు. అందరికీ తెలియని విషయం ఒకటుంది. అదేమంటే అనస్థీషియా డాక్టర్లు నిబంధనల ప్రకారం పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలి. కానీ ఈ నిబంధన చాలా హాస్పిటల్స్ పాటించవు. దీని కారణంగానే చాలామంది రోగులు చనిపోతున్నారు. ఇక ఆపరేషన్ అసిస్టెంట్స్ విషాయానికొస్తే ఎక్కువ శాతం 10వ తరగతి లేదా ఇంటర్ చదివినవారే. వీరి పని సర్జన్ వచ్చేసరికి పేషెంట్‌ను ఓపెన్ చేసి ఉంచితే అతను వచ్చి ఆపరేషన్ చేసి పోతాడు. తిరిగి క్లోజ్ చేసి కుట్లువేసేది వీళ్లే అంటే రోగుల ప్రాణాలకు హాస్పిటల్స్ ఎంత విలువనిస్తున్నాయో దీన్ని చూస్తే అర్థమవుతున్నది.

వీటన్నింటిని సరిచేయడానికి మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనేక మార్గదర్శకాలు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా అనేక చట్టాలు చేసింది. కానీ ఇవేవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ గ్లోబలైజేషన్ కాలంలో ప్రపంచం మొత్తం కుగ్రామంగా మారిందని మనం భావిస్తున్నాం. కానీ ప్రజలకు కావలసిన ప్రాథమిక అవసరమైన వైద్యం, మాత్రం అందనంత దూరంలో ఉన్నది. నేడు పిజ్జా కావాలంటే గంటలోపే అందుకునే అవకాశం ఉన్నది. కానీ సామాన్యుడు వైద్య సేవలు అందుకోవాలంటే మాత్రం ఎంత ఆలస్యమైనా ఓపికగా వేచి చూడవలసిందే.

ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కార్పొరేట్ హాస్పిటల్స్ నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించకపోతే పేద ప్రజలు ప్రాణాలు మార్కెట్లో దొరికే టీకన్నా చవకగా మారే ప్రమాదమున్నది. అరవై ఏళ్ల తర్వాత తెలంగాణ ఆవిర్భవించింది. కనీసం ఇప్పుడైనా ఉన్న చట్టాలను కచ్చితంగా ఆ ప్రభుత్వం అమలు చేయాలి ముఖ్యంగా

1. పేషెంట్ల హక్కులను హాస్పిటల్ ముందు బోర్డు పెట్టాలి.
2. పని చేసే ప్రతీ వైద్యుడి పేరు, విద్యార్హత, ఐడీ అతడి వేసుకున్న షర్ట్‌కు పిన్ చేయాలి.
3. స్టాఫ్ నర్సుపేరు, విద్యార్హత, ఒక వేళ నర్సు స్టూడెంట్ అయితే ఇయర్ పేర్కొనాలి.
4. పేషెంట్‌ను డిశ్చార్జ్ చేసే సమయంలో అతడు హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన నాటి నుంచి డిశ్చార్జ్ అయ్యే నాటి వరకు జరిగిన ట్రీట్‌మెంట్ (కేస్ షీట్) జీరాక్స్ కాపీ, ఇన్వెస్టిగేషన్ రిపోర్టులను డిశ్చార్జ్ సమ్మరీతో జతచేసి అందజేయాలి.
5. రోగికి అయిన మొత్తం ఖర్చు వివరాలను (ఆరోగ్య శ్రీ, ఇన్స్యూరెన్స్ లబ్ధిదారులకు) తప్పని సరిగా ఒక కాపీ ఇవ్వాలి.
6. జిల్లా స్థాయిలో కార్పొరేట్ వైద్యశాలలను మానిటర్ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రజలకు ఆరోగ్యశ్రీ పథకాన్ని గురించి పూర్తి అవగాహన కల్పించాలి గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా సుఖ:సంతోషాలతో జీవించినప్పుడే దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి.

**బి.సతీష్, జర్నలిస్టు**



# హరిత హారం ప్రాముఖ్యత - యువత బాధ్యత

ప్రస్తుత సరళిలోనే మన భూగోళం వెడెకుత్తూ వాతావరణ మార్పులు పెరిగిపోతూ భవిష్యత్ దశాబ్దాలలో బ్రతుకు దుర్భరమై మానవునితో పాటు వివిధ రకాల జీవరాశుల మనుగడకే ముప్పు వస్తుందని ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఇలా జరగడానికి ముఖ్యకారణం గ్రీన్‌హౌజ్ వాయువులు పర్యావరణంలోకి అధికంగా చేరుకోవడమేనని వారు నిర్ధారిస్తున్నారు. ఈ పరిస్థితికి దారితీసినట్లుగా శాస్త్రజ్ఞులు పేర్కొంటున్న అంశాలలో అడవులు తరుగుదలతో పాటు చెట్లు నరికివేయడం ప్రధానకారణం. ఫలితంగా పీల్చుకోవడానికి స్వచ్ఛమైన గాలి కరువైయింది. కాలుష్యం ఆరోగ్యానికి చిల్లులుపెడుతుంది. వాతావరణ మనుగడకు ప్రమాదం ఏర్పడుతుంది. రానున్న రోజుల్లో మానవుడు స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడానికి ఆక్సిజన్ సిలిండర్లే దిక్కని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాలుష్య ప్రభావాన్ని చూస్తే ఇది నిజం కాబోతుందేమో అనిపిస్తుంది.

మానవ మనుగడకు జీవనధారం సహజ సంపదలైన భూమి, నీరు, గాలి, పచ్చని చెట్లు, వాతావరణం, సహజపంటలు, కాగా ఒక వైపు సహజ సంపదను కోల్పోతున్న సమాజం మరోవైపు కాలుష్యానికి గురి అవుతుంది. కాబట్టి భూమిపై సృష్టించబడిన సహజవనరుల్లో ప్రధానమైనది. వృక్ష సంపద అడవులలో వృక్షాలను నరికివేయడం వలన వృక్ష సంపద నానాటికీ హరిస్తుంది. దీని వలన పర్యావరణం క్షీణిస్తూ వర్షాలకు ప్రాణవాయువుకు అంతరాయం కలిగి ఉష్ణోగ్రతల ప్రభావం భూమిపై పడి దుష్పరిణాలు కలిగిస్తున్నాయి. ఓజోన్‌పొర దెబ్బతినడం వలన తీక్షణమైన వేడి సకల జీవరాశులు నాశనానికి గురవుతున్నాయి. అందువల్ల అడవులను కాపాడుకుని చెట్లను నాటి వృక్ష సంపదను పెంపొందించుకొనే విధంగా ప్రజలను ప్రోత్సహించవలసి వుంది. అందువల్ల పక్కాప్రణాళికతో రెండవ విడత తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించింది. మొదటవిడత 16 కోట్ల మొక్కలు నాటిన ప్రభుత్వం ప్రస్తుత సంవత్సరం వర్షాలు విస్తారంగా కురుస్తాయనే భావనతో దాదాపు 40 కోట్లకు పైగా మొక్కలు నాటాలని ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అందుకు అటవీ గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ద్వారా 4,213 నర్సరీలలో ఈ సంవత్సరం 46 కోట్ల మొక్కలను సిద్ధం చేసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 40 లక్షలు, ప్రతి గ్రామ పంచాయతీలో 40 వేల మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకుంటుంది. తద్వారా రాష్ట్రంలో 33 శాతం పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ప్రజలు మెరుగైన జీవనానికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తుంది.



ఈ తరుణంలో హరితహారం కార్యక్రమం ప్రభుత్వం ఒక ప్రజా ఉద్యమంలా ప్రారంభించింది. ఇంటింటికి 10 మొక్కలు నాటాలని సూచించింది. అదే విధంగా నాటిన మొక్కలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని సూచించింది. ఆరు నెలల తరువాత మొక్కల ఎదుగుదలపై ప్రత్యేకంగా సర్వే చేయించాలని నిర్ణయించింది. ఒక్క మొక్క పెరగకపోయినా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకుంది. అదే విధంగా మొక్కలు బాగా పెంచిన వారికి అవార్డులు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని నిర్ణయించింది. పాఠశాలలో మొక్కలు పెంచడంలో తరగతులకు మధ్య పోటీ పెట్టాలని మొక్కలను బాగా పెంచిన తరగతులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాలని స్కూలు యాజమాన్యాలకు సూచించింది. అదే విధంగా మొక్కలను సంరక్షిస్తూ పచ్చదనం పెంచే పట్టణ, నగర పాలక సంస్థలకు, కాలనీ సంఘాలకు అవార్డులివ్వాలని నిర్ణయించింది.



**హరితహారంలో యువత పాత్ర:**

పచ్చదనాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వంతో పాటు యువత కూడా నడుంబిగించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది.

- మొక్కలు నాటుటకు గ్రామాల్లో యువకులు అందరూ సమిష్టిగా విధివిధానాలను రూపొందించుకోవాలి.
- యువకులు అందరూ తమ తమ గ్రామ, పట్టణాల్లో ప్రజలకు మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించాలి.
- మొదటగా మొక్కలు గ్రామాల్లో ఎక్కడక్కెడ నాటాలో గుర్తించాలి.
- ప్రభుత్వ సహాయంతో మొక్కలను తెచ్చి గ్రామాల్లో నాటాలి.
- వ్యవసాయ శాఖ రూపొందించిన (మొక్కలు పెంచుటకై) విధివిధానాలను పాటించాలి.
- గ్రామాలలో ప్రతి ఇంటింటికి వెళ్లి ఒక్కో ఇంటికీ కొన్ని మొక్కలు పంపిణీ చేసి వాటి సంరక్షించే బాధ్యత ఆ ఇంటిలో వారికి అప్పజెప్పాలి.
- గ్రామపంచాయతీ పరిధిలో వున్న ఖాళీస్థలంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ గ్రామంలో యువత అందిపుచ్చుకోవాలి.
- గ్రామంలో వున్న పాఠశాల ఆవరణలో మొక్కలు ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో నాటించి వాటి సంరక్షణ విద్యార్థులకు అప్పజెప్పాలి.
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం గూర్చి ప్రజల్లో అవగాహన కల్పించాలి.
- గ్రామంలో యువకులు అంతా హరిత కమిటీలుగా ఏర్పడి నాటిన మొక్కలు సంరక్షణకై బాధ్యత తీసుకోవాలి.
- యువకులు అంతా గ్రామంలోని ఇంటింటికి తిరిగి హరితహారం యొక్క గొప్పతనం గూర్చి దాని వల్ల గ్రామానికి, రాష్ట్రానికి, ఆపై దేశానికి జరిగే మేలు గూర్చి వివరించాలి.
- గ్రామం వారిగా ఏఏ మొక్కలు ఎక్కడెక్కడ నాటాలో కార్యచరణ వేసుకోవడం.
- రహదారులకు ఇరువైపులా, పబ్లిక్ స్థలాల్లో, ఇళ్ళల్లో, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలలో టేకు, ఈత, పండ్లు, నీడనిచ్చే మొక్కలు నాటుకోవాలి.
- నాటిన ప్రతి మొక్క చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రతి పాఠశాల, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలో పెద్దఎత్తున మొక్కలు నాటాలి. అందుకు గ్రామ కార్యదర్శి సహాయం తీసుకోవాలి.
- గ్రామంలో యువకులంతా ఆ గ్రామంలో వున్న స్వయం సహాయక సంఘాల వారిని కలిసి వారికి కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలి.
- ఒక్కో గ్రూపునకు కొన్ని మొక్కలు సంరక్షణ బాధ్యత అప్పగించాలి.
- అదే విధంగా గ్రామంలో యువకులంతా వారి వారి చదువుతున్న కళాశాల ప్రాంగణంలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించాలి.

ఈ విధంగా పరిసరాలు, మన చుట్టూ ఉండే ప్రాంతాలు పచ్చగా వుండాలని అందరం కోరుకుందాం. అడవులను నరికి పచ్చదనాన్ని మాయం చేస్తే ఎదురవుతున్న పరిస్థితులు అందరం తెలుసుకుందాం, పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు క్రమం తప్పకుండా వీడిస్తున్న కరువుకాటకాల నుండి బయటపడదాం. పచ్చదనం యొక్క ప్రాధాన్యాన్ని అందరూ గుర్తిద్దాం. దీంతో అంతటా పచ్చదనం పెంచేందుకు కృషి చేద్దాం. హరితహారం లాంటి కార్యక్రమాలు అందరం ప్రోత్సహిద్దాం.

**– ఎం.ప్రదీప్‌కుమార్,**
**రీసెర్చ్ అసోసియేట్, టిసిపార్డ్**

# తెలంగాణకు హరితహారంలో స్థానిక సంస్థల పాత్ర

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌ॥ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు పర్యావరణ పరిరక్షణకు తెలంగాణకు హరితహారం కార్యక్రమం రూపొందించడమైనది. దీనిలో ప్రస్తుతం తెలంగాణ నందు 24% అటవీ ప్రాంతం కలదు. దీనిని జాతీయ అటవీ విధానం ప్రకారం 33% ఉండటం అనివార్యం.




నేడు విచక్షణ రహితంగా అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, పారిశ్రామికీకరణ, నగరీకరణ, భారీ ప్రాజెక్టుల నిర్మాణం వలన అటవీ ప్రాంతం తగ్గిపోతున్నది. అటవీ విస్తరణం పెంచడానికి గౌ॥ముఖ్యమంత్రి తెలంగాణకు హరితహారంను రూపొంచడమైనది. దీని యందు 5 సం॥లకు 230 కోట్లు చెట్లు నాటడం. అటవీ ప్రాంతాలలో 100 కోట్లు, సామాజిక అటవీశాఖ ద్వారా 120 కోట్లు, హెచ్.ఎమ్.డి.ఏ. ప్రాంతాలలో 10 కోట్లు చెట్లు నాటడం రాష్ట్రంను హరిత తెలంగాణ ఆకుపచ్చ తెలంగాణ చేయడం.

తెలంగాణలో ఎటుచూసిన పచ్చదనం కనిపించేలా చేయడంతో ప్రభుత్వం ముందుకు పోతున్నది. ఆకాశం నుంచి చూసిన తెలంగాణ అడవిలా కనిపించాలి. అదేవిధంగా రోడ్లపై ప్రయాణించే వారికి అందమైన ఉద్యానవనాలలో తిరుగుతున్నట్లు అనుభూతిని పొందాలని జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు మరియు పంచాయతీరాజ్ రోడ్డులపై చెట్లను నాటుచున్నారు.

హరితహారం యొక్క ప్రధాన నినాదం కోతులు వాపస్ పోవాలి వానలు వాపస్ రావాలి అని ముఖ్యమంత్రి పేర్కొనడమైనది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సం॥రం రెండవ విడత హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడమైనది. గత సం॥ వర్షాలు కురువక పోవడం, ఉపాధిహామీ సిబ్బంది చేసిన సమ్మె వలన అనుకున్న లక్ష్యం నెరవేరలేకపోయాము. ఈ సం॥ 40 కోట్ల చెట్లు నాటడానికి పకడ్బంది ప్రణాళిక తయారుచేయడమైనది.

**హరితహారం – పంచాయతీ రాజ్ సంస్థలు**

హరితహారం విజయువంతం చేయువలసిన భాద్యత గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌ల పైన ఉన్నది. గ్రామాల్లో ఈ రోజు రైతులు, కూలీలు గ్రామాలలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య కరువు, సాగునీరు, త్రాగునీరు, సకాలంలో వర్షాలు రాకపోవడం, వేసవికాలం నందు అధిక ఉష్ణోగ్రతలకు ప్రధాన కారణం అడవుల నరికివేత, చెట్లు లేకపోవడం. ఈ విషయం గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించి, వారిని హరితహారం నందు భాగస్వాములను చేయ్యాలి. ప్రతి గ్రామంనందు 40,000 చెట్లు నాటించాలి.

గ్రామపంచాయతీ లో 7 రకాల కార్యాచరణ కమిటీలు కలవు. సహజవనరులు నిర్వహణ కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించి. గ్రామంలో గల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బీడుభూములు, పొలంగట్లు, చెరువు, శిఖం రోడ్డులకు ఇరువైపుల ఇంటి పరిసర ప్రాంతాలలో పండ్లు, పూలు, నీడనిచ్చే చెట్లను నాటడానికి కార్యచరణ ప్రణాళిక తయారుచేసుకోవాలి. ప్రభుత్వ నర్సరీల నుంచి చెట్లు తెచ్చుకొని నాటాలి. దీనివలన పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. ప్రభుత్వ భూములు, బీడు భూములు, చెరువు కట్టలు, పాఠశాలల పరిసరాలలో నాటడం వలన ప్రభుత్వ భూములను (ఆక్రమణ) కబ్జా నుండి రక్షించనట్టు అవుతుంది. ఈత చెట్లను చెరువుగట్లపైన నాటితే గీతకార్మికులకు ఉపాధి దొరుకుతుంది.

ఇళ్ల ముందు పండ్ల నిచ్చే చెట్లు నాటడం వలన పోషకాహారం దొరుకుతుంది. టేకుచెట్ల, పొలం గట్లపైన నాటడం వలన ఉపాధి హామీ నందు నిర్వహణ, ఖర్చులు, ఉపాధికూలి. అంతే కాకుండా దీని ద్వారా రైతుకు అదనపు ఆదాయం సమకూరుతుంది. ఈ విషయాలు గ్రామసభల యందు విస్తృతంగా ప్రచారం చేయాలి. దీనికి ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సహకరించి ఒక ప్రజా ఉద్యమంగా నడిపించిన నాడు పర్యావరణ పరిరక్షణతో పాటు హరిత తెలంగాణ సాధించడంతో గౌ॥ముఖ్యమంత్రి గారి స్వప్నం ఫలిస్తుంది.

బి.శేషాద్రి
సెంటర్ హెడ్, సి.డి.పి.& ఏ.

# షెడ్యూల్డు తెగలు - సంస్కృతి, సాంప్రదాయాలు

తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం మరియు మహబూబ్‌నగర్ జిల్లాలలో అనేక రకాల గిరిజన తెగల వారు నివసిస్తున్నారు. వీరు జన జీవన స్రవంతికి చాలా దూరంగా ఉంటూ, ప్రత్యేకమైన జీవన విధానము మరియు సంస్కృతి, సాంప్రదాయాలు కలిగి ఉంటారు. భౌగోళికంగా ధట్టమైన అడవి, పర్వత ప్రాంతాలలో నివసించడం వల్ల వీరు సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందలేక పోతున్నారు.

**గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు :**

సంస్కృతి అంటే జీవన విధానం, ఆట, పాట, వేషం నృత్యం, లాంటివి మాత్రమే కాదు. భాష, సామాజిక వ్యవస్థ, ఆర్థిక విధానాలు, మతం, విద్య ఆహారపు అలవాట్లు మొదలైనవి కూడా ఉంటాయి.

**నృత్యం :**

ఆదిలాబాద్ జిల్లాలోని గుస్సాడీ, పాపికొండల ప్రాంతంలోని కోయ నృత్యం (ఎద్దుకొమ్ముల నృత్యం) ఇంకొన్ని నృత్యాలు డెంసా, రెలారెలా, చాలా ప్రాచుర్యంలోకి ఉంది.

ఈ జిల్లాలో ఆదివాసులు వారి యొక్క పండుగలు వివిధ రకాలుగా జరుపుకుంటారు. ఉదా॥ జంగుబాయి పూజ, భీమల్‌పేన్, ఆకిపేన్ అనేవి ముఖ్యంగా జరుపుకుంటారు. జంగుబాయి దీక్షలు, లింగు దీక్షలు జనవరి నెలలో చాలా పవిత్రంగా జరుపుకుంటారు.

శ్రావణ మాసంలో ప్రతి గ్రామంలోని గిరిజనులు రాత్రంతా భజన కార్యక్రమంలో పాల్గొంటారు. మరియు ఆంద్ సమాజంలో పులాజీ బాబా యొక్క ప్రతి సంవత్సరంలో వార్షికోత్సవాలు జరుపుకుంటారు.

గొండు జాతుల సగలు అంటే ఇంటిపేర్లు, 4 గురు, 5 గురు, 6 గురు, 7 గురు అని నాల్గు సగలు ఉంటాయి. అందులో ఇంటిపేర్లు 7 గురు ద్లోం, 1.మడావి, 2.మర్సుకొల, 3.పంద్రం

భద్రాచలం డివిజన్, కొత్తగూడెం డివిజన్ ప్రాంతము ఎక్కువగా ఆదివాసులు నివాసము కలదు. వీరు ఎక్కువగా అటవీ ప్రాంతముపై ఎక్కువగా ఆధారపడుతూ వ్యవసాయముపై ఆదారపడుచూ అభివృద్ధి చెందే ప్రయత్నం చేయుచున్నారు. వీరు ఎక్కువగా గూడెంలో నివశిస్తు, కోయబాషతోనే రోజువారీ కార్యక్రమము నిర్వహించుచున్నారు. సామాజిక విభజనలో ప్రాంతాల వారీగా విభజించబడినది, గూడెంను గట్ట అనేపదం గిట్టు సరిహద్దు గట్టుగాని, పెండ్లిండు వలికి సరిహద్దులు. గిట్టు అంటే గూడెం వీరు అందరు ఒక కుటుంబముగా నివాసము ఒక గూడెం నుండి మరియొక గూడెం ఒక పర్లాంగు దూరము ఉంటుంది. సర్వసామాన్యముగా ఈ గూడెంల నుండి పెండ్లిండ్లు జరుగుతాయి. ఇండ్ల పేర్లు వాటిని కులం, గోత్రంగా పాటించుటకు ఎక్కువ ప్రయత్నము జరుగుతుంది. వీరు సామాన్యముగా కట్టు, బట్టలు, వీరి తెగల వారిగా గుర్తించవచ్చును. గూడెంను వదలి వెళ్ళిన ఇతర ప్రాంతములలో పెండ్లిడ్లు చేసుకొనుటము జరుగుచున్నది. పెండ్లి చేసుకున్న అమ్మలు భర్త తరపున వారు "బల" కట్టాలి. బలి అంటే మైదాన ప్రాంతము వారే అనికాదు ప్రక్కనున్న గూడెంవారు వచ్చు ఇతర కులమువారు కూడా కావచ్చును. ఓలి అనే తప్పుగా గుర్తించవచ్చును, దీని క్రింద డబ్బులు, లేక మధ్యం మాంసము మొదలైనవి విందుకు కావలసిన వస్తువులు ఇవ్వవలసి యున్నది. ఇట్టి నష్టపరిహారం కార్యక్రమములో గూడెంలోని వారు అందరు పాల్గొంటారు. ఓలి అనేది పెండ్లిండ్లల్లో చాలా ప్రాముఖ్యము.

ఆదివాసి తెగలు వీరి యొక్క వస్త్రాలు, బట్టలు, కట్టుబడుల బట్టి వీరిని గుర్తించవచ్చును. వీరిలో స్త్రీలు కొప్పువేసుకొని చీరలతో గోసీలు ఏర్పాటు చేసుకొని కొంగుతో కనబడతారు. కొందరు రవికలు తొడుగుతారు. కొందరు రవికలు లేకుండా కొంగుతో పూర్తిగా కప్పుకొని వుంటారు. పురుషులు పంచీతో లుంగి కట్టుకొని, లేదా లుంగీలు చుట్టుకొని, బనిస్లు లేదా క్రొత్తగా చొక్కాలు తోడుగుకొని ప్రస్తుతం కనబడుతున్నారు.

వీరిలో దాదాపుగా మేనమామ కూతుళ్ళ, పెద్దలు కుదిర్చిన పెండ్లిడ్లు ఎక్కువ శాతం జరుగుతున్నాయి.

ఒక్కొక్క సందర్భంలో అడవిలో కూలికి వెళ్ళిన కోయవనిత అదే పనికి వచ్చిన ఇతర కులస్తుడైన ఒక అబ్బాయి సంబంధం ఏర్పడింది. అది ప్రేమగా మారి దూరంగా కాపురం పెట్టారు. ఇది తెలిసిన గూడెం పెద్దలు పంచాయతీ పెట్టి ఆమెను వెలివేశారు. తదుపరి కొన్నాళ్ళు తప్పుగా పెట్టి తప్పుక్రింది వస్తువు లేక ధనం జరిమాన విధించటం జరుగును.

ప్రతి గ్రామానికి గూడెం ఒక పెద్దమనిషిగా పిలుస్తారు. పెద్దమనిషి ద్వారా గ్రామములో లేక గూడెంలో పెండ్లిడ్లు, సామాజిక కట్టుబాట్లు నిర్వహించుటకు చూచించుటము జరుగును.

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాల కొండప్రాంతం గిరిజనులు, మైదాన ప్రాంతములో రావడానికి ఇష్టపడరు. మగవాళు ృ అడవీ ప్రాంతములు గల ఆహార యోగ్యమైనవి, ఇద్దరు ముగ్గురు కలిసి ఆహారాన్ని స్వీకరించడం జరుగుతుంది. మరియు వీరు ఎక్కువగా మైదాన ప్రాంతములలో గల సంతలు జరిగే రోజులలో వస్తారు. ప్రస్తుతం ప్రభుత్వము వారు గిరిజనులు అభివృద్ధి చెందుటకు చేపట్టు పనులతో కొద్దిగా నాగరిక అలవాట్లకు లోబడుచున్నారు.

**లంబడి – గిరిజనులు :**

లంబడిలు ఎక్కువగా ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం, డివిజన్‌లో ఎక్కువగా కలరు. పాల్వంచ ఖమ్మం డివిజన్లలో తండాల పూర్వము నుండి ఏర్పాటు చేసుకొని మైదాన ప్రాంతములలో నివాస ప్రాంతాలుగా వుంటున్నారు. వీరి భాషా, దినచర్య కార్యక్రమాలు, కట్టుబాట్లు, ఆదిమ జాతి షెడ్యూల్డు తెగలకు భిన్నముగా కలిగి వుంటారు. ప్రస్తుతం వీరు నాగరికులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారు.

వీరి యొక్క కట్టుబాటులు వేరే విధముగా వుండటము వలన, తండాకు దగ్గరిలో కలవారిలో స్నేహము చేయుట తక్కువ, కొన్ని సంప్రదాయాల అదిమాజాతి వారి కట్టుబాట్లు ఏకీభవించవచ్చును. అడవులలో సంబంధం చాలా తక్కువ లంబడి తెగలలో చాల కలవు. వీరు ఎక్కువగా దగ్గరలో కల తండాల వారిలో పెండ్లిడ్లు నిర్వహించబడుచున్నవి. పెండ్లి అయిన అమ్మాయిలు దాదాపుగా అత్తగారి ఇండ్లలోనే నివాసం, తల్లిగారి ఇంటికి వెళ్ళటము తక్కువ. ప్రత్యేకమైన పెండ్లి బట్టలు ఇతర నాణ్యతలతో చేసిన నాణెములు, రాగి, ఇత్తడి, అల్యూమినియంతో చేయబడిన దండలు ముక్కెరలు, బట్టలతో చేయబడిన వస్తువులు కలిగి వుంటారు. పెండ్లి కార్యక్రమములలో పెండ్లి కొడుకుని ఏడు రోజుల వరకు, కొబ్బరి, బెల్లంతో ఆహారము తినిపిస్తారు. చల్ల నీళ్ళలో స్నానము చేయిస్తారు. దీనివలన మా అమ్మాయిని ఎన్ని కష్టాలు వచ్చినను ఆదుకోగలడు అని నమ్మకము.

ప్రస్తుతం వీరు నాగరికతో అభివృద్ధి పొందుతూ, వ్యవసాయ పనులు నిర్వహించుచున్నారు.

**వీరు కొలిచే కులదేవతలు :- మేరమ్మ సేవాలాల్**

ముత్యాలమ్మ, తుల్జాభవాని, కాళికాదేవి, తదితర దేవతలను కొలుస్తారు. ఈ దేవతలకు దీపావళి, దసరా, ఉగాది సందర్భాలలో ఎవరి వీలును బట్టి వాళ్ళు పండగలు జరుపుకుంటారు. అందరు కుటుంబ సభ్యులను పిలిపించుకొని చాలా గొప్పగా జరుపుతారు. ఒక్కొక్క కుటుంబానికి 2 లేదా 3 మేకలు బలిస్తారు. సేవాలాల్ అనే దేవునికి కానీ తీపి మాత్రమే (నాన్‌వెజ్) చేయరు.

**పిల్లలు పుట్టిన సందర్భంలో : -**

పిల్లలు పుట్టిన సందర్భంలో పుట్టిన చిన్న పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి రోగాలు రాకుండా చిన్న సూదులను వేడి చేసి పొట్టభాగంలో వాతలు పెడతారు. బాలింత అయిన తల్లిని 3 రోజుల తరువాత. (ధళ్వా ధోకాయెర్) అనే చిన్న తతంగం పూర్తి చేస్తారు.

**పిల్లలకు తొట్లలో వేసే కార్యక్రమాన్ని కంది గుగ్గెలు, శెనగ గుగ్గెలు :**

ఉలవ గుగ్గెలపై 50 అడుగులు నడిపించడం జరుగుతుంది. అలా పుట్టుకతంతు ముగుస్తుంది.

**పెళ్ళి సంబంధాలు చూసే క్రమం :-**

పెళ్ళి సంబంధాలు చూసేముందు వాళ్ళను మీ ఇంటిపేరు ఏంటి అని అడుగుతారు. రెండు గ్రూపులుగా రెండు వర్గాలు వుంటాయి.

1) జాత్ 2) భూక్య

జాత్ అనే గ్రూప్‌లో కొన్ని వర్గాలు భూక్యా అనే గ్రూపులు కొన్ని వర్గాలు వుంటాయి. జాత్ వాళ్ళు భూక్య వాళ్ళను వివాహం చేసుకోవచ్చు. అదే గ్రూపులో వున్న వాళ్ళు అదే గ్రూపులో వున్న వర్గాన్ని పెళ్ళి చేసుకోరాదు.

ఉదా :- జాత్ భూక్య

| | |
|---|---|
| మూడావత్ | భావత్ |
| జర్పుల | కౌలావత్ |
| వర్త్యి | రమావత్ |

ఇలా ఇంటి పేర్లు ఉంటాయి.

సంబంధానికి మొదట అబ్బాయి వాళ్ళు అమ్మాయి ఇంటికి వెళ్ళి మాట్లాడాలి. తరువాత మిగతా విషయాలు. మాట్లాడుకుంటారు.

పెళ్ళికి ఒక నెల రోజుల ముందుగానే అబ్బాయి, అమ్మాయి ఇంటికి వెళ్ళాలి. ఇతని యోగ క్షేమాలు అన్ని పెళ్ళి కూతురు ఇంటివాళ్ళు చూడాలి. అలా నెలరోజులు పెళ్ళి కొడుకు వేషంలో ఇంట్లోనే వుండాలి. సంప్రదాయ దుస్తులతోనే వుండాలి. నెలరోజుల పాటు ఆటపాటలతో ఆ ఇంట్లో గడపాలి. బావమర్దులు, బావలు, మరదళ్ళు అతన్ని ఆటపట్టిస్తూ, జిల్లేడు మండలతో కొడుతూ ఆటలు ఆడడం ఒక సంప్రదాయం.

ఇలా చేయడం వల్ల ఆ అమ్మాయిని అర్ధం చేసుకొని ఇంటి పరిసరాలు గమనిస్తూ ఎలాంటి పనిలేకుండా విశ్రాంతి తీసుకొంటూ అత్తగారి గ్రామంలోని పెద్దలతో సంబంధాలు మెరుగుపడి భవిషత్తులో ఎలాంటి అపార్ధాలకు తావు ఇవ్వకుండా వుంటుంది. తనకంటే వయస్సులో పెద్దవాళ్ళు ఎవరు వచ్చిన లేచి నమస్కరించాలి. పెద్దలు కూర్చోమంటేనే కూర్చోవాలి. లేదా అలాగే నిలబడాలి. అలా కూడా ఆటపట్టిస్తుంటారు. పెళ్ళిలో ఇప్పటికి అబ్బాయి అమ్మాయికి కట్నం ఇవ్వాలి. కాలానుగుణంగా ఇతర సంప్రదాయాల్లో పెళ్ళిల్లు జరిగినా, కన్యాసుల్కం మాత్రం అలాగే వుంది. అలా చాలా అందంగా సంతోషంగా పెళ్ళిల్లు జరిగేవి. అలాంటి సంప్రదాయాలు మళ్ళీ వస్తే బాగుంటుందని చిన్న ఆశ.

తండాల్లో వున్న ప్రతి ఇంట్లో ఆరోజు వంటలు వండకుండా పెళ్ళి వాళ్ళు ఆంక్షలు పెడతారు. ఎవ్వరి ఇంట్లో కూడా పొయ్యి వెలగదు. పెళ్ళి కూతురును ఎద్దుపై నిలబెట్టి నృత్యం చేయించి ఆ ఎద్దుని పెళ్ళి కూతురుకి బహుమతిగా ఇస్తారు.

**ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు**

ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు అన్ని జాతులకంటే భిన్నమైనది మారుతున్న కాలంతో కూడా సంస్కృతి సాంప్రదాయాలు ఇంకా వున్నాయంటే అది ఆదివాసి సంస్క ృతిలోనే వున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో గోండ్, కోలా, తోటిపర్ధాన్, నయక్‌పోడ్, ఆంద్, మన్నెవార్, కోయ, ఎరుకుల కులాలు నివసిస్తున్నారు. సంస్క ృతి సాంప్రదాయాలంటే అత్యంత పవిత్రంగా కాపాడతారు.

**గోండు :-** వీరిది అత్యంత ప్రాచీన సంస్కృతి పెళ్ళిళ్ళు, చావులు, పుట్టుకలు, దేవుళ్ళు అతి పవిత్రంగా నేటికి జరుపుకుంటారు.

**పుట్టుక :-** ఆదివాసీ గోండ్ మహిళా గర్భం దాల్చిన నుండి అతిపవిత్రంగా వుంటుంది. ప్రసవ సమయంలో కూడా మిగతా ప్రజలకంటే భిన్నంగా వుంటారు. బిడ్డపుట్టగానే అమ్మాయికైనా, అబ్బాయికైనా గుండు గీస్తారు. అలా మొదలైన జీవితం సంస్క ృతి సాంప్రదాయాలను కాపాడుతూ మొదలవుతుంది. అయిదు రోజులకు బొడ్డుకోస్తారు. దీనిని గోండ్ భాషలో "పాచ్వి" అంటారు. ఆ తరువాత నామకరణం చేస్తారు.

**పెళ్ళిళ్ళు :-** ఆదివాసీలు గోండ్ జాతికి చెందిన పెళ్ళిళ్ళు హిందూ సాంప్రదాయానికి భిన్నంగా వుంటాయి. ముందుగా పిల్లను చూసే విధానం ఇతరుల పెళ్ళిళ్ళలో పిల్లను చూస్తే వరసలు కలిస్తే ముందుగా అక్కడి పెద్ద మనిషిని అడిగి పెళ్ళి నిర్ణయిస్తారు. ముందుగా నచ్చిన పిల్ల ఇంటికి కుటుంబసభ్యులు వెళతారు. అక్కడ వరసలు అన్ని మాట్లాడుకొని "త్రాగి వస్తారు" దీనిని "వాడ్కిబాయ" అంటారు. ఆ తరువాత వరుసకు అన్న, లేదా చిన్నాన్న వరసైన వారిని వాళ్ళింకి

పంపించి పెళ్ళిచూపుల రోజును ఖరారు చేస్తారు. ఆ తరువాత పెళ్ళి చూపులు అయిన పిదప అందరి బంధువులకు కబురుచేసి పెళ్ళి నిర్ణయించి పెళ్ళి చేస్తారు. పెళ్ళిలో అందరికంటే భిన్నంగా పెళ్ళి తలంబ్రాలు పెంటకుప్ప దగ్గర అనగా "గోవర్ధన్ గ్లోష్" దగ్గర వేస్తారు.

**గుస్సారి దండారి పండుగ :–** గోండ్ తెగ వారికి ఈ పండుగ అత్యంత పవిత్రమైనది. జూలై నెలలో ప్రారంభమౌతుంది. ముందుగా "ఆకాడి" పేరుతో ఈ పండుగ ప్రారంభమవుతోంది. ప్రత్యేకంగా నెమలి పించములోపి దరించి, జింకతోలు, ఒక రోకలి, బూడిద పూసుకొని పవిత్రంగా ఈ పండుగను జరుపుతారు. కొలబోడి కార్యక్రమం ముగుస్తుంది.

**గిరిజన తెగలు (ఎరుకుల) సాంస్కృతిక సంప్రదాయాలు :**

నేటి కంప్యూటర్ సమాజంలో ఎరుకల వాళ్ళు ఆనాటికి సంబంధించిన సంప్రదాయాలను నేటికి కొనసాగిస్తున్నారు. వారి సంప్రదాయానికి వారి కుటుంబంలో ఎవరికైనా కడుపు నొప్పొచ్చి జ్వరం వచ్చిన్న వారి సంప్రదాయానికి అనుగుణంగా బయటదేవారాన్ని పూజిస్తారు. కుటుంబంలో ఏదేని జరిగినచో బయటదేవార కిడుశేకిచిందాని వాళ్ళు సాంప్రదాయ పంరంగా వాళ్ళు పెంచుకున్నా పందులను బయటదేవారకి కోసి నైవేద్యం పెడతారు. వారు తీసుకోచించిన్నా పందిని కోసి అమ్మవారికి నైవేద్యం పెడతారు. నైవేద్యం తరువాత అందరు కలిసి అన్నం పెడతారు అన్నం ప్టిటన తరువాత అన్నం కూర అందరం కలిసి మెలిసి గుంద్రంగా కూర్చుని భోజనం చేస్తారు.

**ఎరుకల వాళ్ళు జీవన శైలి :–**

ఎరుకల వాళ్ల జీవనం సాధారణ జీవితాన్ని అనుభవిస్తున్నారు. నేటి సమాజంలో ఎరుకల వాళ్ళు చాలామంది వారి జీవన పందులను పెంచుకోవడం మరియు వారి పిల్లలను పందుల పెంపకాన్ని పెంపొందించడం జరుగుతుంది.

వారి కుటుంబంలో చాలా మంది పిల్లలు అదేవిధంగా పనిచేస్తున్నారు. నేటి సమాజంలో వారి పిల్లలు 10 లేదా 12 వరకు చదువుకోవడం జరుగుతుంది. చదువుకున్నవారు కూడా ఏమిచేయలేని పరిస్థితులలో వున్నారు. ఎరుకల వాళ్ళు ఈత చెట్టపైవున్న కొమ్మలను కోసుకొని వచ్చి ఎండబెట్టి ఎండిన ఈనెలతో ఆకులతో పోరకటలు కట్టి అమ్ముకోవడం జరుగుతుంది. మరియు ఈతచెట్లు కమ్మను బరుగును ఎరుపరుచుకొన్న తట్టలు అలడం జరుగుతుంది. అల్లిన తట్టలను పోరకట్టలను ఊళ్ళు తిరిగి తగిన ధరకు అమ్ముకోవడం జరుగుతుంది. వచ్చిన డబ్బుతో వాళ్ళు ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుంది.

**ఎరుకుల వాళ్ళు పిల్లల చదువులు :–**

ఎరుకల వాళ్ళు పిల్లల చదువుఉల నిజంగా చాలా భారంగా వున్నాయి. వీరిలో ఆర్థిక సమస్యల తర్వాత ప్రధానమైనది నిరక్షరాస్యత ఎరుకల అక్షరాస్యత రేటు చాలా తక్కువ మరియు మహిళలో చాలా తక్కువగా వుంటుంది. అనేక నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి ఎరుకల వాళ్ళు చదువుకోవడం వివిధ రకాల సమస్యలతో బాధాపడుతున్నారు. అరకోర చదువుకున్న వాళ్ళు కూలి పనులు చేసుకోంటు జీవిస్తున్నారు. నిజంగా ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశప్టిటన వీటిపై ఎరుకల వాళ్ళుకు లాభం జరగటం లేదు ప్రభుత్వం వీళ్ళుపై ప్రత్యేక దృష్టి పెట్టే వాళ్ళను ఉన్నతమైన స్థాయికి తేవాలని కోరుకుంటున్నాను.

**సాంస్కృతిక సమస్యలు :**

జన జీవన స్రవంతికి దూరంగా ఉన్నవారికి ఒకరకమైన సమస్యలుంటే జన జీవన స్రవంతిలో ఉన్నవారిలోనూ కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి. ఎక్కడైతే గిరిజనులు గిరిజనేతరులతో సాంస్కృతిక సంబంధాలను కలిగి ఉన్నారో అక్కడ గిరిజనులపైన గిరిజనేతరులు తమ సాంస్కృతిక ప్రచారాన్ని చూపిస్తున్నారు. ఈశాన్య భారతంలోని తెగలపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. సర్వాత్మవాదం, జీవాత్మవాదం, ప్రక ృతి ఆరాధనావాదం, టోటెమిజం లాంటి మత రూపాలు గిరిజనుల్లో కనిపిస్తాయి. వీరు హిందూ, ఇస్లాం, క్రైస్తవ్యం లాంటి మత విధానాల్లోకి రాలేదు. గిరిజనుల మత విశ్వసాలన్నీ విభిన్నమ్మైనవి. కానీ ఎక్కడైతే గిరిజనేతరులకు దగ్గరగా జీవిస్తున్నారో అక్కడ హిందూ, క్రైస్తవ మతాల్లోకి మార్చే ప్రక్రియ మొదలైంది. అంటే గిరిజన సమూహాలను తమ మత సంస్కృతిలో భాగం చేసే ప్రయత్నం దీన్నే హైందవీకరణ, క్రైస్తవీకరణ అంటారు. మధ్య భారతంలో హైందవీకరణ. ఈశాన్య భారతంలో క్రైస్తవీకరణ జరిగింది. ఉదాహరణకు నాగాలాండ్‌లో నాగాలను తీసుకుంటే. నాగాలంతా తాము క్రైస్తవులమని భావిస్తున్నారు.

మరో సమస్య భాషాపరమైంది. సాంస్కృతిక బంధం కారణంగా గిరిజనేతర సమాజాల భాషను, వారి సంస్కృతిని అలపర్చుకున్నారు. ఇలా తమ మతం, సంస్కృతి, భాషలపై దాడి జరిగిందనే భావన గిరిజన సమూహాల్లో ఏర్పడింది. తాము ఆర్థికంగానే కాకుండా సాంస్కృతిక పరమైన దోపిడీకి గురవుతున్నామని గిరిజన సమూహాలు భావించాయి. ఇదే కొనసాగితే తాము ఆస్తిత్వాన్ని కోల్పోతామనే ఆందోళన వారిలో వ్యక్తమవుతోంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 242(సి) (1) ప్రతి గ్రామసభ గ్రామంలోని గిరిజన తెగల సాంప్రదాయాలను, ఆచారాలను వారి సంస్కృతి విలక్షణతను, సామాజిక వనరులను మరియు సత్సమయమున అమలవుతున్న ఏదేని శాసనమునకు భంగము కలుగకుండా, వివాదములను పరిష్కరించుచూ ఆచారపూర్వకమైన పద్ధతిని సంరక్షించి, పరిరక్షించుటకు సమర్థత కలిగి యుండి వాటిని కాపాడాలని సూచిస్తుంది.

**ముగింపు :**

రానున్న కాలంలో గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడడంలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి వారి అభివృద్ధి ప్రభుత్వంతో పాటు గిరిజనేతరులు తోడ్పడి తద్వారా వారి గౌరవానికి అందరు సహకరిస్తారని ఆశిద్దాం.

**కోటమోహన్‌రావు**
**జూనియర్ రిసోర్స్‌పర్సన్**
**సి.డి.పి.ఎ. -సిపార్డ్**

## స్కోచ్ అవార్డుల తుది జాబితాలో

# ‘స్వచ్ఛ తెలంగాణ’







‘స్వచ్ఛ భారత్’ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ సంస్థలకు అందించే ‘స్కోచ్’ అవార్డుల తుది జాబితాలో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు (సీడీఎంఏ) స్థానం దక్కింది. ‘స్వచ్ఛభారత్’ కృషిచేసే మున్సిపాలిటీల ఇచ్చే స్కోచ్ గ్రూప్ అవార్డుల తుది జాబితాలో రాష్టానికి చెందిన మూడు మున్సిపాల్టీలకు స్థానం లభించింది. వ్యర్థ పదార్థాల నిర్వహణలో సిద్దిపేట్, మరుగుదొడ్ల నిర్మాణంలో కోదాడ, షాద్‌నగర్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో మరుగుదొడ్ల నిర్మాణంలో పూర్తిస్థాయి పారదర్శకత వహించినందుకు ఈ అవార్డు లభించింది. మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహనను కల్పించడంతో పాటు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా దరఖాస్తుదారులకే ఆన్‌లైన్‌లో సొమ్ము అందించడంలో సీడీఎం ఏ విశేషంగా కృషి చేసింది. మరుగుదొడ్డి లేని ఇంటి యజమాని తమ ఇంటికి నాలుగు వైపులా ఉండే ఇండ్ల యజమానులతో సంతకం చేయించేలా పకడ్బందీగా వ్యవహరించింది. ఇంటి యజమాని మొబైల్ నంబర్లను కూడా రాసేలా నిబంధన ద్వారా అవకతవకలు జరగడానికి వీల్లేకుండా సోషల్ అడిట్‌కు సీడీఎంఏ శ్రీకారం చుట్టినది. పలు అంశాల్లో పక్కాగా వ్యవహరించిన నేపథ్యంలో ‘స్వచ్ఛ తెలంగాణ ’ స్కోచ్ అవార్డు రేసులో నిలిచింది. షాద్‌నగర్‌లో కొన్ని స్వచ్ఛంద సంస్థలు, బడా పారిశ్రామికవేత్తలు, ఎన్‌జీవోలు మరుగుదొడ్ల నిర్మాణంలో పేద ప్రజలపై ఆర్థికభారం పడకుండా ఒక్కో మరుగుదొడ్డిపై దాదాపు రూ. 3,000 ఆర్థిక సహాయాన్ని అందించాయి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో భాగంగా సుమారు 300 మరుగుదొడ్లను నిర్మించినందుకు గాను షాద్‌నగర్‌ను ఎంపిక చేశారు. ముంబైలో జరిగిన కార్యక్రమంలో సిద్దిపేట్, కోదాడ, షాద్‌నగర్ మున్సిపాలిటీలు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చాయి. స్వచ్ఛభారత్‌లో చేపట్టిన విధానాన్ని స్కోచ్ అవార్డుల జ్యూరీకి సంబంధిత మున్సిపాలిటీలు వివరించాయి.

★

# మిషన్ భగీరథకు 4 వేల కోట్ల నాబార్డు రుణం

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ నల్లా నీటిని అందించే బృహత్ కార్యక్రమం మిషన్ భగీరథకు భారీ మొత్తంలో రుణమివ్వడానికి నాబార్డు ముందుకొచ్చింది. ప్రభుత్వం తలపెట్టిన ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం కావడానికి సంతోషిస్తున్నామని ఆ బ్యాంకు ఉన్నతాధికారులు తెలిపారు. తెలంగాణతో తమ బంధం ఎంతోకాలంగా కొనసాగుతుందన్నారు. మిషన్ భగీరథ ప్రాజెక్టుకు ఈ అర్థిక సంవత్సరంతోపాటు వచ్చే ఆర్థిక సంవత్సరాలకు అందించాల్సిన రుణసహాయంపై పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌తో నాబార్డు ఉన్నతాధికారులు సచివాలయంలో భేటీ అయ్యారు. మెదక్ జిల్లాలోని గజ్వేల్, నర్సాపూర్, సంగారెడ్డి, నారాయణఖేడ్ సెగ్మెంట్‌లో నాబార్డు నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. పనులు జరుగుతున్న తీరుపై నాబార్డు ఉన్నతాధికారులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా సెగ్మెంట్లకు ఇస్తామన్న రూ. 1976.80కోట్ల రుణ సహాయానికి చెందిన రెండో విడత మొత్తాన్ని త్వరలోనే విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ సెగ్మెంట్లలో జరిగే ఇంట్రా విలేజ్ పనులకు కూడా ఆర్థిక సహాయం అందించడానికి నిబార్డు ముందుకొచ్చింది. మిషన్ భగీరథపై దేశవ్యాప్తంగా ఆసక్తి ఉందన్న నాబార్డు జనరల్ మేనేజర్ సత్యప్రసాద్.. మిగిలిన కార్యక్రమాలకంటే ఈ పథకానికే తాము ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరంలో నాబార్డు నిధులతో చేపట్టే పనులపై సమావేశంలో ఓ అవగాహనకు వచ్చారు. 2016-17 పనుల కోసం రూ. 2200కోట్ల రుణసహాయం అందిస్తామని నాబార్డు ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్థికశాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీవ సురేందర్‌రెడ్డి, నాబార్డు ఉన్నతతాధికారులు తులికాపంకజ్, మూర్తి పాల్గన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో వర్షాధార పండ్లతోటల పెంపకం

రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలలో వర్షాభావ పరిస్థితుల వలన రాను రాను కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పంటసాగుచేస్తే కనీసం పెట్టుబడి కూడా తిరిగిరావడం లేదు. పంటసాగు ఖర్చుతో పాటు సాగునీటి కొరకు వేసే ప్రతి బోరు బావి రైతుకు గుదిబండగా మారుతూవుంది. ఎంతో ఆశతో ఒకటి తరువాత ఇంకోటి బోరువేయడం, అందినకాడికి అప్పులుచేయడం, అప్పుతీర్చే మార్గందొరకక, ఎవరిమీద కసితీర్చుకోవాలో తెలియక తన చేతగాని తనానికి పదేపదే బాధపడుతూ ఆత్మహత్యల ద్వారా తనపై తానే కసితార్చుకుంటున్న రైతున్నకు ప్రభుత్వాలు ఎన్ని చేసినా తక్కువే. అయితే వారికి వివిధ మార్గాల ద్వారా పెట్టుబడి లేని లేదా తక్కువ పెట్టుబడితో చేసే వ్యవసాయ పద్ధతులను ఆచరింపచేయగలిగితే అలాగే దీర్ఘకాలం ఆదాయాన్నిచ్చే పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తే రైతు నికారదాయం పెరగడంతోపాటు చాల వరకు ఆత్మహత్యలు నివారించవచ్చు.

ఇంకోముఖ్యమైన మిషయమేమంటే దినదినానికి భూగర్భజలాలు అడుగంటిపోయి బావులు మరియు బోర్ల క్రింద సాగయ్యే విస్తీర్ణం తగ్గుతూ వుంది అంటే ఇక 10-15 సం॥రాలలో బోర్లు మరియు బావుల క్రింద సాగు చేసే భూమి గణనీయంగా తగ్గిపోవచ్చు.

ఇటువంటి పరిస్థితులలో వ్యవసాయ శాస్త్రజ్ఞులు మరియు అనుభవంగల రైతులు ఈ సమస్యకు పరిష్కారం చెబుతున్నారు. అదేమంటే వర్షాధారంతో పండ్లతోటల పెంపకం. వర్షాధారంతో పండ్లతోటలు పెంచడమెలా అని ఆశ్చర్యపోనవరంలేదు. ఇప్పుడు మనచుట్టు వున్న మామిడి, సపోట, చింత లాంటి చెట్లకు ఎంతమంది నీళ్ళు కడుతున్నారు? చాలా మంది వీటికి నీరు పెట్టడం లేదనేది వాస్తవం అయినా అవి జీవిస్తూవుండి పంటను ఇస్తున్నాయి.

వర్షాభావ పరిస్థితులలో సాగుచేసిన పంటచేతికిరాని సందర్భాలలో ఇవి అంతో ఇంతో పంటనిచ్చి కరువుకాలంలో రైతులను ఆదుకుంటాయనేది వాస్తవం. మామిడిచెట్లు నాటిన తరువాత రెండు,మూడు సం॥ కుండలతోకాని, డ్రమ్ములతోకానీ నీరుపోని వాటిని బ్రతికించుకోగలగితే ఆతరువాత అవి జీవితకాలం ఆరైతును బ్రతికిస్తాయనేది సత్యం. ఇందుకు నిదర్శనాలు పలుగ్రామాలలో వున్నాయి 8-10 ఎకరములు కలిగిన ప్రతిరైతు 2-3 ఎకరములలో వర్షాదార పండ్లతోటలు పెంచగలిగితే ఆరైతు కరువును తట్టుకోగలుతాడనటం అక్షరసత్యం.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పండ్లతోటల పెంపకానికి ఉద్యానశాఖ, జాతీయ ఉద్యాన పంటల పథకం, మరియు మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా అనేక రాయితీలు అందజేస్తూవుంది. ఇటువంటి పథకాలు ఉపయోగించుకోవడం ద్వారా రైతులు మొదటి సం॥ నుండి ప్రభుత్వ రాయితీల ద్వారా 3వ సం॥వరకు పెట్టుబడిని గరిష్టంగా తగ్గించుకోవచ్చు.

వర్షాధార పండ్లతోటలలో అతిముఖ్యమైనవి మామిడి, సపోట, సీతాఫలం, నేరేడు మరియు జామ, చింతచెట్ల పెంపకం ద్వారా కూడా గణనీయమైన ఆదాయాన్ని పొందవచ్చు. కరువుపీడిత ప్రాంతలలో ముఖ్యంగా వర్షాభావ పరిస్థితులలో చింత గణనీయంగా దిగుబడిని ఇచ్చి రైతులను ఆదుకొన్న సందర్భాలు అనేకం.



పై పండ్లతోటల పెంపకాన్ని ఒకసారి పరిశీలిద్దాం :

ఎకరానికి అవసరమైన మొక్కలు మరియు దూరం

| క్ర.సం | మొక్కల పేరు | అవసరమైన మొక్కలు | మొక్కకు మొక్కకు మధ్యదూరం (మీ॥లలో) |
|---|---|---|---|
| 1 | మామిడి | 70 | 7.50×7.50 |
| 2 | సపోట | 60 | 8.0×8.0 |
| 3 | సీతాఫలం | 50 | 9.0×9.0 |
| 4 | నేరేడు | 40 | 10.0×10.0 |
| 5 | జామ | 110 | 6.0×6.0 |
| 6 | చింత | 40 | 10.0×10.0 |

**వివిధ నేలలో అనువైన పండ్లతోటల రకాలు:-**

1.ఎర్రనేలలు - మామిడి,సపోట,జామ,సీతాఫలం నేరేడు మరియు చింత

2.ఇసుకనేలలు - మామిడి,నేరేడు జామ మరియు సపోట.

ఉదజని PH సూచిక - 6.5 నుండి 7.5 వరకు అన్ని రకాల పండ్ల తోటలకు అనుకూలము

ఉదజని PH సూచిక - 7.5 నుండి 8.5 వరకు సపోట, జామ, నేరేడు మరియు చింత.

**గుంతలు తీయుట:-**

పండ్ల మొక్కలు నాటబోయే సం॥ ఫిబ్రవరి,మార్చి మాసంలో రకాన్నిబట్టి 2x2x2 నుండి 3x3x3 అడుగుల గుంతలు తీసుకోవాలి. ఈగుంతలు జూన్,జూలై మాసములలో వర్షాలు వచ్చేవరకు ఎండకు ఆరనివ్వాలి.తదుపరి మొక్కలు నాటటానికి 15 - 20 రోజుల ముందు గుంత నుండి వచ్చిన పైపొర మట్టితో 50 కిలోల పశువుల ఎరువు 2 కిలోల సూఫర్ పాస్పేట్ 100 గ్రాముల ఫాలిడాల్ లేదా ఎదేని పొడి మందును కలిపి గుంతలు నింపుకొవాలి.ప్రతిగుంత మధ్యలో గుర్తుకొసం ఒక కర్రను పాతి వుంచాలి గుంత అడుగుభాగంలో టెంకాయ పీచు లేదా కంపోస్టుతో నింపితే తేమ నిలుపుకునే శాతం ఎక్కువగా ఉంటుంది.

**సిఫారసు చేసిన రకాలు:**

1.మామిడి - బనగానిపల్లి, తోతాపురి, నీలం, హిమయత్, దశేరి మరియు కేసర్.

2.సపోట - కాలిపట్టి మరియు క్రికేట్‌బాల్

3.జామ - లక్నో 49, అలహాబాద్ సఫేద్

4.సీతాఫల్ - బాలానగర్

5.నేరేడు - నరేంద్ర,జె32 మరియు స్థానికంగా లభించే మేలు రకాలు

6.చింత - స్థానిక రకాలు

**పండ్లమొక్కల అంట్ల ఎంపికలో తీసుకొనవలసిన జాగ్రత్తలు :-**

1. చీడపీడలు ఆశించని బలమైన,ఆరోగ్యంగా వున్న వెనీర్ గ్రాఫ్టింగ్ అంట్లను మాత్రమే ఎంచుకొవాలి.
2. వేరు మూలము మరియు సయాన్ (తల్లికొమ్మ) బాగా అతుక్కొని వుండాలి.
3. అంటుమొక్క వేరు మూలంపై ఎటువంటి కొత్త చిగుర్లు వుండరాదు.
4. అంట్లు 1 నుండి $1^{1/2}$ సం॥ వయస్సు కలిగి వుండాలి.
5. అంటుకట్టిన భాగం భూమిలెవల్ నుండి 10 నుండి 15 సెం.మీ ఉండి అంటుపై భాగం పచ్చగా ఆరోగ్యంగా వుండాలి.

**మొక్కలు నాటేటప్పుడు తీసుకొవలసిన జాగ్రత్తలు :-**

1. మొక్కలు నాటటానికి 2 లేదా 3రోజులు ముందు గుంతను బాగా తడపాలి.
2. గుంతలో గుర్తు కొరకు పాతిన కర్రను తీసి గుంత మధ్యలో 10-15 సెం॥మీ మట్టిని తీయాలి.
3. అంటు మొక్కను జాగ్రత్తగా పాలితీన్ కవరు నుండి వేర్లు కదలకుండా గడ్డతో సహ వేరు చేసి గుంట మధ్యలో నాటి గట్టిగా కాళ్ళతో మొక్క చుట్టూ గాలి దూరకుండా తొక్కాలి.
4. నాటిన తరువాత చెట్టు చుట్టు పాదుచేసి గుంత పూర్తిగా తడిచేలా నీరు పోయాలి.
5. అంటుకలయిక భూమిలో పూడకుండా జాగ్రత్తపడాలి.
6. నాటిన తరువాత మొక్క గాలికి కదలకుండా $1^{1/2}$ మీటర్ల పొడవు గల గట్టి కర్రను ఊతంగా నాటి కర్రను మొక్కను జతచేసి 8 ఆకారంలో తాడుతో కట్టాలి.

**పండ్లమొక్కలు నాటిన తరువాత తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:-**

1. నెలకొకసారి తోటలోని చెట్ల పాదులలో ఎటువంటి కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తగా త్రవ్వకం (సాయిల్‌వర్కింగ్) చేపట్టాలి.తద్వారా నేలగుల్ల బారి నేలలో గాలి ప్రసారం బాగా జరిగి వేర్లు బాగా పెరుగుతాయి.కలుపు మొక్కలు బెడద తగ్గుతుంది.తద్వారా నీరు పోషకపదార్థాల కొరకు పోటితగ్గుతుంది.నేలలోనివసించే హానికర క్రిమికీటకాల ఉధృతితగ్గుతుంది.మొక్కల మొదట్లో పోసిన నీరు వెంటనే ఆవిరి అయిపోకుండా ఎక్కువ రోజులు మొక్కకు తేమ అందుబాటులో వుంటుంది.
2. వర్షాధారం క్రింద పండ్ల మొక్కలను పెంచే భూములు సాధారణంగా వేసవిలో తేమను ఎక్కువకాలం నిలుపుకోలేవు ఇందుకోసం నాటిన మొదటి సంవత్సరం తేమను నిలుపుకోగలిగే నేలలో వారానికి ఒకసారి అలాగే తేలిక నేలల్లో 5 రోజుల ఒకసారి పాదులలో నీరు పోయాలి.
3. పండ్లతోటల చుట్టూ పశువుల నుండి రక్షణ కొరకు ముళ్ళకంచె ఏర్పాటు చేసుకోవాలి.
4. మొక్క ఒక మీటరు ఎత్తు పెరిగే వరకు ప్రక్క కొమ్మలు రాకుండా జాగ్రత్తవహించాలి.తదుపరి కాండంపై నలువైపులా నాలుగు కొమ్మలు వచ్చేలా వీలు కలిగించాలి.కొమ్మల కత్తిరింపుకొరకు

విధిగా " సికేచర్ " అను కత్తెరను వాడాలి.చేతిలో తీసివేస్తే చెట్టు మొదటికి గాయాలై క్రిమి కీటకాదులు ఆశించవచ్చు.

5. మొక్కల మొదళ్ళ దగ్గర ఎండిన ఆకులు లేదా ఇంకేవైనా వ్యవసాయ వ్యర్థాలు వేయడం ద్వారా తేమను కొంత మేర కాపాడవచ్చు.

**ఎరువుల యాజమాన్యం :-**

వర్షాధార పండ్లతోటలకు వేసే పైపాటి ఎరువులను 3 సమాన భాగాలుగా విభజించి 1వ మోతాదు జూన్-జూలై నెలల్లోను 2వమోతారు సెప్టెంబర్ -అక్టోబర్ నేలల్లోను మరియు 3వ మోతారు జనవరి - ఫిబ్రవరి నేలల్లోను మొక్కల మొదలునుండి చుట్టు 1 అడుగు దూరం వదిలి ఈక్రింది విధంగా ఎరువు వేయాలి.

| మొక్క వయస్సు | మొదటి మోతాదు | | | | | రెండవ మోతాదు | | మూడవ మోతాదు | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | పశువుల ఎరువు | యూరియా గ్రా | సింగిల్ సూఫర్ ఫాస్పెట్ | మ్యూరేజ్ ఆఫ్ పోటాష్ | వర్మి కంపోస్టు | యూరియా గ్రా. | మ్యూరేజ్ ఆఫ్ పోటాష్ | యూరియా గ్రా. | మ్యూరేజ్ ఆఫ్ పోటాష్ |
| మొదటి సంవత్సరము | 25 కేజి | - | 200 గ్రా. | - | - | 50 గ్రా. | 50 గ్రా. | 70 గ్రా | 70 గ్రా |
| రెండవ సంవత్సరము | 50 కేజి | 80 గ్రా. | 400 గ్రా. | 6 కేజి | 6 కేజి | 100 గ్రా | 100 గ్రా | 80 గ్రా | 80 గ్రా |
| మూడవ సంవత్సరము | 75 కేజి | 120 గ్రా | 450 గ్రా. | 8 కేజి | 8 కేజి | 150 గ్రా | 150 గ్రా | 150 గ్రా | 150 గ్రా |

**సస్యరక్షణ మందులు ఈక్రింది విధంగా పిచికారి చేయవచ్చు :-**

| | |
|---|---|
| క్లోరిపైరిపాస్ 20 శాతం ఇ.సి | 2.5 మి.లీ/ లీటరు నీటికి |
| డైమిథోయేట్ 20 శాతం ఇ.సి | 1.5 మి.లీ/ లీటరు నీటికి |
| క్వినాల్ ఫాస్ 25 శాతం ఇ.సి | 2 మి.లీ/ లీటరు నీటికి |
| కార్బోఫ్యూరాన్ గ్రాన్యూల్స్ - పాదులలో వేయాలి | 3జి 50 గ్రా/ మొక్కకు |

**శిలింధ్ర నాశక మందులు :-**

కార్బండిజమ్ 50 డబ్లు.పి — 1 గ్రా / లీటరు నీటికి

- మోనోక్రోటోఫాస్, క్లోరిఫైరిపాస్/ క్వినాల్ పాస్ రసం పీల్చు పురుగులను, ఆకు తినే పురుగులను,
  ఆకుజల్లెడ పురుగులపై సమర్థవంతంగా పనిచేయును.చెదల నివారణకు క్లోరోపైరిపాస్ 3.మి.లీ. ఒక లీటరు నీరు మందు ద్రావణం పాదులలో పోసి (డ్రెంచింగ్) చేసి నివారించవచ్చును.
- డైమిథోయేట్ రసం పీల్చు పురుగులు, పేనుబంక, తామర పురుగు, నల్లిపురుగు, ఆకు తిను పురుగులను సమర్థవంతంగా నివారించును.
- కార్బోఫ్యూరాన్ మరియు ఫ్యూరడాన్ గుళికలు భూమిలో ఉండి మొక్కకు హానిచేసేటటువంటి అనేక పురుగులను సమర్థవంతంగా అరికడుతాయి.
- కాపర్ ఆక్సికోరైడ్/ కార్బండిజమ్ పక్షికన్ను తెగులు, ఎర్రతుప్పు, తెగులు ఎండుపుల్ల తెగులు, మచ్చ తెగులు నివారణలో సమర్థవంతంగా పనిచేయును.

**మైక్రోన్యూటియంట్స్ :-**

| | మోతాదు |
|---|---|
| ఫార్ములా - 4 | 1 మి.లీ./ లీటరు నీటికి |
| ఫార్ములా - 7 | 100 గ్రా. / ఒక మొక్కకు |
| జింక్ సల్ఫేట్ | 140 గ్రా. / ఒక మొక్కకు |
| మెగ్నీషియం సల్ఫేట్ | 50 గ్రా. / ఒక మొక్కకు |

ఫార్ములా - 4 ను మొక్కలు లేత చిగుర్లు తొడిగే జూన్ - జూలై, ఆగస్టు - సెప్టెంబర్ మరియు జనవరి - ఫిబ్రవరి నెలల్లో లేత చిగుర్లు మొదలైన వెంటనే మొక్కపై స్ప్రే చేయాలి ఫార్ములా - 7 పాదులలో కాండమునకు ఒక అడుగు దూరంగా ఎరువుతో కలిపి వేసి పాదులను తిరగతిప్పిన ఎడల మొక్కలు ఏపుగా,బలంగా పెరుగుతాయి.

**పండ్ల మొక్కలతో పాటు రైతులు పొలం గట్లపై టేకు మొక్కలు నాటి అదనపు ఆదాయం పొందవచ్చు.**

- పొలం గట్ల వెంబడి $1^{1/2}$ నుండి 2 మీటర్ల దూరంలో 30×30×30 సెంమీ.కొలతలతో మొక్కలు
  నాటడానికి 15 రొజుల ముందే గుంతలు త్రవ్వుకోవాలి.ఒక గుంతకు 25 కేజిల పశువల ఎరువు,
- 50 గ్రా॥ కార్బోఫ్యూరాన్ గుళికలు, మట్టితో కలుపుకొని గుంతలను పూడ్చవలెను.మొదట వర్షాలకు టేకు మొక్కలను గుంత మధ్య భాగంలో నాటవలెను.

**టేకులో సస్యరక్షణ:**

- మొక్కలు నాటిన తర్వాత పాదుల్లో 2 చ.మీ.కు 1టి చెంచా కార్బోఫ్యురన్ గుళికలు,వేయడం ద్వారా వేరు పురుగును



నివారించవచ్చును.మోనో[క్రోటోఫాస్ 2.5 మి.లీ/1లీటరు నీరుకు కలిపి పిచికారి చేస్తే ఆకుతొలిచే, బెరడు తొలచే పురుగులను నివారించవచ్చు. లీటరు నీటికి 2.5 గ్రాముల మ్యాంకోజెబ్ పిచికారి చేయడం వల్ల ఆకుమచ్చ తుప్పు తెగుళ్ళ అరికట్టవచ్చు.

**టేకు దిగుబడులు :**

- 20-25 సం॥.లకు ఒక్కో టేకు చెట్టు నుండి లభించే కలప - 20 ఘ.అ.
- ఎకరంకు కలప దిగుబడి (160 చెట్లు) - 3200 ఘ.అ.
- ప్రస్తుతం ఒక ఘ.అ. మార్కెట్ రేటు - రూ.3000-3500
- ఎకరాకు ఆదాయం సూమారు (20 సం.రాలకు ) రూ.96 లక్షలు
- (3200×3000 = రూ.96.00.000) అప్పటికి ఇంకా పెరగవచ్చు.

పై విధంగా రైతు సోదరులు విరివిగా వర్షాధార పండ్ల తోటలు పెంచడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడమే కాకుండా తెలంగాణ హరితహారాన్ని కూడా చేపట్టినట్లువుతుంది.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం అందించే రాయితీలు

| క్ర.స. | రకం | ఎకరమునకు మొక్కలు | మొక్కకు మొక్కకు మధ్య దూరం (మీ) | గుంత రేటు (రూ) | మొదటి సంవత్సరం సబ్సిడీ (రూ) | రెండవ సంవత్సరం సబ్సిడీ (రూ) | మూడవ సంవత్సరం సబ్సిడీ (రూ) | మొత్తం సబ్సిడీ (రూ) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | మామిడి | 70 | 7.5×7.5 | 118.56 | 47042 | 37590 | 39118 | 123750 |
| 2. | సపోటా | 60 | 8.0×8.0 | 118.56 | 32220 | 33529 | 33529 | 106068 |
| 3. | నిమ్మ | 110 | 6.0×6.0 | 35.13 | 62087 | 59070 | 61323 | 182480 |
| 4. | జామ | 110 | 6.0×6.0 | 35.13 | 63407 | 59070 | 61339 | 183816 |
| 5. | చింత | 40 | 10.0×10.0 | 118.56 | 27074 | 21480 | 22355 | 70909 |
| 6. | కొబ్బరి | 60 | 8.0×8.0 | 118.56 | 39959 | 32220 | 33525 | 105704 |
| 7. | సీతాఫలం | 50 | 9.0×9.0 | 35.13 | 26641 | 23790 | 24718 | 75149 |
| 8. | నేరేడు | 40 | 10.0×10.0 | 104.7 | 26519 | 21480 | 22348 | 70347 |
| 9. | చీని | 100 | 6.3×6.3 | 35.13 | 68378 | 20500 | 21867 | 110745 |

**జి.జయపాలరెడ్డి,**
**సలహాదారుడు, సి.ఎన్.ఆర్.ఎమ్. టి.సిపార్డ్**



# పలు రంగాల్లో ముందుకెళ్తున్న తెలంగాణ రాష్ట్రం

అభివృద్ధి, సంక్షేమం, ఆదాయం మూడు విషయాల్లోనూ తెలంగాణ దేశానికే తలమానికంగా నిలుస్తున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాస్వామిక దృక్పథంతో అనేక రంగాల నిపుణులతో చర్చిస్తున్నారు. తద్వారా శాస్త్రీయ పద్ధతిలో రూపొందించిన ప్రణాళికలు, పథకాలు ప్రజానుకూలంగా అమలు చేయడం జరుగుతున్నది. క్షేత్రస్థాయి దాకి అమలు జరిపే కృషి ఇందుకు మరో కారణం. దారిద్ర్యానికి మూలం నిధుల కొరత కాదని, సరైన మార్గాలు అనుసరించకపోవడమేనని అమర్త్యసేన్ అన్నారు. ఆ బాటను తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకంగా తీసుకున్నది. జాతీయ సగటు అభివృద్ధి రేటు 8.6 శాతం కాగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి రేటు 13 శాతం పైగా కొనసాగుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు బడ్జెట్ లెక్కలు తీసుకుంటే తెలంగాణ ప్రజల కోసం కనీసం 10,000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన సందర్భం లేదు. ఇప్పుడు స్వరాష్ట్రంలో ఏటా 1,15,000 కోట్లకు బడ్జెట్, ఆదాయం, ఆర్థిక ప్రగతి కొనసాగడం దేశాన్ని ఆకర్షించడానికి ప్రధాన కారణం.

సాధారణంగా అభివృద్ధి సంక్షేమ విధానాల వల్ల జీవన ప్రమాణాలు పెరుగుతాయే కానీ ఆర్థికాభివృద్ధి పెరగదని కేరళ వంటి రాష్ట్రాలను ఉదహరిస్తుంటారు. అందుకు భిన్నంగా సంక్షేమ అభివృద్ధి పథకాలకు దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా 35 వేల కోట్ల రూపాయల బడ్జెట్ తెలంగాణ ప్రభుత్వం కేటాయించింది. ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించిన వారున్నారు. అయితే అందుకు భిన్నంగా ఆదాయం ఎలా వస్తున్నదో ఆర్థిక ప్రగతితో రుజువు చేసుకుంటున్నది. ఇలా దేశానికి తెలంగాణ మార్గదర్శకమైంది. ఈ విషయాన్ని సాధిస్తున్న ఆర్థిక వృద్ధిరేటు, అభివృద్ధి గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి.

ఐటీ ఎగుమతులలో దేశం సగటు అభివృద్ధి 12 శాతం కాగా తెలంగాణ నుంచి ఎగుమతులు 75 వేల కోట్లకు చేరుకొని 13 1/2శాతం అభివృద్ధి రేటును సాధించింది. అలాగే ఏప్రిల్, మే నెలల్లో గత సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఆదాయంతో పోల్చినప్పుడు ఈ సంవత్సరం ఏప్రిల్, మే మాసాలలో 27.45శాతం అభివృద్ధి రేటు నమోదైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రియల్ ఎస్టేట్ కుదేలవుతుందని కొందరు విష ప్రచారం చేశారు. అందుకు భిన్నంగా 'స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ' ద్వారా ఏప్రిల్, మే నెలల్లో 64 శాతం ఆదాయం పెరిగింది.

9 గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా అవుతున్నది. టీఎస్ ఐపాస్ సింగిల్ విండో పారిశ్రామిక విధానం దేశదేశాలను ఆకర్షిస్తున్నది. తద్వారా వేలకోట్ల రూపాయల పెట్టుబడులు తెలంగాణలోకి తరలి వచ్చాయి. వస్తున్నాయి. దాంతో పాటుగా వారి రాకపోకల ద్వారా స్టార్ హోటళ్లు, విదేశీమద్యం ద్వారా లగ్జరీ ట్యాక్స్ గతంలో కంటె అదనంగా 36 శాతం పెరిగింది. కల్తీ మద్యం, గుడుంబా వంటి వాటిని అరికట్టడంతో పాటు ఎక్సైజ్ శాఖలోని అవినీతిని కట్టడి చేయడం వల్ల మునుపెన్నడూ లేనంతగా 120 శాతం అదనపు ఆదాయం గత రెండు నెలల్లో పెరిగింది.

ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆర్థిక ప్రగతిని సాధిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది తెలంగాణ. ఇదెలా సాధ్యమైందంటే నోబెల్ బహుమతి గ్రహీత పాల్ క్రుగ్‌మన్ అన్నట్టు.. మౌళిక సదుపాయాలపై ప్రభుత్వ వ్యయం పెంచాలని దీర్ఘకాలిక





లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పిన విధంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, భారీ నీటి ప్రాజెక్టుల రీ-డిజైనింగ్, హైదరాబాద్ విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి చర్యలు తీసుకోవడం, జిల్లాల వారీగా వికేంద్రీకృత అభివృద్ధి సాధించడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థిక ప్రగతికి మరింత సహాయకారిగా ఉంటుంది. 1994 - 2004 మధ్య కాలంలో 5.79 శాతం, 2004 - 2009 మధ్య కాలంలో 9 శాతం అభివృద్ధి రేటు ఉండగా ప్రస్తుతం అభివృద్ధి రేటు రెండంకెలు దాటింది. ఈ లెక్కన 2016-17లో తెలంగాణ రాష్ట్ర సొంత ఆదాయం 11 వేల 500 కోట్లు అదనంగా పెరిగే అవకాశం ఉన్నది.

అంతేకాదు మహాత్మా గాంధీ అన్నట్లు.. ప్రజాస్వామ్యం అంటే 'అత్యంత బలహీనుడు కూడా అత్యంత బలబంతునితో సమానంగా అవకాశం పొందడం'. అందుకే కేజీ టు పీజీ విద్య, డబుల్‌బెడ్‌రూం పథకం, ఫీజు రీయింబర్స్‌మెంట్, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను విస్తృతంగా అమలులోకి తేవడం జరుగుతున్నది. అలాగే పేదలు హైదారాబాదులో ఆటోలు నడుపుకోవడానికి ఉన్న పరిమితులను ఎత్తివేసి ఉదారంగా ఆటో పర్మిట్లను ఇవ్వడానికి నిర్ణయించడం, పన్ను మాఫీ చేయడం జరుగుతున్నది. అలాగే సంచార కులాలకు, వృత్తి ఆధారిత కలాలకు అనేక రాయితీలు, ప్రయోజనాలు, వారి పిల్లలకు ఉచితంగా ఆధునిక విద్య, మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నది ప్రభుత్వం. మునుపెన్నడూ లేనివిధంగా సమగ్ర సమ్మిళిత అభివృద్ధి మార్గంలో తెలంగాణ రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి శరవేగంగా ముందుకు సాగుతున్నది.

గతంలో కొన్ని ప్రభుత్వాలు రోజుకొక డాలర్‌కన్న తక్కువ ఆదాయంతో జీవించే ప్రజల సంఖ్యను తగ్గించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఆదర్శంగా ప్రకటించుకున్నారు. కానీ అమలులోకి తేలేదు. బాలబాలికలిందరికీ ప్రాథమిక ఉచితవిద్య అందిస్తామని హామీనిచ్చారు. కాని దేశంలో అక్షరాస్యతలో తెలంగాణ నేటికీ 33వ స్థాయిలో అట్టడుగున కొనసాగుతున్నది. ఇది దృష్టిలో ఉంచుకొనే గత రెండేళ్లుగా కేసీఆర్ 'కేజీ టు పీజీ' విద్య అమలు జరపడానికి బడ్జెట్‌లను సమీకరిస్తున్నారు. ఈ సంవత్సరమే వివిధ శాఖల ద్వారా 250 రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించి లక్ష మంది విద్యార్థులకు ఉచిత వసతి, భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అదించడానికి పునాదులు వేయడం జరుగుతున్నది.

ఏలాంటి పన్నులు పెంచకపోయినా తెలంగాణ రాష్ట్ర ఆదాయం ఇతర రంగాల ద్వారా రోజురోజుకూ పెరుగుతూ వస్తున్నది. ఈ సంవత్సరం వర్షాలు పడి పంటలు పండితే ఇప్పటి దాకా కొనసాగుతున్న 27 శాతం అదనపు ఆదాయం మరింతగా పెరిగే అవకాశం ఉన్నది. ఇలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన తక్షణ, దీర్ఘకాలిక లక్ష్యాలకు సరైన నిష్పత్తిలో ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి రేటును పెంచడానికి ప్రయత్నిస్తూనే, అదే సమయంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తున్నది.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల విద్యార్థులకు

చేయూతనిచ్చి హిమాలయ పర్వత ఆరోహణకు సహాయపడింది. అలా విద్యార్థులు హిమాలయ పర్వతాలను ఎక్కి ప్రపంచ చరిత్రలో తమ రికార్డును స్థాపించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా హిమాలయాల వంటి మహోన్నత స్థాయికి ఎదగడానికి ఒక్కొక్క అడుగుతో జాగ్రత్తగా ముందుగా సాగుతున్నది.

ఇలా హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంతో పాటు అన్ని విషయాలలో దేశంలోని విదేశాలలోని అనేక నగరాల కన్నా జీవన వ్యయం తక్కువతో బతకగలిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 'మెర్సర్' అనే అంతర్జాతీయ సంస్థ వారు జీవన నాణ్యతపై నిర్వహించిన అంతర్జాతీయ సర్వేలో భారతదేశంలో అత్యంత ఉత్త నగరంగా హైదరాబాద్ నిలిచింది. ఇటీవల కేటీఆర్ అమెరికా పర్యటనలో హైదరాబాదుకు ఇండియానా పొలిస్ నగరానికి మధ్య సంబంధాలను పటిష్టం చేశారు. అక్కడ పర్యయటించి అలాగే అమెరికా అంతట ఐటీ, పరిశ్రమల మంత్రిగా వందలాది సాఫ్ట్‌వేర్ నిపుణులను ఆకర్షించి ఎన్నో ప్రధాన కార్యాలయాలను త్వరలో ఇండియాలో ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా హైదరాబాదును, తెలంగాణ జిల్లాలను ఎంపిక చేసుకునేలా కృషిచేసి వచ్చారు. ఇది నిజంగా తెలంగాణకే గర్వకారణం. ప్రభుత్వం ఇలా అన్నింటినీ గమనించి ఎక్కడ ఎలా ప్రోత్సహించా లో గుర్తించి ప్రోత్సహించడం వల్లనే ప్రతి రంగం అభివృద్ధి చెందుతూ వస్తున్నది. అందువల్లనే ఆర్థిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమంలో ముప్పేటగా దేశంలోనే శరవేగంగా తెలంగాణ ఎదుగుతున్నది. తెలంగాణవారిగా మనమందరం సగర్వంగా చెప్పుకోవలసిన సగర్వంగా చాటుకోవలసిన విషయమిది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల విద్యార్థులకు చేయూతనిచ్చి హిమాలయ పర్వత ఆరోహణకు సహాయపడింది. అలా విద్యార్థులు హిమాలయ పర్వతాలను ఎక్కి ప్రపంచ చరిత్రలో తమ రికార్డును స్థాపించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా హిమాలయాల వంటి మహోన్నత స్థాయికి ఎదగడానికి ఒక్కొక్క అడుగుతో జాగ్రత్తగా ముందుకు సాగుతున్నది... ప్రభుత్వం ఇలా అన్నింటినీ గమనించి ఎక్కడ ఎలా ప్రోత్సహించాలో గుర్తించి ప్రోత్సహించడం వల్లనే ప్రతి రంగం అభివృద్ధి చెందుతూ వస్తున్నది. అందువల్లనే ఆర్థిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమంలో ముప్పేటగా దేశంలేనే శరవేగంగా తెలంగాణ ఎదుగుతున్నది. తెలంగాణవారిగా మనమందరం సగర్వంగా చెప్పుకోవలసిన, చాటుకోవాల్సిన విషయమిది.

●

# ఉపాధి హామీ మరింత విస్తృతం

ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేసేందుకు గ్రామీణాభివృద్ధిశాఖ చర్యలు చేపట్టింది. గ్రామాల్లోని కూలీలకు ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకెళ్లాలని, జాబ్‌కార్డులున్న 50శాతం కుటుంబాలకు 100 రోజులు పని కల్పించడమే లక్ష్యంగా గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాచరణను సిద్ధం చేసింది. గ్రామాల్లో పని అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నది. శ్రమశక్తి సంఘం నుంచి క్షేత్రస్థాయి సహాయకుని ద్వారా వారానికి ఆరురోజులు దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లు ప్రతీరోజా ఉదయం 6గంటల నుంచి 7 గంటలకు ఉపాధి పనికి దరఖాస్తులు స్వీకరించి, రసీదులు అందజేసేలా ఏర్పాట్లు చేసింది. దరఖాస్తులు స్వీకరించే ప్రదేశం నుంచి తప్పనిసరిగా మొబైల్ ఫోన్ నుంచి ఫోటోను అప్‌లోడ్ చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు గ్రామీణాభివృద్ధిశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతీ నెల ఎంపీడీవో, ఈజీఎస్‌పీవో, ఏపీవో, ఈసీ బృందం గ్రామంలో కనీసం ఒక సమావేశం నిర్వహించాలని ఆదేశించింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం అమలులో ఉన్న సమస్యలు, అలాగే చట్టం కల్పించబడే హక్కులను గురించి వివరించాలని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లను గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు.

★





# వయో వృద్ధులకు భరోసా సామాజిక, ప్రభుత్వ బాధ్యత కావాలి

**వృద్ధులు దేశానికి పరువే కానీ బరువు కాదు.** ఇప్పుడు ముగ్గు బుట్టలా మారిన ఆ తల ఒకప్పుడు ఆలోచనల ఖజానా (ఖని) నేడు ముడుతలు పడిన ఆ ముఖం ఒక నాడు నవ యవ్వనంతో కళకళలాడిన సుందరవనం. వృద్ధాప్యము వలన కాళ్ళు చేతులు పట్టు సడలి వణుకుతున్నాయే తప్ప – లోగడ అవి విరామం లేకుండా శ్రమించాయి అని గుర్తించాలి. వ్యక్తిగతంగా కుటుంబమునకు – వృత్తి పరంగా సమాజమునకు అత్యంత బాధ్యతాయుతముగా ఉపకరించిన శ్రమ శక్తి వారిది అని గమనించాలి. అందుకే వయోవృద్ధులను జాతీయ సంపదగా భావించాలి. వారిని సేదదీర్చి ఆదరించి, కంటికి రెప్పలా కాపాడు కోవలసిన భాధ్యత మనందరిది. అన్న దేశ సర్వోన్నత న్యాయస్థానం వాఖ్యలు వృద్ధుల పట్ల మనందరి భాధ్యతను గుర్తు చేస్తున్నాయి.

ఆధునిక వైద్యం, మెరుగైన ఆర్థిక జీవన పరిస్థితులవలన ప్రపంచమంతా ప్రజల జీవన ప్రమాణాలతో పాటు సగటు ఆయుష్షు కూడా పెరిగింది. అందుచేత వృద్ధుల జనాభా చరిత్రలో ఎరుగని స్థాయిని చేరుకొంది. దేశ జనాభాలో 30శాతం మంది 60 సంవత్సరముల వయస్సు మించిన వారే అవడం వలన జపాన్ దేశం నేడు ప్రపంచంలోనే మహాముదిమి దేశంగా తయారైనది. 2050 నాటికి ప్రపంచంలో మరో 64 దేశాలు జపాన్ మాదిరిగా వృద్ధనిలయాలుగా మారునున్నాయి. అప్పుడు ప్రపంచ వృద్ధులలో 80% వర్ధమాన దేశాలలోనే ఉంటారు. వారిలో 3వ వంతు భారత్, చైనాదేశాలలో ఉంటారు. భారతదేశం విషయమునకు వస్తే ప్రస్తుతం భారతదేశ జనభాలో యువజనుల శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ దేశ జనభాలో 10.4 కోట్లమంది 60 సంవత్సరములకు పై బడిన వారే అని జాతీయ నమూనా సర్వే నివేదికలు తెలియజేస్తున్నాయి.

**భారత దేశంలో వృద్ధుల జనాభా ఇలా ఉంది**

| | | మహిళలు | పురుషులు |
|---|---|---|---|
| **దేశం జనాభాలో మొత్తం వృద్ధులు** | **10.4 కోట్లు** | **5.3 కోట్లు** | **5.1 కోట్లు** |
| **గ్రామీణ ప్రాంతాలలో వృద్ధులు** | **7.33 కోట్లు** | **3.73 కోట్లు** | **3.6 కోట్లు** |
| **పట్టణ ప్రాంతాలలో వృద్ధులు** | **3.06 కోట్లు** | **1.55 కోట్లు** | **1.51 కోట్లు** |

పై సర్వేని వేదికలను అనుసరించి దేశంలో వృద్ధులలో పురుషుల కన్నా మహిళల సంఖ్యే ఎక్కువగా ఉన్నది అని తెలస్తుంది. పురుషుల మహిళల నిష్పత్తి 943:1033గా ఉంది. దీనికి కారణం పురుషుల కన్నా మహిళలు సగటున రెండు సంవత్సరములు ఎక్కువగా జీవిస్తున్నారు. దీనికితోడు మన దేశంలో పురుషులు తమకన్నా చిన్న వయస్సు వున్నవారిని పెళ్ళిచేసుకొనే సాంప్రాయం ఉండటం వలన వితంతువుల సమస్య పెరిగిపోతుంది.

మనదేశంలో 1970–75 సంవత్సరములలో సగటు ప్రజల ఆయుర్దాయం 48 సంవత్సరములు ఉండగా 2009–13 సంవత్సరముల మధ్య అది 68 సంవత్సరములకు పెరిగింది. దేశంలో వృద్ధుల ఆయుర్దాయం కేరళలో ఎక్కువగా పెరగగా, బీహార్‌లో తక్కువగా పెరిగింది. భారత దేశంలో వయోవృద్ధుల జనాభా 2030 నాటికి 20 కోట్లకు మరియు 2050 నాటికి 32.5 కోట్లకు చేరుకొని దేశ జనాభాలో 18శాతంగా ఉంటుందని ఐక్యరాజ్య సమితి యుఎన్‌ఒ, అధ్యయనములు చేయించి చెబుతున్నాయి. ప్రపంచంలోని వృద్ధులలో ప్రతి ఆరుగురిలో ఒకరు భారతదేశంలో వుంటారని వెల్లడిస్తున్నాయి. భారతదేశంలో వయోధికుల సంఖ్య క్రమేపి రెట్టింపు అవుతుందని 2021 కల్లా దేశంలో



7.3 కోట్ల మంది వృద్ధ మహిళలే ఉంటారని. వృద్ధుల సంక్షేమమునకు 2011 జాతీయ విధానమును రూపొందినంచిన డాక్టర్ మోహినీగిరి నివేదిక అంచనా వేసింది.

ముఖ్యంగా జీవన పరిస్థితులు మెరుగైనందు వలన, మరియు ఆధునిక వైద్య విధానములు అందుబాటులోకి వచ్చినందువలన మానవులు ఎక్కువ కాలం జీవిస్తున్నంత మాత్రాన వారంతా సంతోషంగా ఆరోగ్యంగా జీవిస్తున్నట్లు కాదు. వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, ఆదాయ భద్రత, సంక్షేమము ఇతర సౌకర్యముల విషయంలో భారకన్నా మన పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, చైనాలు ఎంతో మెరుగైన స్థితిలో ఉన్నాయి. ఎప్పటి కప్పుడు వృద్ధుల జనాభా రెట్టింపు అవుతూ వారి సంరక్షణ విషయంలో వెనుక వరుసలో ఉన్న భారత్ వృద్ధుల సంక్షేమం విషయములో 90కి పైగా దేశాల జాబితాలో 73వ స్థానానికి దిగజారి ఉంది. తమను తాము పోషించుకోలేని ఆర్థిక సోత్తమతలేని వృద్ధుల కొరకు వృద్ధాశ్రమాలు విసృతంగా నెలకొల్పి వారికి ఆశ్రయం కల్పించాలి. వారికి అవసరమైన వైద్య ఆరోగ్య సౌకర్యములను, ఉచిత బోజన వసతిని కల్పిస్తూ వారికి సామాజికి భద్రతా సౌకర్యములను ఏర్పర్చడంపై ఇకనైనా దృష్టిపెట్టాలి.

**మారుతున్న జీవన ముఖచిత్రం - ఒంటరిగా మిగులుతున్న వృద్ధులు :-** ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కావడంతో ఎక్కడ చూసినా చిన్న కుటుంబాలే ప్రస్తుతం దర్శనమిస్తున్నాయి. పారిశ్రామికీకరణ మూలంగా కుమారులు తమ వృద్ధతల్లి దండ్రులను గ్రామాలలోనే వదిలి ఉపాధి కోసం దూరప్రాంతాలకు పట్టణములకు వలస వెళ్ళవలసి రావడం నేడు సర్వసాదారాణ అయినది. పట్టణీకరణ యువతను విపరీతంగా ఆకర్షించడం దాంతో సంతానంలో పనిచేసే వయస్సు వారంతా ఉపాధి పేరుతో దూర ప్రాంతములకు తరలి వెలితే ఏకాకిగా మారిన వృద్ధతరం మాత్రం పల్లెలకు పరిమితమై భారంగా బతుకులీడుస్తున్నారు. ఈ కారణముగా వృద్ధులు ఒంటరిగా మిగులుతున్నారు. వారి ఆలనా పాలన చూసేవారు కరువవుతున్నారు. ఈ దశలో వారి బాగోగులు చూసుకొనే భాద్యతను సమాజము మరియు ప్రభుత్వము తీసుకొనక తప్పని పరిస్థితి ఏర్పడినది.

**వయోధికుల కష్టాలు ఎన్నెన్నో :-** దేశ జనాభాలోని 10.4 కోట్ల మంది వృద్ధులలో సుమారు కోటి మందికి పైగా అంధత్వమునకు లోనై చికిత్స చేయించుకొనుటకు స్తోమత లేక చీకటి బతుకులు సాగిస్తున్నారు. 3 కోట్లకు పైగా వృద్ధులు ఆదరించేవారు లేక తోడులేక ఒంటరి జీవితం గడుపుతున్నారు. 5 కోట్ల మందికి పైగా వృద్ధులు తినటానికి తిండిలేక ఆకలి కడుపులతో అలమటిస్తున్నారు. దేశ జనభాలోని వృద్ధులతో సుమారు 8కోట్ల మంది వృద్ధులకు సామాజిక ఫించన్లు, సామాజిక భద్రతా పథకములు సంభధిత భృతులు ఏమీ అందక నిరీక్షస్తున్నారు. దీనికి తోడు వృద్ధులలో అత్యధికులు గుండె జబ్బులతో ఆర్థిక, మానసిక ఇతర ఆరోగ్యసమస్యలతో సతమతమవుతున్నారు.

**ప్రతిదానికి వెలకట్టడం చాలా మందికి ఒక అలవాటుగా మారింది. ఏ ఒక్క దాని విలువు తెలుసుకోక పోవడం వారికి పరిపాటి అయింది. -** అని ఐరిషి సామాజిక వేత్త ఆస్కార్ వైల్డ్ కొన్ని సంవత్సరముల క్రితమే వాఖ్యానించారు. ఆ వాఖ్యలు ప్రస్తుత మన సమాజమునకు ఖచ్చితముగా సరిపోతాయని చెప్పవచ్చు.

కొడుకులు, కూతుళ్ళు తమ రోజువారీ చిన్న పెద్ద అవసరాలు వచ్చినప్పుడు మాత్రమే వృద్ధ తల్లిదండ్రులు గుర్తొస్తున్నారు. వారి బాగోగులు పట్టించుకోవాల్సిన సమయం వచ్చేసరికి తప్పించుకొని తిరగడం, ఏదో విధముగా హింసించడమో, వదిలించు కోవడం చేస్తున్నారు. వృద్ధాప్యములో తమ ఆలనా పాలన ఒక వేళ కుమారులు చూసుకోకపోయినా కుమార్తెలైనా ఆదుకుంటారు అనే ఆశ ఒకప్పుడు ఉండేది. ఆధునిక కాలంలో నేడు యువతులు కూడా పెద్ద ఎత్తున వృత్తి విద్యా వైద్య, వ్యాపార, సాంకేతిక రంగాలలో ప్రవేశించడంతో వృద్ధ తల్లిదండ్రులను చూసుకునే ఓపికా, తీరికా వారికి సైతం లేకుండా పోతున్నాయి. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావడం వృద్ధుల

పరిస్థితిని మరింత దుర్భం చేసింది. ఒకప్పుడు తమ సంరక్షణ ఉన్నతికి అహర్నిశలు పాటుపడి తమ సర్వస్వం దారపోసి తమ వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు తమ బాధ్యతగా కాకుండా భారంగా పరిగణిస్తున్నారు. వారిని సంరక్షణశాలలకు పంపి తమ బాధ్యత నెరవేర్చామని చేతులు దులుపుకొనేవారు కొందరైతే, తల్లిదండ్రులను ఎవరు చూసుకోవాలి అని వంతులు వేసుకుంటూ వారి అన్నదమ్ముల వద్దకు పంపేవారు, ఆ ముహుర్తం కోసం రోజులు లెక్కిస్తూ ఎదురు చూసేవారు మరి కొందరు. ముసలి తల్లిదండ్రులను ఇంటినుండి గెంటేయడం వారితో బండెడు గొడ్డు చాకిరి చేయించడం సరిగా తిండి పెట్టకపోవడం, కోడళ్ళు, కుమారులు వేధించడం, హింసించడం రోజూ వింటూనే ఉన్నాం. అంతేగాక వృద్ధులలో రిక్షా నడిపేవారు, మూటలు మోసేవారు, కూలీలు, దుకాణములలో పనిచేసేవారు, భిక్షమెత్తుకొని జీవించేవారు వృద్ధాప్యముల కష్టపడి చాకిరి చేసి పొట్టనింపుకోవలసిన దౌర్భాగ్యం ఏదో ఒక సందర్భములో మన కంటికి కనిపించేవే. సొంత వారి నిర్లక్ష్యం, వేధింపులు, ఒంటికితనం, విసుగు చెందిన మనసు ఆదరణ ఆప్యాయత కరువైన జీవితం వంటివి వృద్ధులలో ఎక్కువగా కనిపిస్తాయి. దెబ్బతిన్న ఆత్మాభిమానంతో ఒంటరిగా మిగిలి ఏదిక్కూలేక చివరికి జీవితంపై విరక్తి చెంది బలవన్మరణమునకు పాల్పడుతున్న వారి దీనగాధలు చెప్పనలవిగావు.

సరైన జీవన ఆధారము లేని వారిని ఏ మాత్రము పట్టించుకోని ప్రభుత్వాలు ఈ జనాన్ని నిరుపయోగ వనరుగా భావించడం దారుణం. వృద్ధాశ్రమాల పేరుతో కొన్ని ప్రయివేటు సంస్థలు సంవత్సరాల తరబడి పక్కా దోపిడీ వ్యాపారం చేస్తు వాటిపై సరైన నియంత్రణ గానీ అదేమని నిలదీసే ప్రజాప్రతినిధి అధికారిగానీ లేదు ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి ఫించన్లు, రాయితీలు, ఇతర ప్రయోజనాలు పొందటానికి వృద్ధులు నానా అగచాట్లు పడాల్సివస్తుంది. ఎలాంటి ఆధారము లేక జీవిత చరమాంకంలో వున్న వయోవృద్ధులు అనేక కష్టనష్టాలకు గురి కావల్సివస్తోంది. వయోవృద్ధులలో మూడింట రెండువంతుల మందికి పైగా దారిద్ర్య రేఖకు దిగువన మగ్గిపోతున్నారు. అని ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ సర్వే తెలియజేస్తూ. వృద్ధులకు ఆహార భద్రత ఆర్థిక భద్రత లేకపోవడం ఆంధోళన కరమైన సమస్యగా పరిణమించింది. ఇటువంటి దశలో వారి బాగోగులను చూసే భాద్యతను సమాజము మరియు ప్రభుత్వము తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడినది.

**వృద్ధులకు ఫించన్లు :** 40 సంవత్సరములు సేవ పూర్తి చేసుకొన్నవారికి తమ ఆఖరు జీతములో సగభాగమును రాజు పింఛనుగా చెల్లించాలి అని శుక్రనీతి స్పష్టం చేస్తుంది. అందుకనే భారతదేశంలో క్రీస్తు పూర్వం 3వ శతాబ్దము నుండే వృద్ధులకు పింఛన్లు చెల్లింపు అనే భావన ఉందని చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఆధునిక కాలంలోకి వస్తే పౌర సేవలు చేసి పదవీ విరమణ పొందిన వారికి పింఛను చెల్లించే సాంప్రదాయం 1881 నుండి అమలోకి వచ్చినట్లు తెలుస్తుంది. బ్రిటీష్ వారి పరిపాలనా కాలంలో పౌరసేవ సంస్థలపై ఏర్పాటు అయిన రాయల్ కమీషన్ పదవీ విరమణ ప్రయోజనాలను కల్పించింది. 1919 మరియు 1935 నాటి భారత ప్రభుత్వ చట్టాలు దీనిపై తదుపరి నిభంధనలు ఏర్పరిచాయి. స్వాతంత్ర్యం అనంతరం సంఘటిత రంగంలోకి ప్రయివేటు రంగ కార్మికులకు సైతం పించను సదుపాయములు వర్తింపజేసేలా పలు భవిష్య నిధి సంస్థలు ఏర్పాటు అయ్యాయి.

భార దేశంలోని కార్మికులలో దాదాపు 90% మంది అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారు. వారు జాతీయ ఉత్పత్తిలో 50% పైగా సమకూరుస్తున్నారు. అయినప్పటికీ వారికి పింఛన్లు సహా సామాజిక భద్రతకు సంభందించిన ఎలాంటి ప్రామాణిక నిభంధనలూ లేవు. ఆసంఘటిత రంగంలో సాధారణంగా తయారీ సేవా రంగములలో కార్యకలాపములు సాగిస్తున్న సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు అనేకం ఉన్నాయి. జాతీయ ఉత్పత్తి పెంపుదలకు జాతి నిర్మాణమునకు పాటుబడి పదవీ విరమణ పొందిన అసంఘటిత రంగంలోని కార్మికులకు ఎలాంటి సామాజిక భద్రత లేకపోవడం అత్యంత విచారకరం. దాంతో అట్టి కార్మికులకు వృద్ధాప్యంలో ఆలనాపాలనా చూసేవారు కరువవుతున్నారు.

ఇటువంటి పరిస్థితులలో గత ప్రభుత్వములు ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టకపోలేదు. 1995లో ప్రారంభమైన ఇందిరాగాంధీ జాతీయ వృద్ధాప్యపు పింఛన్ల పథకం వాటిలో ముఖ్యమైనది. దాని ప్రకారం వృద్ధులకు వారి వారి వయస్సును బట్టి నెలకు 200/- నుండి 500/- వరకు పింఛన్లు ఇచ్చారు. ప్రభుత్వం 2003 సంవత్సరంలో స్వావలంబన్ పేరుతో జాతీయ పింఛను పదకమును ప్రారంభించినది. అది కాంట్రీబ్యూటరీ పింఛను పదకము. అనగా పింఛను పొందాలంటే ఆ వ్యక్తి సొంతముగా కొంత వాటాసొమ్ము చెల్లించవలసి ఉంటుంది. ఆ మొత్తం ఆధారముగా పింఛను చెల్లిస్తారు.

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకములు :** ఆసంఘటిత రంగములోని పౌరులకు శ్రేయోదాయకమైన సామాజిక భద్రతను విస్తరించే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడి 2015 మే నెలలో పలురకములైన పథకములను ప్రకటించారు. వీటిలో

1. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం : ఇది ఒక ప్రమాద భీమా పథకము
2. ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమాయోజన పథకం : ఇది ఒక జీవిత భీమా పథకము
3. అటల్ పింఛన్ యోజన : ఇది ఒక సాంప్రదాయ కాంట్రీబ్యూటరీ పింఛను పథకము.

ఈ మూడు పథకముల కొరకు పింఛను దారుడు కొంత వాటా చెల్లించాల్సి ఉంటుంది.

సమ్మిళిత ఆర్థిక అభివృద్ధికి ప్రధాని మోడీ చేస్తున్న కృషిలో భాగంగా ప్రవేశ పెట్టిన జన్‌ధన్ భీమాయోజన పథకం ఫలితముగా దేశవ్యాప్తంగా మారుమూల పల్లెలలో కేవలం 8నెలల కాలంలో 20 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరుచుకొన్నాయి. ఇది ఒక ముందడుగు దేశంలో సామాజిక బద్రతా పథకములకు కొత్త ఊపిరి ఇస్తుంది. అయితే ప్రధాన మంత్రి ప్రకటించిన పథకములు వయస్సులో ఉన్న వారికి

సామాజిక భద్రత చేకూరుస్తాయి కానీ వయోవృద్ధులకు మాత్రం ఆసరా ఇవ్వలేక పోతుంది. అందుకే వృద్ధావ్యపు పథకములను పున:సమీక్షించవలసిన అవసరం ఏర్పడినది. వృద్ధాప్యపు పింఛను కోసం ఉద్దేశించబడిన అటల్ పింఛన్ యోజన పథకం క్రింద 18 సంవత్సరాలనుండి 40 సంవత్సరముల వయస్సులో ఉన్న వారికి సామాజిక భద్రత కల్పించదలిచారు. ఈ పథకములో చేరే వారికి 60 సంవత్సరముల వయస్సు దాటాక వారివారి చెల్లించిన వాటాను బట్టి 1000/- నుండి 5000/- వరకు పింఛను పొందగల్గుతారు. ఈ పథకం కొరకుబ్యాంకు ఖాతా తెరవడం తప్పనిసరి. దేశంలో అత్యధిక మహిలలకు బ్యాంకు ఖాతాలు లేకపోవడం, ఈ పథకమునకు నెలసరి ప్రీమియం కాస్త ఎక్కువగా ఉండటం అటల్ పింఛన్ పథకం 40సం॥లోపు వారికి మాత్రమే వర్తించడం ఈ పథకంలో సరిదిద్ద వలసినలోపాలు.

**వృద్ధులు అందరికీ ఫింఛన్లు ఇవ్వాలంటే :** భారత దేశ జనాభాలో 10.4 కోట్ల మంది వృద్ధులు ఉన్నారు. వారిలో ఒకొక్కరికి 500/- చొప్పున పింఛను ఇస్తే నెలకు 66,000 కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది. ఇది ఆహార సబ్సిడీ బిల్లులో 4వ వంతు మాత్రమే ఏటా ప్రభుత్వం చెల్లిస్తున్న వడ్డీలలో 9వ వంతు మాత్రమే స్థూల ద్రవ్యలోటులో 13వ వంతు మాత్రమే అవుతుంది. సామాజిక సంక్షేమమే ప్రభుత్వ విధాన లక్ష్యముగా కలిగిన భారతదేశం ఇటువంటి సామాజిక భద్రతా కార్యక్రమాల కోసం ఆ మాత్రం మొత్తం భారం కాదు. వృద్ధులు సాధారణంగా కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటారు. కనుక వృద్ధులకు సార్వత్రిక సార్వజనీన పింఛను పథకము క్రింద నెలనెల కొంత మొత్తమును అందజేస్తే, అందువలన ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగు పడుతుంది. సామాజిక భద్రత కొరవడితే వారు వృద్ధాప్యములో కటిక దారిద్ర్యంలోకి జారుకొని చివరకు ఆర్థిక వ్యవస్థకే భారంగా మారుతారు.

**ఇతర దేశాలలో :** జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులకు ఆర్థిక స్తోమత కల్పించడానికి ప్రభుత్వములే నడుం బిగించాలి. భారత దేశంలో దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న వృద్ధులకు మాత్రమే కేంద్రప్రభుత్వం పింఛన్లు ఇస్తుంది. ఇందుకుగాను మన స్థూల జాతీయ ఉత్పడి (జడిపి) లో కేవలం 0.032 శాతములో మనం పింఛన్లపై ఖర్చు చేస్తున్నాం. అదే నేపాల్ లో 47%, చైనాలో 74% వృద్ధుల జనాభాకు పింఛన్లు సౌకర్యం లభిస్తుంటే భారత్‌లో కేవలం 25% మందికే ఆ సదుపాయం లభిస్తుంది.

న్యూజిలాండ్, మారిషన్; మెక్సికో, స్వీడన్, హాంకాగ్, నార్వే, బోత్స్వానా, ఫిన్లాండ్, నేపాల్ తదితర దేశాలలో సార్వజనీన వృద్ధాప్యపు ఫింఛన్ల వ్యవస్థ అమలులలో ఉంది. అనగా ఎటువంటి కట్టుబడి లేకుండా, ఏ ప్రాతిపదిక లేకుండా దేశంలో వృద్ధులందరికీ పింఛను సైకర్యం లభిస్తుంది. బ్రెజిల్ దేశంలో అయితే 60 సంవత్సరములు పైబడిన గ్రామీణ కార్మికులందరితో పాటు పేదలందరికీ వేతనమునకు సమానమైన మొత్తమును పింఛనుగా ఇస్తారు. అయితే వారు తమ పని జీవితములో ఈ పింఛను కొరకు నెలనెల ఎటువంటి జమలు చేయకపోయినా సరే పింఛనుమాత్రం ఠంచనుగా వస్తుంది.

**వృద్ధుల సేవలను, అనుభవాన్ని ఇలా ఉపయోగించు కొనవచ్చును :** పదవీ విరమణ అనంతరం వారి సేవలను అనుభవమును దాని ద్వారా వచ్చిన ఆలోచనలను సద్వినియోగం చేసుకొంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని ప్రపంచవ్యాప్తంగా నిరూపితమైనది ప్రపంచ బ్యాంకు, ఐఎమ్‌ఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు తమ సంస్థలో పని చేసిన ఉద్యోగులను పదవీవిరమణ అనంతరం సలహాదారులుగా నియమించుకొంటున్నాయి. అమెరికా / ఫ్రాన్స్ దేశాలు పర్యాటక ప్రాంతాలు, కళాకేంద్రాలు, రంగస్థలముల వంటి చోట్ల వృద్ధులను గౌరవ వేతనంపై నియమించుకొని వారిసేవలను వినియోగించుకొంటున్నారు.

మన భారత దేశం సైతం వృద్ధుల సేవలు విషయంలో అదే విధానమును అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉదాహరణకు:

1. పదవీ విరమణ చేసిన పోలీస్/ సైనిక అధికారుల సేవలను అనుభవమును ఉపయోగించుకొని శాంతి భద్రతలు నిఘా భద్రత, రవాణా వంటి వ్యవస్థలను మరింత పతిష్టం చేయవచ్చును.
2. పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు, న్యాయవాదుల సేవలను ఉపయోగించుకొని దేశవ్యాప్తముగా న్యాయస్థానములలో అపరిష్కృతముగా ఉన్న లక్షలాది పెండింగ్ కేసులను పరిష్కరించడానికి ప్రయత్నించడం ద్వారా సంభందిత బాధితులకు అందని చందాన ఉన్న సత్వర న్యాయమును అందించి తద్వారా న్యాయవ్యవస్థపై గౌరవమును నమ్మకమును పెంపొందించవచ్చును.
3. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల అనుభవమును ఉపయోగించుకొని దేశంలో నిరక్షరాస్యత నిర్మూలణకు తద్వారా సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేసి తద్వారా దేశప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్ది ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమములను వారు ఉపయోగించుకొని అభివృద్ధి చెందేలా చేయవచ్చును.
4. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ వైద్యుల సేవలను వైద్య వృత్తిలో వారి అపార అనుభవమును ఉపయోగించుకొని దేశంలో ప్రజలందరికీ సత్వర వైద్యం, ఖర్చులేని వైద్యం అందే విధముగా చేసి వారి జీవితాలను సంపూర్ణ ఆరోగ్య ఆనంద దాయకంగా మార్చవచ్చును.

**వృద్ధుల సంరక్షణ - వృద్ధాశ్రమాలు :**

భారతదేశంలో వృద్ధుల జనాభా ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుతం తక్కువే, కానీ మున్ముందు వారి సంఖ్య అనూహ్యంగా పెరగబోతుంది. ప్రస్తుతం దేశ జనభాలో 10.4 కోట్ల మంది (8.6%) ఉండగా 2050 నాటికి 32.5 కోట్లు (18%)కు చేరనుంది. దేశంలో వృద్ధుల సంక్షేమానికి సమాజము, ప్రభుత్వములు స్వచ్ఛంద సేవా సంస్థలు దృష్టి పెట్టాల్సిన తరుణం ఆసన్నమైనది. భీమా కంపెనీలు సైతం ప్రత్యేక పథకములను రూపొందించాల్సి ఉంది. దేశంలో వృద్ధాశ్రమాల తీరుతెన్నులు గమనిద్దాం.

దేశంలో మొట్టమొదటి వృద్ధాశ్రమం 1983వ సంవత్సరంలో బెంగుళూరులో ఏర్పాటు చేశారు. నాటి నుండి నేటికి దేశంలో 728 వృద్ధాశ్రమాలు ఉన్నాయి. అని ఇటీవల హెల్ప్ ఏజ్ ఇండియా అనే సేవా సంస్థ అంచానా వేసింది. దేశం మొత్తంలో కేరళ రాష్ట్రం వృద్ధాశ్రమాల ఏర్పాటులో ముందంజలో ఉన్నది " కేరళలో వృద్ధుల బాగోగులు చూసే సేవా కేంద్రముల నిర్మాణ, నిర్వహణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ వృద్ధుల సంరక్షణ కేంద్రాలలో వారి ఆరోగ్యం సంరక్షణతో పాటు పోషకాహార పంపిణీ కార్యక్రమములను సైతం కొనసాగిస్తున్నారు.

మహారాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ నిలయములలో ఉండే పండు ముదసలి జంటలకు తరచు అవసరమైన మేరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అదేవిధముగా న్యాసంభంధమైన కేసుల విచారణలో వృద్ధులకు ముంబాయి కోర్టులు సమధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వృద్ధాశ్రమాల ఆవరణలోనే అవగాహనా శిబిరములను ఏర్పాటు చేస్తున్నాయి.



తమిళనాడు ప్రభుత్వం ఇంకో అడుగు ముందుకు వేసి చెన్నై మహానగరములో బస్సులలో 60 సంవత్సరములు పైబడిన వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. వారు నెలలో 10 ఉచిత ప్రయాణ సౌకర్యమును ఉపయోగించుకొనవచ్చును.

ప్రభుత్వం ముఖ్యంగా రైల్వేశాఖ వారు వృద్ధులకు మహిళలకు రైలు ప్రయాణంలో తప్పని సరిగా క్రింది బెర్త్‌లు కేటాయించే విధంగా వ్యవస్థలు సంభందిత మార్పులు చేయాలి.

తెలంగాణ ప్రభుత్వం ఆసరా వంటి వృద్ధులకు చేయూతనిచ్చే పథకములను అమలు చేస్తున్నాప్పటికీ, వాటి పరిధిని మరింత విస్తృతపర్చి వృద్ధులకు ఆశ్రయం కల్పించాల్సిన అవసరం ఉంది.

దేశంలో వృద్ధాశ్రమాలలో 60% పేదలు అనాధల కోసం ఏర్పడినవే. మరో 20% వృద్ధాశ్రమాలు రుసుము చెల్లించి బస చేసే తరహా క్రిందకు వస్తాయి. మిగిలిన 20% మిశ్రమ (ఉచిత+రుసుము చెల్లింపు) తరహా లోనివి. వీటిలో 15% వృద్ధాశ్రమాలు పూర్తిగా వృద్ధ మహిళల కోసం ప్రత్యేకించినవి. దేశరాజధాని డిల్లీలో 11 లక్షల మందికి పైగా వృద్ధులు ఉన్నా వారి సంరక్షణకు ప్రభుత్వ యజమాన్యంలో 4 స్వచ్ఛంద సంస్థలు, దాతృత్వ సంస్థలు, ప్రయివేటు సంస్థల నిర్వహణలో 31 సంరక్షణాలయములు నిర్వహించబడుతున్నాయి. పశ్చిమ దేశాలలో అయితే వృద్ధాశ్రమములు ఊరికి దూరముగా ప్రశాంతమైన వాతావరణములో ఏర్పాటు చేసి వృద్ధులను అందులో ఉంచుతారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయ విలువకు తగినట్లుగా అట్టి వృద్ధశ్రమాలను పాఠశాలలు, కళాశాలలకు దగ్గరలో ఏర్పాటు చేయాలి. దాని వలన వారు చివరిదాకా పిల్లల సాంగత్యములో గడిపే అవకాశం ఉంటుంది అదేవిధముగా పిల్లలు సైతం పెద్దల నుండి సంస్కృతి సాంప్రదాయం, విలువలు తెలుసుకోవడానికి వీలవుతుంది.

దేశంలో పట్టణాలు, నగరములకు పారిశుద్ధ్యము, కాలుష్యనివారణ, సాగునీటి సరఫరా తదితర విషయములలో ప్రాతిపదికన ర్యాంకింగులు ఇస్తున్నట్లే ఇకపై వృద్ధుల సంరక్షణాలయములు ఏర్పాటు . ఉచిత భోజనం, వైద్యం వారి ఆలన పాలన సంక్షేమం ప్రాతిపదికగా పరిగణించి ర్యాంకులు ఇవ్వాలి. ప్రభుత్వాలు రాజకీయపార్టీలు సైతం వృద్ధుల సంరక్షణను తమ ఎజెండాలో చేర్చాలి.

ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) 1999 సంవత్సరమును అంతర్జాతీయ వృద్ధుల సంవత్సరంగా పరిగణించాలని ప్రకటించి వృద్ధుల పట్ల అంతర్జాతీయంగా తన నిబద్ధతను చాటుకొంది. ఆ తరువాత 14 సంవత్సరములకు 2013లో వృద్ధుల సంక్షేమమునకు సంభంధించి భారత్ తన విధానమును వెంటనే సమీక్షించుకోవాలని జనాభానిధి సంస్థ సూచించింది. సుప్రీం కోర్టు సైతం ప్రదానంగా వృద్ధశ్రమాల గురించి ప్రస్తావిస్తూ అదే సమయంలో సామాజిక న్యాయ స్వశక్తీకరణ మంత్రిత్వ శాఖ వాస్తవాలను వెల్లడించచండం లేదని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దేశంలోని వృద్ధులందరికీ ముఖ్యంగా ఆర్థిక, ఆహార భద్రత కలిగేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలన్న సుప్రీంకోర్టు ఆదేశం నేటికి అమలులోకి రాలేదని తప్పు బట్టింది.

ఇకనైనా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల మద్ధతుతో స్వచ్ఛంధ సంస్థల సహకారంతో, ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో నిరంతర సర్వేక్షణ, నియంత్రణలతో చరమాంకంలో ఉన్న వృద్ధులకు భరోసా ఇస్తూ వారి కంట కన్నీరు ఒలకనీయకుండా చూసుకోవాల్సిన తరుణం ఆసన్నమైనది ఈ భాద్యత ప్రజలది సమాజానిది, ప్రభుత్వానిది మనందరిదిగా భావించాలి.

**జి. జయపాల్‌రెడ్డి**
సలహాదారు, టిపిసిపార్డు

**కోమట్ల త్రినాధరెడ్డి**

| వృద్ధులో అనారోగ్యం ప్రతి వెయ్యిమందిలో ఇలా | | | | |
|---|---|---|---|---|
| వ్యాధి | గ్రామీణ | | పట్టణ | |
| | పురుషులు | మహిళలు | పురుషులు | మహిళలు |
| దగ్గు | 8 | 6 | 4 | 2 |
| అల్సర్లు | 37 | 54 | 30 | 24 |
| కీళ్ళ నొప్పులు | 30 | 40 | 26 | 45 |
| బీపీ | 23 | 53 | 50 | 59 |
| గుండె జబ్బులు | 95 | 59 | 165 | 162 |
| మూత్రనాళ సంబంధిత | 78 | 28 | 89 | 33 |
| మదుమేహం | 30 | 52 | 68 | 36 |
| క్యాన్సర్ | 18 | 36 | 25 | 25 |

## తెలంగాణ గర్వించే ఫొటో గ్రాఫర్

# బొమ్మల వెంకన్న

అక్టోబర్ నెల 18వ తేదీ 2014 సంవత్సరము ఢిల్లీ సెంట్రల్ పార్కు కళాభిమానులతో దేశం నలుమూలల నుండి వచ్చిన ఫోటో గ్రాఫర్స్‌తో నిండి వుంది. సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ వారు నిర్వహించిన 8వ జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. ఇంతలో కోల వెంకటేశ్వర్లు నల్లగొండ జిల్లా తెలంగాణ స్టేట్ అనే అనౌన్స్‌మెంట్ వినిపించింది. ఆ ప్రదేశమంతా చప్పట్లతో మారుమోగుతుండగా మన తెలంగాణ బిడ్డ బొమ్మల వెంకన్న గర్వంగా వేదికనెక్కాడు. కేంద్ర గిరిజన శాఖ మంత్రి శ్రీ జాలువరం/ / చేతుల మీదుగా తాను గిరిజనుల మీద తీసిన ఛాయా చిత్రానికి గాను 25 వేల రూపాయల నగదుతో పాటు,



ప్రశంసాపత్రాన్ని కూడా అందుకున్నాడు.

ఒక మారుమూల గ్రామంలో పుట్టిన వెంకన్న ఢిల్లీ వరకు వెళ్లి కేంద్రమంత్రి చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం ఎంతైనా చెప్పుకోదగ్గ విషయం. ఈ ఒక్క బహుమతే కాదు ఇప్పటివరకూ వెంకన్న తీసిన 680 ఛాయా చిత్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఎంపికై అనేక బహుమతుల్ని తెచ్చిపెట్టాయి. ఎటువంటి ఫోటోగ్రఫి డిగ్రీలు లేని వెంకన్న గతం ఈ తరం ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తిదాయకం.

చిన్నప్పుడు 8వ తరగతిలో సహ విద్యార్థి భాస్కర్ వద్ద కెమెరా తీసుకుని, ఖమ్మం జిల్లా కల్లూరు వద్ద నున్న పుల్లయ్య బంజరులో నున్న అక్క వద్దకు వెళ్లాడు. అది అడవి ప్రాంతం. రాత్రి పడుకుంటే రకరకాల జంతువుల అరుపులు, పక్షుల కూతలు వినిపించాయి. ఉదయం కెమెరా పట్టుకుని అడవిలోకి వెళ్లాడు. తనకు నచ్చిన చెట్లు, పుట్టల్ని, పక్షుల్ని, జంతువుల్ని కెమెరాలో బంధించాడు. వాటిని ఇంటికి తెచ్చి ప్రింటు వేయించి స్నేహితులకు చూపించాడు. 'ఎంతో బావున్నాయిరా. నీలో ఓ మంచి ఫోటోగ్రాఫరున్నాడు' అని మెచ్చుకున్నారు. అప్పటి నుండి ఫోటోగ్రఫీ మీద విపరీతమైన ప్రేమ పెంచుకున్నాడు. ఇంటర్ మొదటి సంవత్సరం కాగానే కోదాడలోని ఆచారి స్టూడియోలో అసిస్టెంట్‌గా చేరి, ఆరేళ్లు పనిచేశాడు. బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రఫీలో మెళకువలు నేర్చిన గురువు మదనాచారి 'స్వంతగా బ్రతుకు. ఇంక నేను నేర్పాల్సిందేమీ లేదు' అని తను వాడిన ఓ కెమెరాను చేతిలో పెట్టాడు.

1994లో స్వంత ఊరు గణపవరంలో మోనాలిసా స్టూడియో పెట్టి నడుపుతున్నాడు. ఇంత మంచి టేలెంటుంది నువ్విక్కడ కాదురా ఉండాల్సింది పట్నంలో అన్నారు. తండ్రి రామయ్య, తల్లి నారాయణమ్మ, తోటి మిత్రులు అందించిన కొద్దిపాటి సొమ్ముతో 1996 సంవత్సరంలో కోదాడలో అంజలి స్టూడియో పెట్టాడు. ప్రజలు ఈతని ప్రతిభను గుర్తించి, స్టూడియోకు విపరీతంగా రాసాగారు. కోల వెంకటేశ్వర్లు పేరును బొమ్మల వెంకన్నగా మార్చారు. పెళ్లి కావల్సిన అమ్మాయిల ఫోటోలను ప్రత్యేకంగా తీసుకుని వెళ్లేవారు. ఫోటోలు తీయించుకున్న అమ్మాయిలకు మొదటి చూపులోనే పెళ్లి నిశ్చయం కాసాగింది. దీనితో పెళ్లి చూపుల స్పెషలిస్ట్‌గా పేరు పడ్డది.

పెళ్లిళ్లకు ఫోటోలు తీయడం కోసం ఉదయం ఖాళీ లేదంటే, సాయంత్రానికి లగ్నాలు మార్చుకున్న సందర్భాలున్నాయి.

ఒక పక్క జీవనానికి స్టూడియో నడుపుకుంటూనే వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్‌గా కొండ కోనలకు, అడవులకు వెళ్లి ఫోటోలు తీయడం

చేయసాగాడు. అలా తీసిన ఫోటోలను 2002 నుండి పోటీలకు పంపడం మొదలుపెట్టాడు.

2006లో స్టేట్ ఫోటోగ్రఫీ అకాడమీ వారు నిర్వహించిన వర్కుషాపుకు వెళ్లాడు. అక్కడే సర్గీయ రాజన్‌బాబు గారు పరిచయమయ్యారు. ఫోటోగ్రఫీకి కూడా ఒక గ్రామరుంటుంది. దానిననుసరించే బొమ్మలు తీయాలి. పిక్చర్‌లో ఏం ఉండాలి? ఏం ఉండకూడదు? లైటింగ్ ఎంత ఉండాలి, ఏంగిల్ ఎలా సెట్ చేయాలి? మొదలగు అనేక విషయాల్ని వారి నుంచి నేర్చుకుని శిష్యునిగా మారిపోయాడు. అప్పటి నుండి కెమెరా భుజాన వేసుకుని, రాజస్థాన్, కేరళ, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ మొదలైన, దేశంలోని సగం రాష్ట్రాలు చుట్టబెట్టాడు.



అన్నింటికన్నా అరకులోని ఆదివాసీలు, పక్కనే ఒరిస్సా రాష్ట్రంలోని బోండ గిరిజనులు బాగానచ్చారు. వారి కట్టుబొట్టు, ఆటాపాటా, పండుగలు, సాంప్రదాయాలు అద్భుతంగా అనిపించాయి. నవంబర్ నుండి జనవరి వరకు ఉండే మంచుతో కూడిన వాతావరణం కాశ్మీరును తలపిస్తుంది. అక్కడే వేలాది ఫోటోలను తీసి పోటీలకు పంపాడు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీకి పంపగా రెండు సంస్థలు ఒకే సంవత్సరం అసోసియేట్ షిప్పు (ఫోటోగ్రఫీలో డిగ్రీ లాంటిది) ఇచ్చారు.

2009లో ఫోటోగ్రఫీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి 150వ సంవత్సర ఉత్సవాల సందర్భంగా జరిగిన పోటీలో వాటర్ విభాగంలో మొదటి బహుమతి, నేచర్ విభాగంలో మరో బహుమతి, ఎమోషన్స్ విభాగంలో మరో బహుమతి మొత్తం మూడు బహుమతుల్ని గెలుచుకోవడం జరిగింది. ఇలా గెలవడం బహుశా మల్టీ టేలెంటెడ్ ఫోటోగ్రాఫర్‌కే సాధ్యమవుతుంది.

కర్ణాటకలోని ఉడిపి పరిసర ప్రాంతాల్లో దున్నపోతుల పరుగు పందెల పోటీలు జరుగుతుంటాయి. వీటిని కంబాల పోటీలంటారు. అక్కడ తీసిన ఫోటో 2013 సం॥లో ఐఐపిసి మెంబర్స్ కాంటెస్ట్‌లో ప్రింటు మరియు డిజిటల్ విభాగంలో ప్రథమ బహుమతి పొందింది.

2012లో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఫోటో ఎగ్జిబిషన్‌ను సినీ దర్శకులు బి.నర్సింగరావు ప్రారంభించారు. తర్వాత నల్లగొండ, సూర్యాపేట, కోదాడల్లో ఏర్పాటు చేశాడు. ఇటీవల సెప్టెంబర్ 19, 2014న వైల్డ్ లైఫ్ ఫోటోలతో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ శ్రీ మధుసూదనాచారి గారు ప్రారంభించి ప్రశంసించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే పలు పోటీల్లో రెండు సార్లు కేంద్రం నుంచి, మూడు విభాగాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రైజులు వచ్చాయి. ఆగస్టు 18వ తేదీ 2015న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్ శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ చేతులమీదుగా సన్మానం జరిగింది.

ఎందరో కవులు, రచయితలు తమ పుస్తకాలకు వీరి ఫోటోలను ముఖచిత్రంగా వాడుకున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ (ఐఐపిసి)లోని సభ్యులకు ప్రతి సంవత్సరము ఆగస్టు 19న వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా పోటీలు జరుగుతుంటాయి. వరుసగా వీరికి ఆరు సంవత్సరాల పాటు ప్రథమ, ద్వితీయ బహుమతులు వచ్చాయి. దీనితో వెంకన్నను జ్యూరీ మెంబర్‌గా నియామకం చేయడం జరిగింది. వీరి ఫోటోలను ఫోటోగ్రఫీ మేగజైన్‌కు ముఖచిత్రంగా వేసుకోవడం జరిగింది. ఇంతే కాక, ఇండియాలో జరిగే అనేక ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ పోటీలకు న్యాయనిర్ణేతగా పనిచేశాడు.

కొత్తగా ఫోటోగ్రఫీ రంగంలోకి ప్రవేశించే ఔత్సాహిక ఫోటోగ్రాఫర్ల కోసం ఏర్పాటు చేసే వర్కుషాపుల్లో వారికి కెమెరా వాడకంలోని మెళకువలను బోధిస్తూ తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటి వరకూ నంద్యాల, విజయవాడ, బాపట్ల, తిరుపతి మొదలైన పట్టణాలలో జరిగిన వర్కుషాపుల్లో వారికి ఉచితంగా క్లాసులు తీసుకున్నారు.

లండన్‌లోని రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ వారిచ్చే ఫెలోషిప్ ప్రపంచంలో అత్యున్నతమైన గౌరవంగా భావిస్తుంటారు ఫోటోగ్రాఫర్లు. ఏ నాటికైనా ఆ గౌరవాన్ని అందుకోవాలని వైల్డ్‌లైఫ్‌లోని టైగర్ విభాగంలో కృషి చేస్తున్నారు. కెనాన్ కెమెరా వాడే ఈ ఫోటోగ్రాఫర్ ఆ లక్ష్యం చేరుకోవాలని కోరుకుందాం.

**– పుప్పాల కృష్ణమూర్తి**
**నల్గొండ జిల్లా.**



## ఆత్మవిశ్వాసంతో పాటుపడితే

# గెలుపుతథ్యం

ధైర్యవంతులకు ఈ ప్రపంచంలో ఏదీ అసాధ్యంగా అనిపించదు. ప్రతికూల పరిస్థితులలోనూ వారు స్థితప్రజ్ఞతతో వ్యవహరిస్తారు. ఆత్మవిశ్వాసంతో కష్టాలను ఎదుర్కొంటారు. లక్ష్యం సాధించేవరకు సాహసవంతులు విశ్రమించరు. ధైర్యంగా ఉండడం అంటే స్థిర చిత్తం కలిగి ఉండడం, భయాన్ని జయించడం అలాంటి వ్యక్తి మాత్రమే తనను తాను చూడగలడని వేదం చెబుతుంది. అందుకే ధైర్యంశక్తి ప్రతి మనిషికి అవసరం.

దేవదానవులు పాలసముద్రం చిలికినప్పుడు విలువైన రత్నాలు అనేకం బయటపడ్డాయి. వాటిని చూసి దేవతలు సంతోషించలేదు. తరువాత హాలాహలం ఉద్భవించింది. దాన్ని చూసి వారు భయపడలేదు. అమృతం లభించే వరకు కార్యం విడిచిపెట్టలేదు.

ధైర్యసాహసాలు కల్గిన వారు అనుకరణలకు దూరంగా ఉంటారు. సొంత ఆలోచనలతో, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారు. ధైర్యమే మొదటి మెట్టు అవుతుంది.

చేతికర్రతో సర్వసాధారణంగా, అత్యంత నిరాడంబరంగా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ధైర్యానికి మారుపేరుగా మారి, బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. పలుమార్లు చరసాలపైన ఆయన తన సంకల్పం మార్చుకోలేదు. పట్టు సడలించలేదు. చివరికి ఆంగ్లేయ ప్రభుత్వమే ఆయన ముందు తల వంచింది. మనిషికి బలమైన శరీరం కన్నా ధృడమైన సంకల్పం ముఖ్యం జరగదు, కుదరదు, నా వల్ల కాదు అనే మాటలని మనస్సులోంచి తీసేస్తే అతడు ఏదైనా సాధించగలడు.

జీవితకాలం అంతా ఎవరో వస్తారని, ఎవరో నడిపిస్తారని ఎదురు చూస్తూ ఉండడం అవివేకం. సాహసం కలిగి ఉండాలి. తనవైన ఆలోచనలతో సాగాలి. ఎప్పటికప్పుడు సరికొత్త లక్ష్యాన్ని మార్పులకు ఆహ్వానించాలి. అప్పుడే ఆశించిన లక్ష్యాన్ని చేరుకోగలం, తీరం వదిలి వెళితేనే పడవ అవతలి ఒడ్డును చేరుతుంది. లేదంటే ఉన్నచోటునే ఆగిపోతుంది. మనిషి కూడా తన లక్ష్య సాధన కోసం ఎక్కడికైనా వెళ్ళాలి. ఉన్న చోటునే ఉండి అదృష్టాన్ని నమ్ముకుంటూ కూర్చుంటే కుదరదు. అలాంటి వ్యక్తి ఎన్నటికి గమ్యం చేరలేడు.

భయం అతి జాగ్రత్తలతో మనిషి తన చుట్టూ తానే అడ్డుగోడలు నిర్మించుకుంటున్నాడు. వాటిని చేధించి తీరాలి. అప్పుడు ఏది అసాధ్యం కాదు.

గెలుపునకు తుదిమెట్టు అంటు ఏదీ ఉండదు ఓటమి అన్నది ఎప్పుడు అపాయకారి కాదు. మనకు ఈ రెండింటిని సాధించాల్సిన దానికి కావల్సింది ఒక్క ధైర్యమే

కొండ ఎక్కాలనే ఆలోచన ఉన్నప్పుడు, మనిషి శక్తిని సమకూర్చాలి. వివేచన, ఓర్పు, నేర్పులతో కొనసాగాలి. అతడు తన మనసులోని భయాన్ని వదిలించలేకపోతే, శిఖరాన్ని చూస్తుంటాడే తప్ప ఎప్పటికి కొండ ఎక్కలేడు. ప్రతి ఒక్కరి జీవితంలోనూ చీకటి వెలుగులు సర్వ సాధారణం ఎంతటి భయంకరమైన పరిస్థితులు ఎదురైనా ధైర్యంతో పోరాడాలి కాని, పిరికితనంతో లొంగి పోకూడదు.

ధైర్యవంతులకు ఈ ప్రపంచంలో ఏదీ అసాధ్యంగా అనిపించదు. ప్రతికూల పరిస్థితులలోనూ వారు స్థిత ప్రజ్ఞలతో వ్యవహరిస్తారు. ఆత్మవిశ్వాసంతో కష్టాలను ఎదుర్కుంటారు. లక్ష్యం సాధించే వరకు సాహసవంతులు విశ్రమించరు. ధైర్యంగా వుండడం అంటే స్థిర చిత్తం కలిగి ఉండడం

వృక్షాన్ని గమనించండి అది చుట్టువేళ్లతో విస్తరిస్తుంది. పైపైకి పెరుగుతుంది, ఎంతటి పెనుగాలులు ఎదురైనా వెరువక నిలిచి ఉంటుంది అంత ధృడంగా అది ఉండటానికి కారణం, ఆనాటి పునాదిని బలంగా నిర్మించుకోవడమే. మనిషి తన అంతరంగాన్ని ధృఢంగా ఉంచుకుంటే ఎలాంటి భయాలు, బలహీనతలు అయినా అతనిని లొంగదీయలేవు.

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తన "గీతాంజలి" లో ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో అక్కడ మనుషులు అంతెత్తుకు తిరుగుతారో, అలాంటి స్వేచ్ఛాయమ స్వర్గానికి తండ్రి నన్ను మేల్కొలుపు అని ప్రార్థించారు. ఆ స్థితిలో ఎవికి ఎలాంటి సమస్య, ఆందోళన ఉండవు. ధర్మాన్ని సత్యాన్ని ఆచరించే వ్యక్తి అంతరంగం నిర్మలంగానే ఉంటుంది. అతడు ఎవరికీ, దేనికీ భయపడడు.

ధైర్యం, స్థైర్యం కలవాడే నిజమైన ఆస్థికుడు అవి లేని వాడు నాస్థికుడు అన్నది వివేకానందుడి మాట.

నీకో లక్ష్యంఉండటమే కాదు... దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునే వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి. అన్నది అబ్దుల్ కలాం మాట.

ఓడిపోతామేమోనన్న భయం గెలుపును దక్కనివ్వకుండా చేస్తుంది. మీ మనస్సులో ఓడిపోతాము అన్న పదం పక్కన పెట్టి ధైర్యంతో ముందుకు సాగండి. చేసిన తప్పుకు క్షమాపణ అడిగిన వాడు ధైర్యవంతుడు.

మానవ జన్మ మహోన్నతమైనది, ఆత్మస్థైర్యంతో విశ్వాసంతో గౌతమ బుద్దుడు, శంకరాచార్యులు వంటి మహానీయులు ముందుకుసాగారు. లోక కళ్యాణం కోసం శ్రమించారు. తమ జీవితాన్ని సార్థకం చేసుకున్నారు. అందువల్ల ప్రజలకు వారు ఆరాధ్యులయ్యారు. ఆధన్య చరిత్రుల బాటలో నడిచి జన్మను సార్థకం చేసుకుందాం!

**శ్రీమతి రేణుక .జి**



## చట్టాలు పటిష్ట అమలుతోనే

# ఆదివాసీల అభివృద్ధి

**ఒ**క నాటి వేటా సేకరణ జీవన విధానంగా ఉన్న మూలవాసులు, స్థానికులను అసలైన సౌభాగ్య సమాజంగా, ఐశ్వర్యవంతమైన సమాజం దిశగా పయనించినవారుగా మార్షల్ సాలిన్స్ అభి వర్ణించారు. అయితే గిరిజనులతో పాటు వెనుకబడిన ప్రజనీకాన్ని బాధలకు గురిచేసి సంపన్న సమాజానికి వారధి నిర్మించే ప్రయత్నం తగదని సాలిన్స్ సున్నితంగా హెచ్చరించారు. సాలిన్స్ వెల్లడించినట్లుగా ఆదివాసుల జీవితాలు నయా అభివృద్ధి విధానలైన ప్రాజెక్టుల నిర్మాణమునకు, ఖనిజాల వెలికితీత అన్వేషణకు, పరిశ్రమల స్థాపనకు తమ జీవన విధానమును పణంగా పెట్టి నిరాశ్రయులు కావడం విచారకరము. సంస్కృతి, సంప్రదాయములతో స్వేచ్ఛా జీవిగా సహజ సిద్ధంగా జీవించే జీవన విధానము నూతన పోకడలతో కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. ఆది వాసీలకు, అడవి తల్లికి ఉన్నటువంటి అనుబంధం అనాదిగా వస్తున్నది. ఆచార సాంప్రదాయములకు నిలయాలుగా, నిజాయితీకి నిలువటద్దముగా, ఆధునిక సమాజమునకు ఆమడ దూరములో నివసిస్తున్నటువంటి కల్మశములేని మట్టి మనుషుల అభివృద్ధి కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా, ఆచరణలో ఆశించాన ప్రయోజనమును పొందలేక అభివృద్ధిలోనూ ఆమడ దూరములో ఉన్నారు. భారత రాజ్యాంగంలోని **5,6 షెడ్యూళ్ళలోని నిబంధనలు భూమిపై ఆదివాసీల హక్కుకు చారిత్రక హామీ ఇచ్చాయి.** గిరిజనుల హక్కులకు సంబంధించి 5,6 షెడ్యూళ్ళను రాజ్యాంగంలో రాజ్యాంగంగా అభివర్ణిస్తారు. 342 అధికరణ ప్రకారం రాష్ట్రపతి ప్రకటించిన గిరిజన తెగలు కాని, సమాజాలు కాని, వాటిలో భాగాలు కాని గిరిజన తెగలు గుంపులను షెడ్యూలు తెగలుగా గుర్తిస్తారు. రాజ్యాంగంలో గిరిజనుల రక్షణ, పరిపాలన, స్వయం ప్రతిపత్తి, అభివృద్ధి మొదలైన అంశాల గురించి అనేక అదికరణలు ఉన్నాయి. రాజ్యాంగా ప్రసాదించిన ప్రాథమిక హక్కులలో సమానత్వం ముఖ్యంగా ఉండగా, రాజ్యాంగంలోని 15(4), 16(4), 19(5) అధికరణలలో దీనికి మినహాయింపు ఇచ్చి, గిరిజనుల కోసం ప్రత్యేక రక్షణలు కలుగజేయడమైనది. 244వ అధికరణ లోని 10వ భాగం ప్రకారం 5వ షెడ్యూల్‌లోని ప్రోవిజన్స్ షెడ్యూల్డ్ ప్రాంతాలకు వర్తిస్తాయి. గిరిజనుల హక్కుల పరిరక్షణకు గవర్నర్లకు విశేష అధికారాలు ఇవ్వడం జరిగింది. షెడ్యూల్డ ప్రాంతాలున్న రాష్ట్రాలలో గిరిజన సలహా మండలులను ఏర్పాటు చేయవచ్చు. ఈ కౌన్సిల్ గిరిజన ప్రాంతాల అమలులో ఉన్న చట్టాలను పరిశీలించి తగిన మార్పులు చేయడానికి సూచనలు ఇవ్వవలసియుండును.

గిరిజన ఉప ప్రణాళిక ఐదవ పంచవర్ష ప్రణాళిక 1974–75 లో ప్రారంభం అయ్యింది. కేంద్ర ప్రణాళిక సంఘం 1973 లో నిర్దేశించిన ప్రకారముగా గిరిజన ప్రాంతాలను బయటి ప్రాంతాలతో దీటుగా అభివృద్ధి పరచడం, గిరిజనులపై జరిగే అన్ని రకాల దోపిడీలను రూపుమాపి, ఆత్మస్థైర్యాన్ని పెంచి నైపుణ్యాలను, సామర్ధ్యాలను పెంచి సామాజిక, ఆర్థికాభివృద్ధిని వేగవంతము చేయడం ద్వారా గిరిజనులలో పురోభివృద్ధి

సాధించడం అనే లక్ష్యాలతో ప్రారంభమయ్యింది. గిరిజన ఉప ప్రణాళిక ఊహించినంతగా అమలు కాకపోవడముతో చట్టబద్ధత అనుసూచిత కులముల ఉప ప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళిక (ఆర్థిక వనరుల ప్రణాళిక, కేటాయింపు, మరియు వినియోగము) బిల్లు, 2012 ను ఆమోదించింది. 2013 నుండి అమలులోకి వచ్చింది. దీని ప్రకారము ఆయా కులాల జనాభా నిష్పత్తికి తక్కువ కాకుండా నిధులు కేటాయించి, ప్రణాళిక బద్ధంగా విద్య, వైద్యము, త్రాగు నీరు ఇతర రంగాలయందు అభివృద్ధిని చేపట్టవలసియుండును. కానీ ఆచరణలో అంకెల గారడీ చేసి ప్రభుత్వం నిధుల మళ్ళించి జలయజ్ఞం లాంటి వాటికి లబ్ది చేకూర్చారనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు గిరిజన గ్రామాల పరిధిలో నిర్మాణము చేపడుతున్న పోలవరము లాంటి ప్రాజెక్టుకు వెచ్చిస్తున్న వ్యయమును కూడా ప్రణాళిక కేటాయింపులో చూపించడము లాంటి చర్యలతో ప్రభుత్వ చిత్తశుద్ధిని వెల్లడి చేసింది.

కేంద్ర ప్రభుత్వము 1996లో చేసిన షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరించబడిన పంచాయతీ రాజ్ చట్టాన్ని (పెసా) అనుసరించి షెడ్యూల్డ్ ప్రాంతాలలోని గ్రామ సభకు అభివృద్ధి ప్రణాళిల రూపకల్పన, అమలుతో పాటు సహజవనరుల యాజమాన్యం పై, సాముదాయక వనరులపై కొన్ని హక్కులు లభిస్తాయి. చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు,గిరిజన సంస్కృతిని, సాంప్రదాయలను కాపాడేందుకు కూడా గ్రామ సభకు హక్కులు కలవు. ఈ కేంద్ర ప్రభుత్వ చట్టమునకు అనుగుణంగా 1998లో పంచాయతీ రాజ్ చట్టానికి సవరణలు చేసి సెక్షను 242(సి)లో గ్రామ సభకు అధికారములను కట్టబెట్టడము జరిగినది. దీని ద్వారా షెడ్యూల్కడ ఏరియాలలోని గ్రామ పంచాయతీలు ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం అమలు చేసే ప్రణాళికలు, కార్యక్రమాలను గ్రామ సభ ద్వారా ఆమోదం పొంది మాత్రమే చేపట్టాలి. వివిధ పథకాల లబ్దిదారుల ఎంపిక , గ్రామ పంచాయతీ ద్వారా అమలు చేయబడిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధుల వినియోగానికి సంబంధించిన దృవపత్రములను తప్పనిసరిగా గ్రామ సభల ఆమోదములో మాత్రమే పొందాలి. షెడ్యూల్డ్ ప్రాంతములలో అభివృద్ధి ప్రాజెక్టులకు చేపట్టే భూసేకరణకు గ్రామసభ ఆమోదము తప్పనిసరి. చేపట్ట వలసిన పునరావాస కార్యక్రములకు గ్రామ సభ/ మండల పరిషత్ ఆమోదం పొందవలసి ఉంటుంది. ఇలా ఈ చట్టము ద్వారా గ్రామ సభలకు విస్తృతమైన అధికారములను వినిమోగించినట్టు కానరావడములేదు. పోలవరము లాంటి ప్రాజెక్టులయందు అనేక గిరిజన గ్రామాలు మునిగి పోయి కనుమరుగయ్యే ప్రమాదమున్న సందర్భములోనూ గ్రామా సభలు తమ విశేష అధికారములను చెలాయించకపోవడము శోచనీయం.

షెడ్యూల్డు తెగలు, ఇతర సాంప్రదాయక అటవీ నివాసులు(అటవీ హక్కులు గుర్తింపు) చట్టం, 2006 కేంద్ర గెజిట్లో తేది:29.12.2006 న ప్రచురించబడింది. పూర్వము నుంచి అడవుల్లో నివసించే గిరిజనులకు చట్టబద్ధమైన హక్కులను కల్పించడము ఈ చట్టం ముఖ్య లక్ష్యము. డిశంబర్ 13,2005 నాటికి ఆయా భూములు లేదా ఆవాసాలు ఎవరి ఆక్రమణలో ఉంటాయో వారు అర్హులవుతారు. గ్రామములలో ఎవరికీ, ఎంతెంత హక్కులు ఇవ్వాలో నిర్ణయించే అధికారము ఆయా గ్రామ గ్రామ సభలకు మాత్రమే అధికారము కలదు. గ్రామసభ నిర్ణయం మేరకే అటవీ హక్కులు వ్యక్తులకు కల్పించబడతాయి. గ్రామసభ ద్వారా అటవీ హక్కుల కమిటీని ఎన్నుకొని కార్యక్రమమును అమలు చేయవలసియుండును.

గ్రామసభలు నిర్వహణ మొక్కుబడిగా జరిగి ఆచరణలో అంతరాన్ని పెంచింది. ప్రభుత్వము చట్టము తీసుకురావడములో చూపిన చొరవను అమలులో చూపిస్తేనే తగిన ప్రయోజనములు కలుగుతాయి.

గిరిజన ప్రాంతములలో ఏర్పాటు చేసిన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థలు గిరిజనుల అభివృద్ధిలోకొంత పురోగతిని కలిగించినాయి. ఏజెన్సీ గ్రామాలకు ఐ.టి.డి.ఎ లే ప్రభుత్వము అన్నంతగా ఏక తాటి పరిపాలనా విధానమును కొనసాగించాల్సిన సంస్థలు ఆచరణలో గోచరిస్తున్నాయి. గిరిజనుల అభివృద్ధిని కాక్షించి ఎన్ని చట్టాలు చేసినా అమలులో చిత్తశుద్ధి, చొరవ లేక నీరుగారిపోతున్నాయి. చట్టాల యందు అవగాహనా లేమి జవాబు దారితనం ఇతరత్రా కారణాల వలన చట్టాలు చుట్టుబండలవుతున్నాయి. ఆధునిక కాలములోనూ ఇంకనూ సరియైన వైద్యం అందకపోవడం, సురక్షితం అయిన త్రాగునీరు లేకపోవడం వంటి సమస్యల నుండి గిరిజనులను ఆదుకోవాలసిన తక్షణ కర్తవ్యం ప్రభుత్వాల పైన ఎంతైనా కలదు. స్వయం పాలనను ప్రోత్సహించచే ఆదివాసీ కేంద్రీకృత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్లోని చట్టాలను పటిష్టంగా అమలు పరిస్తేనుఏ అశాంతి, అసమానతలు తొలగి ఆదివాసీల అభివృద్ధికి మార్గం సుగమవుతుంది.



# పర్యావరణ మార్పులతో ముంచుకొస్తున్న ముప్పు



పుడమి తల్లి భగభగ మండిపోతోంది. ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అత్యంత అరుదుగా సంభవించే 40 డిగ్రీలు ఆపైన ఉష్ణోగ్రత నేడది సర్వసాధారణమై పోతోంది. దేశంలో పారిశ్రామిక విప్లవం నుండి అభివృద్ధిలో దూసుకుపోతున్నామని సంబురబడిపోతుంటే దానివెంటే ఉష్ణోగ్రతలు అధికమవడం మొదలు ఇతర సమస్యలతో వాతావరణం కలుషితమయిపోయి జంతువులమనుగడకు ముప్పు ముంచుకొస్తోంది. దేశంలో పెరుగుతున్న వాతావరణ సమస్యల వలన అధికంగా వ్యవసాయరంగం మీద ప్రభావానికి లోనై తిరోగమన దిశకు చేరుకుంటోంది. వ్యవసాయమే ప్రాణప్రదంగా, అత్యధికులకు జీవనాధారంగాఉన్నటువంటి మన దేశంలో వాతావరణమార్పులను కట్టడి చేయకపోతే దేశంలో సమస్యలు తలెత్తి జీవనయానం అతలాకుతలం అయ్యే పరిస్థితులు దాపురిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న మన దేశంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా,సౌకర్యవంతమైన జీవనం కోసం వెలిసిన అనేక ఆవిష్కరణలు ప్రారంభమై మానవాళి సుఖవంతమైన జీవనం కోసం దోహదపడుతున్నాయి. కానీ మానవాళి సౌకర్యాల కోసం వెలిసిన అనేక ఆవిష్కరణలు సహజవనరులను కొల్లగొడుతూ మానవాళి మనుగడను ప్రశ్నార్ధకం చేసే పరిస్థితులు మంచుకొస్తున్నాయి. దేశంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు హిమానీనదములుకరిగిపోయి సముద్రమట్టములు ఉప్పొంగిపోయి హుద్‌హుద్, ఫైలాన్ లాంటి తుఫానులకు కారణమయి మానవాళిని చిన్నాభిన్నం చేస్తున్నాయి. అనేక రకాల నష్టాలకు కారణమయి పంటల నుండి మొదలుకొనిమృత్యుభేరిని మ్రోగిస్తున్నాయి.

ధరిత్రి ధ్వంసానికి మానవుడే మొదటి ముద్దాయి. మానవుల అత్యాశకు సహజవనరులు క్షిణించిపోతూ పలు రకాల విధ్వంసాలకు ఆయువు పోస్తున్నాయి. పర్యావరణం ఒక సంవత్సరంలో పునరుత్పత్తి చేయగల వనరుల కొరత 2014 లో కన్నా 2015 లో మరింత






అధికమయిందని పలు నివేదికలు వెల్లడిచేస్తున్నాయి. భూమి మీద అందరి అవసరాలకు తగిన వనరులున్నాయి కానీ అత్యాశకు తగినన్ని వనరులు లేవని గాంధీజీ అభిప్రాయపడ్డట్లు మానవాళికి అత్యాశకు సహజవనరులు కుచించుకుపోయి పర్యావరణ సమస్యలకు కారణమవుతున్నాయి. ఇలా సహజవనరుల హననం ఇలాగే కొనసాగితే మానవజాతేకాకుండా సమస్త జీవజాలం అంతా అంతరించేపోయే ప్రమాదముంది. ఇంతటి ఘోరకలికి డైనోసార్లు సైతం అంతరించిపోతున్నాయి. ఈ విధ్వంసం ఇలాగే ఉంటే 2050 నాటికి పుడమిపై గల జంతుజాలంలో 25శాతం అంతరించిపోనున్నాయి అని పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దేశంలో వాతావరణ మార్పుల వలన వరద ముప్పు అధికమవడం, తద్వారా జీవనోపాధికి, ఆవాసాలకీ ప్రమాదము ముంచుకొస్తుంది. వడదెబ్బ మరణాలకు, కరువుకాటకాలకు, నీటి లభ్యత లేకపోవడం మూలానా సమస్త జీవరాశులు తమ ఉనికిని కోల్పేయే అవకాశం ఉంటుంది. ఇటీవలి కాలంలో విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదుకావడం, నీటికొరత, కరువుకాటకాల మూలంగా గ్రామాలు పెనుసంక్షోభాలకు లోనుకావడం అధికమవుతున్నది. విస్తారంగా కురిసే వర్షాలు ముఖం చాటేయడం, దట్టమైన అడవులు కుచించుకుపోవడం, సహజవనరులు విచ్చలవిడిగా ఉపయోగించి కొరతకు గురికావడం లాంటి విపత్కర పరిణామాల వలన దేశంలో నీటికొరత సంభవించడం, ముఖ్యంగా అధిక జీవనోపాధికి ఆలవాలమైన వ్యవసాయరంగము పెనుమార్పులకులోనవుతోంది. ఈ విధ్వంసం ఇలాగే కొనసాగితే దేశం తీవ్ర ముప్పును ఎదుర్కోవడమే కాకుండా దేశంలోని 80 శాతం జనాభా ముప్పునకు గురిఅయ్యే అవకాశం ఉంటుంది. 2050 నాటికి సముద్ర మట్టాలు పెరగడం వలన అత్యంత గొప్ప నగరాలైన కోల్‌కతా, ముంబైలకు అధికనష్టం సంభవించే అవకాశంఅధికముగా ఉందని అంచనా. తద్వారా దేశంలో పలురకాల ఘోరకలికి ఆజ్యం పోసే అవకాశముంది. గాలిలో ఉష్ణోగ్రత అధికమవడం వల్ల పంటలపై అధికప్రభావం వాటిల్లుతుంది. ముఖ్యంగా ఆహారపంటలపై ప్రభావం అధికమయి ఉత్పాదకత తగ్గిపోయి, ఆహారభద్రత సంక్లిష్టమవుతుంది. పరిస్థితులు ఇలానే ఉంటే 2020 నాటికి 2 నుంచి 14 శాతం దాకా జొన్న పంట దిగుబడి తగ్గిపోతుందని, గోధుమ పంటకు అత్యంత అనుకూలమైన సింధు-గంగా మైదాన ప్రాంతంలోనూ దిగుబడులు క్షీణించి 2050 నాటికిసుమారు 15 శాతం దిగుబడి తగ్గే అవకాశముందని పలు అంచనాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ జనాభా లో దేశ జనాభా 17 శాతం ఉంది. కానీ బొగ్గు ఉత్పత్తి అధికంగా చేసే దేశాలల్లో 3 వ స్థానంలో ఉంది. ఇలా సహజవనరులపై అధికముగా ఆధారపడడం వలన వెలువరించే ఉద్గారాలు అధికమవుతున్నాయి. ఇలా వెలువరించే వివిధ ఉద్గారాల వలన వాతావరణములో వాయు కాలుష్యము అధికమగుచున్నది. పరిశ్రమలనుండి వెలువడే కాలుష్యము వలన పట్టణాలలో వాయుకాలుష్యం పెరిగిపోయి పలురకాలవ్యాధులకు కారణమవుతోంది. పట్టణ జీవనము పరిశ్రమల కాలుష్యానికి ఉక్కిరిబిక్కిరి అవుతోంది.



ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఆంబియెంట్ ఎయిర్ పొల్యూషన్ డాటా బేస్ అనే నివేదికను మే 12న విడుదల చేసింది.దీని ప్రకారం ఇరాన్‌లోని జబోన్ అత్యంత కలుషిత నగరంగా గుర్తించారు. పి.ఎమ్ 2.5 ఆధారంగా మనదేశంలోని గ్వాలియర్,అలహాబాద్ 2,3 స్దానాల్లో ఉండగా, పాట్నా,రాయ్‌పూర్‌లు 6,7 స్దానాల్లో ఉన్నాయి.అంటే మొదటి పదిస్దానాల్లో 4 నగరాలు ఉండగా,20 అత్యంత కాలుష్య నగరాలల్లో 10 నగరాలు మనవే కావడం విశేషం. 2014 లో వెలువరించిన ప్రపంచ ఆరోగ్యసంస్ద నివేదిక ప్రకారం అత్యంత కలుషితమైన మొదటి 20 నగరాలల్లో 13 నగరాలు భారత్ లోనివి కావడం సమస్య ఉధృతిని తేటతెల్లం చేస్తున్నాయి. 2014 లో యేల్ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ లాఆండ్ పాలసీ నివేదిక ప్రకారం న్యూడిల్లీ ప్రపంచంలోనే అత్యంత కాలుష్యనగరంగా పేర్కొనడం జరిగింది. ఇలా పలు నివేదికల ప్రకరాం కాలుష్యకాసారమవుతున్న భారతావని నిజస్వరూపాన్ని వెల్లడిచేస్తూ,మేల్కనకపోతే జరిగే అనర్దాలను హెచ్చరిస్తున్నాయి.ఇంతటి కాలుష్యపూరిత వాతావరణములో నివసించే జనాభా పలు వింత వ్యాధులకు లోనవుతున్నారు. ప్లాస్టిక్ భూతం ఒక వైపు భూస్వరూపాన్ని మార్చివేసి,సారాన్ని పీల్చి పిప్పిచేసి కలుషిత కాసారానికి చేరువ చేస్తుంటే, వాయుకాలుష్యం వలన పీల్చే గాలి సైతం విషవాయువులతో నిండి అనేక వ్యాధులకు గురిచేయడమే కాకుండా,క్యాన్సర్ మహమ్మారి లాంటి వ్యాధులు నేడు దేశంలో విరివిగా జీవితాలను బలిగొంటున్నాయి.ఇలా నీరు,గాలి,ఆహారం లాంటి అత్యంతముఖ్యమైన వనరులు కలుషితమవుతూ మానవమనుగడను ప్రశ్నార్దకం చేసే దుస్దితి దాపురిస్తోంది.ఇంతటి అమానుషమైన పరిస్తితికి కళ్ళెం వేయకపోతే జనజీవనం అతలాకుతలమయి,అశాంతి ప్రబలుతుంది.

వాతావరణ మార్పులను నిలువరించడానికి ప్రపంచస్దాయిలోనూ కట్టుదిట్టమైన చర్యలకు పూనుకొంటున్నది.అయినా మానవుడి సాంకేతిక పరిజ్ఞాన్నం అభివృద్ధితో వెలువడే అనేక పరికరాలు కాలుష్యానికి కారణమవుతున్నాయి.మానవుడి మేధోశక్తి తో సుఖవంతమైన జీవనానికి దోహదపడే శీతలీకరణ తదితర వస్తువులు భూతాపానికి కారణమయి సమస్యను జటిలం చేస్తున్నాయి.అభివృద్ధి పేర సహజవనరుల వాడకం పెరిగి మార్పులకు ప్రధానకారణమవుతున్నాయి.పరిమిత వనరుల పరిరక్షణకు ద్వారా పర్యావరణ పరిరక్షణ గావించడానికి వనరుల వాడకంను తగ్గించాలి,వ్యర్దాల నుండి సాధ్యమైనంత ప్రయోజనం రాబట్టడం,ప్రయోజనం కోల్పోకుండా తిరిగి ఉపయోగించగల వస్తువుల తయారీ మరియు పున:ఉపయోగం సాధ్యమైనన్ని సార్లు తిరిగి ఉపయోగించడం లాంటి నాలుగు పద్దతులను తప్పనిసరిగా అవలంభించాలి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పైన తెలిపిన నాలుగు పద్దతులను నిర్మాణాత్మకంగా అవలంబించేలాచర్యలు రూపొందించాలి.పరిమితమైన సహజవనరుల పరిరక్షణకు,పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపడితేనే సమస్యలకు అడ్డుకట్టవేయవచ్చు.తెలంగాణ రాష్ట్రంలో నీటివనరుల వాడకము,వినియోగం మరియు పరిరక్షణకు గాను ఇంకుడుగుంతలు నిర్మాణము,చిన్నతరహా చెరువుల ఆధునీకరణకు గాను మిషన్ కాకతీయ లాంటి పథకములు మరియు రక్షిత మంచినీటి సరఫరాకు గాను మిషన్ భగీరథ లాంటి పథకములు దూరదృష్టితో దీర్ఘకాలిక ఉపయోగాలకు అనువుగా ఉంటాయి.దేశంలో,రాష్ట్రంలోని వాతావరణ మార్పులకు అడ్డుకట్టవేయడానికి దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి.చెట్లను పెంచడము,వాటిని సంరక్షించడము లాంటి పనులు శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలి.అనావృష్టి పరిస్దితులు తలెత్తి భూగర్భమట్టము పడిపోయి త్రాగునీటికి కొరత ఏర్పడుచున్న దృష్టా నీటిసంరక్షణకుగాను దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి.ఇంకుడుగుంతలు లాంటి నిర్మాణాలకు తోడు,శాశ్వత నీటిసంరక్షణ చర్యలు చేపట్టాలి.పలురకాల వనరుల సంరక్షణ చర్యలు చేపట్టి,తరిగిపోనున్న వనరులకు తోడుగా నూతన ప్రత్యామ్నాయమార్గాల్ని అన్వేషించాలి.ఇలా సహజవనరులను సంరక్షించి,పొదుపుగా వాడితేనే పొంచివున్న వాతావరణ ముప్పును అరికట్టవచ్చు.లేకపోతే పర్యావరణసమస్యలతో మానవాళిమనుగడ ప్రశ్నార్దకమయ్యే అవకాశముంది.

**ఎ.శ్యామ్ కుమార్,**
**వరంగల్**

Printed & Published by: Pausumi basu, Chief Executive Officer, on behalf of TSIPARD, Printed at Navatelangana Printers Pvt.Ltd. M.H.Bhavan, Near RTC Kalayanamandapam, Hyderabd.-20. Published at TSIPARD, Rajendranagar, Hyderabad- 500 030. Editor : Pausumi basu